ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 272 పేజీలు : 10+4 వెల : 6.50


చైనా మ్యాప్‌లో ఇజ్రాయెల్ పేరు మాయం

మరాఠా రిజర్వేషన్ల ఆందోళనలు ఉధృతం

5లో

# దొరలపాలన ఇకవద్దు



పాలమూరు ప్రజాభేరి సభకు హాజరైన ప్రజలు. అభివాదం చేస్తున్న రాహుల్ గాంధీ

## కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్ష కోట్ల అవినీతి..

### బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం ఒక్కటే..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అవినీతి మొత్తం కక్కిస్తాం..

**ప్రజలు కాంగ్రెస్ వెంటే ఉన్నారు.. ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం..**

పాలమూరు ప్రజాభేరి సభలో అగ్రనేత రాహుల్ గాంధీ

**మహబూబ్‌నగర్ బ్యూరో/నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** ఎంతో మంది బలిదా నాలు, ఆత్మహత్యలతో ఏర్పడ్డ తెలంగాణ నేడు దొరల పాలైందని,ఎంతో ఆశలతో ≫2

# కాంగ్రెస్ రాష్ట్రాన్నే అమ్మేస్తుంది..





మంగళవారం మిర్యాలగూడ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్. సభకు హాజరైన జనం

### ఆ పార్టీ ఏనాడూ ప్రజల కోసం పనిచేయలేదు

తెలంగాణను ఆంధ్రలో కలిపింది కాంగ్రెస్సే

**హుజూర్‌నగర్, మిర్యాలగూడ సభలలో ముఖ్యమంత్రి కెసిఆర్**

**ప్రభాతవార్త, సూర్యాపేట:** కాంగ్రెస్‌కు అధికారమిస్తే రాష్ట్రాన్ని అమ్ముకుంటా రని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ఇప్పటికే ఆ పార్టీలో డజనుమంది తామే ముఖ్యమంత్రులమని ప్రచారం చేసు కుంటున్నారని ఎద్దేవా చేశారు. మంగళవారం ఉమ్మడి నల్గొండ ≫2

బిఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేల

# భద్రత పెంపు

**ప్రభాకర్‌రెడ్డి దాడి ఘటనతో పోలీసుశాఖ నిర్ణయం**

**తమకూ భద్రత పెంచాలని కాంగ్రెస్, బిజెపి నేతల వినతి**

**హైదరాబాద్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** మెదక్ ఎంపి, దుబ్బాక అధికార పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై సోమవారం జరిగిన దాడి నేపథ్యంలో బిఆర్ఎస్‌కు చెందిన ఎంపిలు, ఎం ఎల్ఎలకు భద్రత పెంచేందుకు పోలీసు శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. దుబ్బాకలో రాజు అనే యూ ట్యూబ్ ఛానల్‌కు చెందిన వ్యక్తి చేయి క లిపేందుకు వచ్చి ప్రభాకర్ రెడ్డిపై కత్తితో దాడి చేయడం తెలిసిందే. ఈ ఘటనలో పొత్తి కడుపు లో తీవ్రంగా గాయమైన ఎంపికి మొదట గజ్వేల్ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి ఆ తరువా త సికింద్రాబాద్‌లోని యశోధా ఆసుపత్రికి తరలిం చడం విదితమే. యశోధా ఆసుపత్రిలో ప్రభాకర్ రెడ్డికి ఆపరేషన్ చేసిన వైద్యులు, ఆయనను ఐసి యులో వుంచి చికిత్స అందిస్తుండడం విదితమే. కాగా ఈ ఘటన పట్ల సిఎం కెసిఆర్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయ డంతో పాటు దీనిపై వెంటనే చర్యలు తీసుకోవా లని పోలీసులను కోరారు. కాగా ప్రభా కర్ రెడ్డిపై దాడికి పాల్పడ్డ రాజును ≫2

# బాబుకు బెయిలు



మంగళవారం జైలు నుంచి బయటకు వచ్చి విక్టరీ సింబల్ చూపుతున్న చంద్రబాబు

### అనారోగ్య కారణాలపై షరతులతో నెల రోజులు బెయిలు మంజూరు చేసిన హైకోర్టు

### 52 రోజులుగా జైల్లోనే ఉన్న చంద్రబాబు

**రాజమండ్రి నుంచి నేరుగా విజయవాడ పయనం**

**దారిపొడవునా పెద్దఎత్తున స్వాగతం పలికిన అభిమానులు**

**విజయవాడ / రాజమహేంద్రవరం, అక్టోబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి:** నైపుణ్యాభివృద్ధి సంస్థ కుంభకోణం కేసులో ఎట్ట కేలకు చంద్రబాబుకు న్యాయస్థానం పరంగా ఊరట లభిం చింది. స్కిల్ స్కామ్‌లో ఆయనకు ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తల్లా ప్రగడ మల్లికార్జునరావు నాలుగువారాల పాటు షరతులతో కూడినబెయిల్‌ను మంగళవారం మంజూరు చేసా రు. ఈకేసుపై వాదోపవాదనలు నిన్న విన్న న్యాయ మూర్తి తీర్పు రిజర్వు చేసి నేడు ప్రకటించారు. ≫2



రాజమండ్రి నుంచి విజయవాడ బయల్దేరిన బాబు కాన్వాయ్‌కి స్వాగతం పలుకుతున్న ప్రజలు

# జనసేనకు 9-11 సీట్లు!

### ఢిల్లీలో ఇంకా మంతనాలు.. నేడు బిజెపి సిఇసి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్31:** భారతీయ జనతా పార్టీ (బిజెపి)-జనసేన పార్టీల మధ్య పొత్తులు,సీట్ల సర్దుబాటు వ్యవహారం దాదాపు కొలిక్కి వచ్చింది. పొత్తుల్లో భాగంగా జనసేనకు 9 సీట్లు ఇచ్చేందుకు బిజెపి అగ్రనాయకత్వం అంగీకరించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అయితే జనసేన మరిన్ని సీట్లకు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో మరో రెండు సీట్లు పెంచి గరిష్టంగా 11 సీట్ల వరకు ఇవ్వ డానికి కూడా బిజెపి సిద్ధపడినట్లు సమాచారం. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆంధ్ర ప్రాంత ఓటర్లు పెద్ద సంఖ్యలో ఉన్న కూకట్‌పల్లి,శేరిలింగంపల్లి,ఎల్బీనగర్ వంటి స్థానాలను తమకే కేటాయించాలని జనసేన కోరుతుండగా... కూకట్‌పల్లిని జనసేనకు కేటాయించేందుకు బిజెపి నాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్‌తో సరిహద్దులు పంచుకున్న ఖమ్మం,నల్లగొండ జిల్లాల్లో మిగతా స్థానాలను కేటాయించే అవకాశం ఉంది. మరోవైపు బిజెపి తదుపరి అభ్యర్థుల జాబితాపై అధిష్ఠానంతో చర్చించేందుకు మంగళవారం ఢిల్లీ చేరుకున్న బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి,మంగళవారం రాత్రి పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో సమావేశమయ్యారు. బిజెపి తెలంగాణ ఎలక్షన్స్ ఇన్‌చార్జ్ ప్రకాశ్ జవడేకర్, తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్ తరుణ్‌చుగ్,సునీల్ బన్సల్ తదితరులు కూడా ఈ భేటీలో పాల్గొన్నట్లు తెలిసింది. ఇదే సమయంలో రాజస్తాన్ మలి జాబితాపై కసరత్తు కోసం కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా కూడా నడ్డా నివాసానికి చేరుకున్నారు. రాజస్తాన్‌లో మరో 76 సీట్లకు అభ్యర్థులను ఖరా రు చేయాల్సి ఉండగా... తెలంగాణలోని 119 స్థానాలో రెండు విడతలుగా 53 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. మిగతా 66 స్థానాల్లో జనసేన ఇవ్వనున్న స్థానాలను మినహాయించి అభ్యర్థులను ఎంపిక చేసేందుకు తెలంగాణ కోర్ కమిటీ నేతలు నడ్డా నివాసంలో సమావేశమయ్యారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు బిజెపి హెడ్‌క్వార్టర్స్‌లో జేపీ నడ్డా అధ్యక్షతన బిజెపి సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశం కూడా జరగనుంది. ఈ భేటీలో ప్రధాని మోడీ కేంద్ర మంత్రులు అమిత్‌షా,రాజ్‌నాథ్‌తో పాటు కమిటీ సభ్యులుగా ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్,డాక్టర్ కె.లక్ష్మణ్ తదితరులు హాజరుకానున్నారు. బుధవారం నాటి సమావేశంలో రాజస్తాన్,తెలంగాణ రాష్ట్రాల్లో మిగతా స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేసి జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. బుధవారం జరిగే సమావేశంలో దాదాపు అభ్యర్థుల ఎంపిక కసరత్తును పూర్తి చేసే అవకాశం ఉంది.





for a test drive, call on 1800 315 4444. select variants available in CSD. special offers for defence personnel, government, PSU and corporate employees. for bulk enquiries, contact corpsales@renault.com
for further details, connect on renault.co.in

terms and conditions apply. *₹7 999 EMI based on a loan amount of ₹4.74 lakh for a tenure of 84 months. EMI may vary based on actual loan amount and tenure. not valid for any added loan amount and tenure. finance at the sole discretion of Renault Finance. #advantages up to ₹50 000/- for Triber includes cash benefits up to ₹20 000/- on select variants, exchange benefits up to ₹20 000/- on select variants & loyalty cash benefits up to ₹10 000/- on select versions. *Triber has scored 4-star safety rating for adult occupant safety and 3-star child occupant safety in crash test conducted by Global NCAP. the same has been published by NCAP on their website. the evaluation of the tests by Global NCAP has resulted in Triber being the safest in the 7-seater mass segment in India.corporate/PSU/defense personnel/government employee/professionals benefits applicable on each model is basis eligibility of the customer and based on submission of required proof by the customer. price valid on the date of purchase. for detailed offers, visit www.renault.co.in/offers. Renault India Pvt. Ltd. reserves the right at its absolute discretion to terminate this scheme or vary, delete or add to any of these terms and conditions from time to time without notice including without limitation. offers may vary across variants and cities. model/accessories shown may not be a part of the standard fitment. the color in the image may vary slightly from the actual color of the product. the above mentioned offers & benefits are valid till 15th November 2023 and are through Renault dealership. Renault India Pvt. Ltd. shall not be liable for any loss or damage arising from your failure to comply or understand the offer details. in the event of any dispute, all matters shall be governed by all applicable laws of India and court at Gurugram shall have the exclusive jurisdiction. for detailed terms and conditions, please visit www.renault.co.in

**SHOWROOMS: TELANGANA: HYDERABAD:** RENAULT Attapur Mob: +91 9311340914, RENAULT AS Rao Nagar Mob: +91 9289208861, RENAULT Banjara Hills Mob: +91 7428892716, RENAULT Begumpet Mob: +91 9311733972, RENAULT Gachibowli Mob: +91 9289220863, RENAULT Himayatnagar Mob: +91 8448989105, RENAULT Hitech City Mob: +91 9311733970, RENAULT Kukatpally Mob: +91 7067322620, RENAULT LB Nagar Mob: +91 9311700671. **SIDDIPET**: RENAULT Siddipet Mob: +91 8527235114. **VIKARABAD:** RENAULT Vikarabad Mob: +91 9311733961. **ZAHIRABAD:** RENAULT Zahirabad Mob: +91 9311733977.

# దొరలపాలన ఇకవద్దు

ఏర్పడ్డ తెలంగాణ నేడు కేసీఆర్ కుటుంబ పాలైందని ఏఐసీసీ యువనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన ఏర్పాటు చేసినా పాలమూరు ప్రజాభేరీ సభలో ఆయన ప్రసంగించారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక ప్రతి కుటుంబంపై 31వేల రూపాయల అప్పు ఉన్నదన్నారు. నాగార్జున, శ్రీశైలం, సింగూరు లాంటి ప్రాజెక్టులు నిర్మించింది కాంగ్రెస్ పార్టీ అని ఒక్క చోట అయినా పగులు కూడా రాలేదన్నారు. కానీ నేడు లక్షల కోట్లు పెట్టి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు భూమిలోకి కుంగిపోతున్నదన్నారు. ధరణి పేరుతో భూములను దోచేస్తున్నారని, 20లక్షల మంది రైతులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. ధరణి వల్ల కేవలం కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు, మంత్రులకు మాత్రమే న్యాయం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఖజానకు డబ్బులు మాత్రం రావడం లేదన్నారు. తెలంగాణ వచ్చాక ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం అయ్యాయని, రాష్ట్ర ప్రజల ధనం కల్వకుంట్ల కుటుంబానికే పోతున్నదన్నారు. రెవెన్యూ, భూములు, ఇసుక, లిక్కర్, శాఖలను తమ వద్దే పెట్టుకుని మొత్తం దోచేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ వస్తే మార్పు వస్తుందని ఆశించిన ప్రజలు నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజా తెలంగాణ కలగన్నరు కానీ దొరల పాలన కొనసాగుతుందని దుయ్యబట్టారు. తెలంగాణ కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయింది దొరల పాలన కోసం కాదని, దొరల పాలన కోసం కాదని చెప్పారు. తెలంగాణ ప్రజల కలను కాంగ్రెస్ పార్టీ సాకారం చేస్తుందన్నారు. మహలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.2500 అందజేస్తామన్నారు. మహిళలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా తెలంగాణ ఆడబిడ్డలు బస్సుల్లో ప్రయాణం సాగించవచ్చన్నారు. ఎందుకంటే మహిళలే రాష్ట్రానికి వెన్నెముకగా ఉన్నారన్నారు. రైతులను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని అందుకే రైతు భరోసా పేరుతో రూ.15వేలు ప్రతి ఎకరాకు అందజేస్తామని, కౌలు రైతులకు సైతం రూ.12వేలు అందజేస్తామన్నారు. ఇల్లు లేని పేదలకు రూ.5లక్షల ఆర్థికసాయం అందజేస్తామన్నారు. గృహజ్యోతి పథకం కింద 200యూనిట్ల కరెంట్ అందజేస్తామన్నారు. యువవికాసం పథకం కింద విద్యార్థులకు కోచింగ్ ఫీజుల నిమిత్తం అందజేస్తామన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద రూ.10లక్షలు అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ యుద్ధం నడుస్తుందన్నారు. ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పోరాటం చేస్తున్నాయని ప్రజలు గమనించాలన్నారు. లోక్ సభలో ఏ బిల్లు వచ్చినా కేసీఆర్ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. రైతు వ్యతిరేఖ చట్టాలు, జీఎస్టీ లాంటి అన్ని చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిందని ప్రజలు ఆలోచించాలన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, నాయకులు మీద ఈడీ, విజిలెన్స్, సీబీఐ విచారణ కింద కేసులు నమోదు చేశారని, కానీ తెలంగాణలో మాత్రం సీఎం మీద ఎలాంటి కేసులు విచారణ లేదన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి కుట్రపూరితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా పని చేస్తున్నాయన్నారు. ఇంకో వైపు ఎంఐఎం కూడా మరోవైపు పని చేస్తుందన్నారు. రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ లో ఎంఐఎం బీజేపీకి లాభం చేకూర్చేలా అభ్యర్థులను పెట్టి రాజకీయం చేస్తుందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఎంఐఎం, బీజేపీకి ఓటేసినా రెండు ఒక్కటేనన్నారు. రెండింటికీ వేసినా బీఆర్ఎస్‌కు వేసినట్లే అని స్పష్టం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్‌తో పోట్లాడుతున్నామని, మిగతారాష్ట్రాల్లో బీజేపీతో కొట్లాడుతున్నామని ప్రజలకు తమకు అండగా నిలవాలన్నారు. ఇక్కడ బీఆర్ఎస్‌ను రానీయ్యమని,,కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రానీయ్యమని తేల్చి చెప్పారు. ఢిల్లీలో 2024లో బీజేపీ రాకుండా ఆపే సామర్థ్యం తమకే ఉందన్నారు. తెలంగాణలో ప్రజలకు స్పష్టమైన నిర్ణయంతో ఉన్నారన్నారు. తెలంగాణలో డబ్బులు, అధికారం,మీడియా అన్ని బీఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఉన్నాయి కానీ ప్రజలు మాత్రం కాంగ్రెస్ వెంటే ఉన్నారని పేర్కొన్నారు. కార్యకర్తలు ఒక్కటే చెబుతున్నా...ఎవరికీ భయపడొద్దు.. అణగదొక్కాలని చూస్తారు కానీ ఎవరికీ భయపొద్దని కాంగ్రెస్ బిడ్డలు గబ్బర్‌సింగ్‌లా పోరాడాలన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ సమాజం అంతా కలిసి సంఘటితంగా పోరాడాలని ప్రజా తెలంగాణ స్థాపిద్దామన్నారు. ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఒక్కటే చెబుతున్నానని, తమది రాజకీయ బంధం కాదనీ, కుటుంబ బంధమన్నారు. తెలంగాణలో ఒకే కుటంబం బాగుబడి భోగభాగ్యాలతో విరాజిల్లుతుందన్నారు. సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చినా తెలంగాణ కలను నిజం చేసుకుందామని, పేదలను, రైతులకు, వెనుకబడిన, దళితులను, బడుడు బలహీన వర్గాలకు సమన్యాయం చేసుకుందామని స్పష్టం చేశారు. చత్తీస్‌ఘడ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా గ్యారంటీలను ఒకే సంతకంతో అమలు చేశామన్నారు. తెలంగాణ ప్రజల నుంచి దోచుకున్న సీఎం కేసీఆర్ దోచుకున్న ప్రతి రూపాయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కక్కిస్తామన్నారు.

రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రియాంక గాంధీ సభకు రావాల్సి ఉండగా ఇతర రాష్ట్రాల్లో వరుస సభలతో ఆమె ఆరోగ్యం దెబ్బతిన్న కారణంగా పాలమూరు ప్రజలను బాధ పెట్టొద్దని హుటా హుటిన రాహుల్ గాంధీ హాజరయ్యారని పేర్కొన్నారు. హెలిక్యాప్టర్ లాండింగ్‌కు లేట్ అవుతుందని, ఇబ్బంది అని తెలిసినా తెగించి కొల్లాపూర్ ప్రజలను కలుసుకోవడానికి రాహుల్ గాంధీ వచ్చాడని చెప్పారు. రెండు సార్లు ముఖ్యమంత్రి అయి కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని మళ్లీ దోచుకునేందుకు మూడో సారి తననే ముఖ్యమంత్రి చేయమని కేసీఆర్ అడుగుతున్నారని ఇంకో లక్ష కోట్లు దోచుకోవడానికే అని ప్రజలు గమనించాలన్నారు. ఓనమాలు రాని దయాకరావు ఈరోజు మంత్రి అయ్యాడని, కేసీఆర్ కూతురు కవిత ఓడిపోతే ఎమ్మెల్సీ ఇచ్చాడని, కేవలం తన కుటుంబ సభ్యులు, అనుచరులు బాగుపడేందుకు రాష్ట్రాన్ని దోచుకుంటున్నాడని ఆరోపించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాల్లో గెలిపించుకోవాలన్నారు. పాలమూరు ప్రాజెక్టు పూర్తి కాలేదని, బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కేఎల్ఐ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్న చందంగా మారిందన్నారు. పాలమూరు జిల్లాను పసిడి పంటల జిల్లాగా మార్చాలంటే మనవాడే ఉందన్నారు. ఈరోజు తనకు అవకావం ఉందని, మీలో ఒకడిగా ఉన్న తనకు 119మందికి అభ్యర్థులకు బీఫాంలు ఇచ్చే అవకాశం సోనియా గాంధీ కల్పించాలని ఆ తల్లి రుణం తీర్చుకోవాలంటే 14స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రతి కుటుంబానికి అమలు చేస్తామని,ప్రతి పేదవాడికి న్యాయం చేస్తామన్నారు. కేసీఆర్ మాత్రం అబద్దాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారన్నారని ఆరోపించారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధు రాదని చెబుతున్నారని, రైతులకు ఎకరాకు రూ.15వేలు అందజేస్తామని స్పష్టం చేశారు. ఉపాధిహామీ కూలీలకు రూ.12వేలు అందజేస్తామన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు. అప్పుడే పేదలకు ప్రతి వర్గానికి న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి వాడలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. దుబ్బాక అభ్యర్థి మీద ఓ యువకుడు దాడి చేశాడని అయితే కాంగ్రెస్ అభ్యర్థి దాడి చేశాడని అబద్దాలు చెబుతున్నారని ఆరోపించారు. తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. జూపల్లి గెలుపకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సీనియర్ నేత జగదీశ్వరావుకు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీ కోమటిరెడ్డి దామోదర్‌రెడ్డి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి, టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం శక్తిస్థల్ వద్ద నివాళులర్పిస్తున్న సోనియా, ఖర్గే

# కాంగ్రెస్ రాష్ట్రాన్నే అమ్మేస్తుంది..

జిల్లాలోని హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. తెలంగాణ కోసం రైతుల సమస్యలకై ఏ ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యేనైనా తమ పదవులకు రాజీనామా చేశారా అని కేసిఆర్ ప్రశ్నించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కూడా కాంగ్రెస్ పాలకులు తప్పుడు విధానాలను అవలంభించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రం మీది .. భవిష్యత్తు మీదేనని యువతకు సూచించారు. ఎన్నికల్లో యువత ప్రధాన భూమిక వహించాలి అని అన్నారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసుకుని అధికారాలను కల్పించిన ఘనత బీఆర్ఎస్‌దేనని అన్నారు. రైతు బంధు పథకం పుట్టించింది తానే అని అన్నారు. ఐక్యరాజ్యసమితి కూడా ఈ పథకాన్ని మెచ్చుకుందన్నారు. కాంగ్రెస్ నాయకులు రైతు బంధు పథకాన్ని నిలిపివేయాలంటే చేస్తున్న ఫిర్యాదులను తిప్పి కొట్టాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్నపూర్ణగా మారిందన్నారు. మూడు కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి సాధించే స్థాయికి ఎదిగిందని, త్వరలో పంజాబ్ రాష్ట్రాన్ని కూడా అధిగమిస్తామని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించే ప్రభుత్వం కావాలా ..? రైతు వ్యతిరేక ప్రభుత్వం కావాలా ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలన్నింటికి విస్తృతంగా ప్రచారం చేయాలని కేసిఆర్ సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసుకున్న ఎత్తిపోతల పథకాలను గుర్తుచేశారు. అధికారంలోకి రాగానే ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తామని కేసిఆర్ ప్రకటించారు. దేవరకొండలో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎన్నికల తరువాత దేవరకొండకు వచ్చి ఒక రోజు ఇక్కడే ఉండి సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎన్నికలు రాగానే జనం ఆగం ఆగం కావదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత 18 సార్లు సాగర్ ఎడుమ కాలువ నీరు విడుదల చేసి రైతుల సమస్యలు పరిష్కరించామన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు కంటపడి పెట్టారన్నారు. విద్యుత్, సాగునీటి సమస్యతో అల్లాడారని అన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సహకరిస్తానని అన్నారు. దిండి ఎత్తిపోతల పథక నిర్మాణం కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడంతో నిలిచిపోయిందన్నారు. అధికారంలోకి రాగానే ఎత్తిపోతల పథకాల నిర్మాణం పూర్తిగావిస్తానని హామీ ఇచ్చారు. హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ ఎమ్మెల్యేలు సానంపూడి సైదిరెడ్డి, నలబోతు భాస్కరరావు, రవీంద్రకుమార్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సభలకు పెద్ద ఎత్తున జనం రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసి అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. దేవరకొండ ప్రాంతాన్ని ఎంతగానో అభివృద్ధి చేసుకున్నామన్నారు. గతంలో మిర్యాలగూడలో సాగునీటి సమస్యకై ఉద్యమాలు జరిగిన విషయాన్ని గుర్తుచేసి ప్రస్తుతం శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి కాళేశ్వరం నీళ్ళు రప్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కేసిఆర్ తెలిపారు. శాశ్వత సాగు నీటి సమస్య పరిష్కారమే ధ్యేయమన్నారు. ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించగలిగామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందే ముఖ్యమంత్రుల కొట్లాట మొదలైందన్నారు. ఇప్పటికే డజను మంది ముఖ్యమంత్రులు కావాలని పోటీ పడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఎవరు కావాలో తేల్చుకోలేని పరిస్థితుల్లో ఉన్న కాంగ్రెస్‌కు అధికారం అప్పగిస్తే రాష్ట్రాన్నే అమ్ముకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, నాయకులు బాలమల్లు, శంకరమ్మ, అనంతరెడ్డి, బిల్యానాయక్, అంజయ్యయాదవ్, అధికార పార్టీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం రాజమహేంద్రవరం జైలు నుంచి బయటకు వచ్చి కుటుంబ సభ్యులతో చంద్రబాబు

# బాబుకు బెయిలు

చంద్రబాబు రూ.లక్ష చొప్పున పూచీకత్తు,ఇద్దరు ష్యూరిటీలు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. తనకు నచ్చిన ఆస్పత్రిలో సొంత ఖర్చులతో చికిత్స పొందాలని పేర్కొంది. సరెండర్ అయ్యే సమయంలో చికిత్స,ఆస్పత్రి వివరాలను సీల్డ్ కవరులో జైలు సూపరింటెండెంట్ సమర్పించాలని హైకోర్టు సూచించింది. అనారోగ్య కారణాల రీత్యా చికిత్స నిమిత్తం మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని చంద్రబాబు అనుబంధ పిటిషన్ దాఖలు చేసారు.నవంబర్10న రెగ్యూలర్ బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టనుంది.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏసీబీ కోర్టు బెయిలు ఇచ్చేందుకు నిరాకరించడంతో చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు.సెప్టెంబర్9న నంద్యాలలో చంద్రబాబును సీఐడీ అరెస్టు చేసింది. అనంతరం ఆయన్ను విజయవాడలోని ఏసీబీ కోర్టులో హాజరు పరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది.దీంతో చంద్రబాబును రాజమండ్రి జైలుకు తరలించారు.గత 52 రోజులుగా ఆయన జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు.ఆరోగ్యకారణాలు,కంటి శస్త్రచికిత్స కీలకంగా ఆయనకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.చంద్రబాబుకు నవంబరు 24వ తేది వరకు మాత్రమే మధ్యంతర బెయిల్ కొనసాగుతుంది.కేవలం అనారోగ్య కారణాల రీత్యా ఈ బెయిల్ మంజూరు చేసారు.ఇక ఈ కేసు విచారణను కుడా నవంబరు 24కు వాయిదా వేసారు.బెయిల్ విషయంలో చంద్రబాబు హైకోర్టు కీలక షరతులనే విధించింది. బెయిల్ సమయంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడకూడదు.కేసు సంబంధించి సాక్షులను ప్రభావితం చేయకూడదని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తల్లా ప్రగడ మల్లిఖార్జునరావు స్పష్టం చేసారు.ఎటువంటి రాజకీయ కార్యకలపాల్లో పాల్గొనడం,రాజకీయ చర్చలు చేయడం చేయకూడదు.ఆరోగ్య కారణాలతో ఇచ్చిన బెయిల్ కాబట్టి ,ఇల్లు,ఆసుపత్రికి మాత్రమే పరిమితం కావాలి.వైద్యులు,కుటుంబ సభ్యులే ఆయనతో మాట్లాడవచ్చు.జెడ్‌ప్లస్ సెక్యూరటీ విషయంలో కేంద్ర నిబంధనల మేరకు అమలు చేయాల్సి వుంటుంది. చంద్రబాబు సెక్యూరిటీ అంశంలో హైకోర్టు జోక్యం ఉండదని హైకోర్టు తెలిపింది,చంద్రబాబుతో ఇద్దరు డీఎస్పీలు, ఎస్కార్ట్ ఉంచాలన్న ప్రభుత్వ అభ్యర్థనపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు.

**చంద్రబాబు బెయిల్ షరతులపై సీఐడీ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్**

ఏపీ స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్‌లో మధ్యంతర బెయిల్‌ను హైకోర్టు జారీ చేసిన సందర్భంలో కొన్ని షరతులు విధించాలని కోరుతూ ఏపీ సీఐడీ రాష్ట్ర హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ వేసింది. చంద్రబాబుకు బెయిల్ వచ్చిన సందర్భంగా ర్యాలీఉలలు,రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకుండా చర్యలు తీసుకోవాలని,అందుకు ఆదేశాలు ఇవ్వాలని ఈ పిటిషన్‌లో సీఐడీ కోరింది.ఫ్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాతో మాట్లాడకుండా ఆదేశాలు ఇవ్వాలని సీఐడీ లంచ్‌మోషన్ పిటిషన్‌లో స్పష్టం చేసింది.దాంతో విచారణ జరిపిన హైకోర్టు,చంద్రబాబు రాజకీయ ర్యాలీలు, ప్రసంగాలు చేయకూడదని మీడియాతో మాట్లాడకుండా ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.సీఐడీ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. రాజమండ్రి కేంద్ర కారాగారం నుంచి విడుదలైన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు రోడ్డు మార్గం ద్వారా ఉండవల్లిలోని నివాసానికి బయలు దేరారు. చంద్రబాబు నాయుడుపై ఉప్పొంగిన అభిమానంతో కేరంతలతో తెలుగు తమ్ముళ్ళు ఆనందానికి అవధులు లేవు. ముకుళిత హస్తాలతో అభిమానులకు నమస్కరించి బయలుదేరిన చంద్రబాబు నాయుడుకు దారి పొడవునా చంద్రబాబును చూసేందుకు ప్రజలు, కార్యకర్తలు బారులు తీరారు. రాజమండ్రి లాలా చెరువు మీదుగా వేమ గిరి వైపు సాగుతున్న టిడిపి అధినేత చంద్రబాబు కాన్వాయ్‌లో చంద్రబాబును చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. అయితే రాజమండ్రి పోలీసులు మాత్రం అడ్డుకున్నారు. లాలా చెరువువద్ద వ్యూహాత్మకంగా చంద్రబాబు కాన్వాయ్‌ని వదిలి ప్రైవేటు వాహనా లను అడ్డుపెట్టి పోలీసులు ట్రాఫిక్ జామ్ చేయడంతో నేతలు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలాదిగా రోడ్ల పైకి వచ్చి చంద్రబాబుకు కార్యకర్తలు, ప్రజలు సంఘీభావం తెలుపుతున్నారు. అయితే సెంట్రల్ జైలు నుండి బయలుదేరి సుమారు రెండు గంటల పైనే రాజమండ్రిలో చంద్రబాబు నాయుడు కాన్వాయ్ వెళ్లేందుకు సమయం పట్టింది.

## బిఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేల భద్రత పెంపు

స్థానికులు కొట్టగా అతను కూడా గాయపడ్డాడు. దీంతో అతన్ని పోలీసులు గాంధీ ఆసుపత్రిలో చేర్చి వైద్యం అందిస్తున్నారు. అతనిపై మరోసారి దాడి జరగకుండా భద్రత కల్పించారు. ఈ ఘటనలో రాజుతో పాటు మరో ఇద్దరు వున్నట్లు తాజాగా పోలీసులు గుర్తించి వారి కోసం గాలింపు చేబట్టారు. ఈ ఘటన తరువాత బిఆర్ఎస్ ఎంపిలు, ఎంఎల్ఎలకు భద్రత పెంచేందుకు పోలీసు శాఖ నిర్ణయించి ంది. ఇప్పుడున్న 2 ప్లస్ 2 నుంచి 4 ప్లస్ 4కు భద్రత పెంచాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లాలు, కమిషనరేట్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. దీనిపై వెంటనే చర్యలు తీసుకొని బిఆర్ఎస్ ఎంపిలు, ఎంఎల్ఎలకు భద్రతను పెంచాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. కాగా బిఆర్ఎస్ ఎంపిలు, ఎంఎల్ఎలకు భద్ర త పెంచి తమ విషయంలో ఉదాసీనంగా వ్యవహరించడంపై కాంగ్రెస్, బిజెపిలు పోలీసు శాఖపై మండి పడ్డాయి. తమ పార్టీకి చెందిన ఎంపిలు, ఎంఎల్ఎలకు కూడా ఇదే తరహాలో భద్రత కల్పించాలని ఆ పార్టీల నాయకులు డిజిపి అంజని కుమార్‌ను కోరారు. తమ విజ్ఞప్తిని పట్టించుకుని తగిన చర్యలు తీసుకోకుంటే ఎన్నికల సంఘా నికి ఫిర్యాదు చేస్తామని వారు పోలీసు ఉన్నతాధికారులను హెచ్చరించారు.



మంగళవారం హైదరాబాద్‌లో బిఆర్ఎస్ కండువా కప్పి నాగం జనార్దన్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న సిఎం కెసిఆర్

## వారం - వర్జ్యం

తేది : 01-11-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
ఆశ్వయుజ బ.చవితి రా.9.19,
రోహిణి ఉ.8.02, వ.ఉ.9.42-11.21,
దు.ఉ.11.28-12.14
శుభసమయం ఉ.6.00-6.40, స్వాతికార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు తొలగి ఊరట చెందుతారు. వస్తు లాభం.

**వృషభం:** కొత్త మిత్రుల పరిచయమై నూతన కార్యక్రమాలకు మకారం చుడతారు. స్వల్ప ధనలాభం.

**మిథునం:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** అనుకోని అతిథుల నుండి కీలక సమాచారం అందుతుంది. శుభవార్తలు.

**సింహం:** ఆస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు. వాహన యోగం. అరుదైన ఆహ్వానాలు.

**కన్య:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కారం. పనులలో విజయం సాధిస్తారు.

**తుల:** క్రయవిక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.

**వృశ్చికం:** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. వస్తు కొనుగోలు.

**ధనుస్సు:** పెట్టుబడులకు అనుకూలమైన కాలం. గృహ, వాహన యోగాలు పొందుతారు.

**మకరం:** ఉద్యోగాలలో స్వల్ప మార్పులు వుంటాయి. ఆప్తులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** సంతానం నుండి శుభవార్తలు అందుకొంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు

**మీనం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. పనులలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:31/10/23

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:211 | DAY - KUIL SERIES Dr No:211 |
| 1st Prize Rs.100000/- 883935 | 1st Prize Rs.100000/- 426257 |
| 2nd Prize Rs.7000/- 58074 | 2nd Prize Rs.7000/- 32597 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 33269 39969 45712 47008 48440 | 04428 07735 39178 39527 49687 |
| 61302 61824 75219 81427 84185 | 52277 62918 72835 99400 99736 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2688 3022 3236 4721 6619 6836 8012 | 2411 2808 4609 4719 5742 6996 7970 |
| 8135 8615 9418 | 8732 8819 9154 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1697 1895 2466 2521 4279 5812 6028 | 0642 0669 3137 3508 4457 5423 6150 |
| 6398 7038 8569 | 7104 7439 8748 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0106 1452 2577 3764 5749 6931 8908 | 0006 1138 3360 4906 6234 7537 9059 |
| 0115 1584 2640 4245 5779 7120 8925 | 0009 1182 3435 4911 6502 7646 9211 |
| 0194 1720 2736 4457 5835 7165 9045 | 0239 1266 3493 5210 6646 7750 9420 |
| 0324 1842 2806 4518 5882 7229 9121 | 0258 1330 3494 5285 6747 7867 9466 |
| 0347 1875 2992 4574 6080 7306 9422 | 0285 1383 3499 5430 6770 7882 9637 |
| 0627 1910 3000 4580 6099 7436 9529 | 0309 1632 3568 5436 6788 7953 9650 |
| 0679 1911 3058 4584 6276 7702 9869 | 0314 1787 3595 5452 6830 8081 9713 |
| 0698 1915 3066 4611 6388 7806 9930 | 0353 1806 3713 5458 6839 8121 9714 |
| 0717 1939 3193 4936 6394 7833 9940 | 0518 1945 4222 5498 6863 8238 9911 |
| 0883 1966 3231 4947 6451 7963 9966 | 0544 2547 4264 5578 6951 8273 9965 |
| 0927 2025 3249 5118 6472 8139 | 0798 2646 4282 5857 7035 8647 |
| 0974 2028 3276 5401 6516 8188 | 0882 2702 4440 5884 7131 8716 |
| 1145 2036 3366 5612 6616 8529 | 0923 2805 4573 6031 7233 8793 |
| 1179 2166 3376 5705 6701 8738 | 1050 3150 4766 6152 7359 8873 |
| 1201 2531 3718 5706 6865 8853 | 1124 3226 4856 6224 7411 8982 |

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:31/10/23

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:211 | DAY - DEAR SERIES Dr No:211 |
| 1st Prize Rs.100000/- 695573 | 1st Prize Rs.100000/- 466644 |
| 2nd Prize Rs.7000/- 12503 | 2nd Prize Rs.7000/- 03905 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06406 06973 11482 28085 28619 | 07564 25466 33126 52704 60574 |
| 30302 58567 69178 85492 94682 | 61139 78936 83786 86599 95957 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0505 3402 3696 3913 4327 4851 5593 | 0302 2284 3900 6961 7214 7334 7844 |
| 6733 8679 9780 | 8397 9305 9519 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1401 1645 2042 3311 3470 4660 4995 | 2342 2767 2930 4204 5973 6782 7889 |
| 5911 7157 8998 | 8592 8729 9772 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0045 1995 3101 4617 6028 7419 8774 | 0011 1020 2781 4395 5934 7196 9064 |
| 0134 2199 3125 4679 6096 7477 9244 | 0090 1061 2998 4590 6260 7207 9136 |
| 0624 2209 3133 4705 6122 7684 9315 | 0121 1170 3021 4764 6428 7216 9339 |
| 0839 2253 3250 4711 6368 7772 9334 | 0227 1219 3079 4794 6455 7338 9347 |
| 0912 2278 3321 4739 6533 7853 9344 | 0237 1239 3350 4834 6460 7339 9401 |
| 0918 2406 3403 4744 6542 7873 9540 | 0338 1300 3414 4839 6481 7400 9561 |
| 0971 2437 3406 4844 6877 7902 9739 | 0447 1358 3435 4963 6543 7419 9572 |
| 1104 2451 3710 4937 6915 8024 9771 | 0503 1450 3445 4990 6565 7464 9678 |
| 1112 2474 3746 4991 6932 8054 9775 | 0528 1510 3516 5161 6652 7872 9830 |
| 1333 2569 3903 5085 6940 8090 9994 | 0596 1620 3746 5356 6913 8275 9891 |
| 1622 2753 3997 5095 7020 8108 | 0605 2139 3956 5435 7074 8303 |
| 1637 2783 4076 5198 7088 8282 | 0654 2142 4126 5597 7085 8517 |
| 1691 2817 4165 5259 7136 8439 | 0800 2197 4150 5766 7102 8891 |
| 1757 2861 4318 5840 7324 8554 | 0805 2442 4234 5830 7135 8992 |
| 1780 3031 4376 5991 7405 8733 | 0960 2706 4243 5858 7156 9011 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:31/10/23

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:211 | DAY - VAIRAM SERIES Dr No:70 |
| 1st Prize Rs.100000/- 788460 | 1st Prize Rs.50000/- 357718 |
| 2nd Prize Rs.7000/- 77239 | 2nd Prize Rs.7000/- 69110 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11217 12442 17821 50128 56859 | 30541 39027 45527 53682 55904 |
| 59873 82413 87183 87738 90733 | 66138 76765 79263 82307 82406 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1109 1392 3217 3239 4018 5473 6543 | 0595 1514 2439 2636 5037 5420 7537 |
| 7234 7833 9208 | 8087 9067 9133 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0109 0865 2793 4952 5338 6493 6514 | 2014 2271 3864 4628 4885 6112 6303 |
| 7442 7772 8184 | 6714 7731 9539 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0175 2147 3308 4379 6670 8359 9720 | 0140 1322 2824 3777 4781 6370 8532 |
| 0389 2326 3313 4546 6720 8390 9746 | 0249 1574 2925 3907 4852 6509 8534 |
| 0395 2330 3450 4575 6919 8446 9752 | 0252 1596 2937 4016 4996 6592 8799 |
| 0817 2370 3585 4725 7116 8546 9840 | 0255 1622 2956 4089 5278 6797 8911 |
| 0821 2532 3624 4733 7161 8557 9918 | 0383 1644 3046 4217 5453 6886 8957 |
| 0841 2586 3630 4901 7312 8673 9957 | 0522 1675 3208 4290 5458 7089 9012 |
| 0846 2785 3656 5039 7429 8697 9963 | 0661 1863 3211 4302 5547 7182 9040 |
| 0878 2882 3727 5405 7440 8716 9966 | 0679 1912 3248 4345 5817 7198 9280 |
| 1105 3064 3759 5573 7573 8735 9977 | 0703 2116 3268 4397 5852 7345 9725 |
| 1159 3157 3837 5608 7744 8813 9987 | 0856 2272 3433 4536 5960 7368 9783 |
| 1196 3159 3872 5745 7767 9053 | 0890 2409 3567 4583 5969 7495 |
| 1290 3168 3983 5962 7790 9113 | 0974 2450 3632 4595 6046 7797 |
| 1517 3211 4045 6150 8009 9174 | 1101 2566 3700 4690 6089 7823 |
| 1551 3283 4105 6480 8158 9213 | 1129 2798 3732 4693 6192 7853 |
| 1726 3290 4285 6624 8181 9668 | 1206 2804 3748 4721 6253 8173 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:31/10/23

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:211 | DAY - MANI SERIES Dr No:70 |
| 1st Prize Rs.50000/- 475871 | 1st Prize Rs.50000/- 719214 |
| 2nd Prize Rs.7000/- 48933 | 2nd Prize Rs.7000/- 52626 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13339 23207 23558 71481 76345 | 21766 23124 42656 45579 49164 |
| 76712 79433 85146 87372 93389 | 62286 68269 84701 86706 90491 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1278 1740 2198 2760 2937 4302 5642 | 0442 1818 5859 8000 8053 8215 8569 |
| 8632 9952 9997 | 9508 9526 9994 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0039 0506 2430 3153 3647 4963 4974 | 0093 1485 2198 2521 4501 6258 7637 |
| 5764 9404 9890 | 7779 7991 8675 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1245 2627 3717 5412 6893 8850 | 0158 1626 3662 4876 6208 7029 8682 |
| 0096 1270 2702 3729 5439 7332 8890 | 0326 1642 3710 4991 6348 7473 8839 |
| 0152 1316 2756 3732 5476 7530 9004 | 0338 1794 3782 5007 6367 7551 8902 |
| 0276 1378 2793 3887 5535 7535 9017 | 0488 2053 3785 5029 6415 7827 9068 |
| 0327 1437 2800 4006 5549 7628 9076 | 0679 2487 3791 5125 6454 7841 9400 |
| 0350 1448 2890 4064 5671 7774 9351 | 0711 2587 3836 5210 6475 7856 9420 |
| 0364 1511 2940 4259 5688 7903 9442 | 0722 2657 3983 5212 6476 7880 9813 |
| 0421 1633 2990 4310 5766 8015 9577 | 0731 2739 4082 5311 6479 8109 9862 |
| 0610 1748 2994 4350 5969 8252 9609 | 0815 2950 4345 5327 6620 8114 9870 |
| 0625 1847 3103 4381 6176 8395 9775 | 0905 3050 4440 5332 6737 8187 9942 |
| 0722 2192 3245 4382 6383 8533 | 0930 3117 4534 5377 6906 8266 |
| 0778 2366 3374 4492 6599 8547 | 0939 3137 4648 5649 6924 8320 |
| 0812 2385 3423 4715 6616 8564 | 0979 3158 4649 5748 6969 8466 |
| 0828 2498 3523 5035 6666 8731 | 1189 3294 4670 5906 6998 8496 |
| 1018 2541 3570 5328 6779 8741 | 1619 3447 4699 5961 7027 8605 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:31/10/23

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:211 | DAY - VISHNU SERIES Dr No:211 |
| 1st Prize Rs.50000/- 853415 | 1st Prize Rs.50000/- 934941 |
| 2nd Prize Rs.7000/- 32707 | 2nd Prize Rs.7000/- 53844 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07807 17284 36405 37717 52835 | 13187 27293 35263 35539 43756 |
| 58181 61925 79235 95438 96502 | 50076 53417 69977 88123 93361 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0034 4325 6492 8309 8424 8926 9367 | 1959 2172 4614 4800 5346 5894 8346 |
| 9501 9655 9842 | 8749 9061 9799 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1139 2518 2618 3616 5091 5962 6141 | 0468 1057 2782 2899 6102 7405 7641 |
| 7869 9054 9436 | 8295 8712 8956 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0053 1159 2958 5042 6702 7904 9324 | 0009 1278 2719 4327 6208 7418 8801 |
| 0097 1323 3171 5231 6804 8052 9351 | 0102 1304 2752 4345 6264 7555 8884 |
| 0142 1569 3186 5267 6840 8318 9389 | 0237 1438 3162 4404 6274 7627 9324 |
| 0435 1714 3233 5319 6917 8370 9505 | 0253 1504 3170 4493 6285 7652 9335 |
| 0516 1841 3338 5616 6976 8563 9722 | 0469 1829 3259 4694 6560 7682 9491 |
| 0607 1878 3354 5927 7202 8656 9751 | 0683 1881 3301 4723 6620 7695 9494 |
| 0703 1992 3649 5930 7403 8710 9793 | 0871 1980 3318 5299 6628 7981 9513 |
| 0722 2120 3652 5957 7530 8776 9807 | 0990 2114 3389 5657 6801 8036 9685 |
| 0866 2185 3703 6002 7544 8851 9829 | 0996 2243 3401 5672 6898 8090 9885 |
| 0903 2236 3749 6022 7637 8858 9897 | 1074 2285 3686 5704 6908 8138 9933 |
| 0937 2288 3911 6064 7707 8912 | 1092 2289 3897 5771 6947 8161 |
| 0981 2319 4251 6110 7770 9215 | 1120 2310 3899 5958 7009 8273 |
| 1041 2692 4329 6271 7808 9217 | 1171 2367 3933 5965 7019 8314 |
| 1067 2780 4657 6279 7817 9251 | 1206 2431 3988 6079 7098 8355 |
| 1077 2910 4854 6589 7860 9322 | 1256 2634 4186 6147 7391 8608 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:31/10/23

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:211 | DAY - LION SERIES Dr No:70 |
| 1st Prize Rs.50000/- 169623 | 1st Prize Rs.50000/- 135185 |
| 2nd Prize Rs.7000/- 93719 | 2nd Prize Rs.7000/- 81236 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14529 25621 36249 47173 47814 | 13564 24930 35874 46253 46971 |
| 58705 69122 71314 82467 93226 | 57379 68613 79682 81990 92815 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1518 2541 2788 3084 5478 6387 7072 | 0151 1414 2559 4878 5106 6600 7932 |
| 8929 8955 9500 | 8062 8771 9539 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0364 2213 2226 2314 2400 2596 3387 | 0402 0618 1807 5504 6187 7456 7696 |
| 5072 6727 7831 | 9019 9073 9706 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0094 0660 1914 3737 6017 7268 9371 | 0004 1325 3364 4814 6241 7683 9122 |
| 0158 0750 1928 3875 6041 7336 9505 | 0125 1438 3489 4839 6342 7690 9159 |
| 0224 0931 1991 3913 6081 7604 9607 | 0161 1443 3595 4908 6507 7753 9169 |
| 0311 0969 2572 3914 6138 7697 9686 | 0508 1563 3642 5047 6555 7762 9175 |
| 0322 1189 2648 4112 6185 7710 9693 | 0632 1704 3691 5059 6556 7795 9215 |
| 0343 1285 2656 4145 6282 8249 9738 | 0649 1906 3757 5074 6642 7865 9322 |
| 0393 1295 2679 4160 6364 8268 9861 | 0705 2041 3768 5237 6744 8048 9372 |
| 0398 1328 2756 4384 6386 8330 9880 | 0735 2136 3985 5293 6781 8267 9708 |
| 0410 1362 2796 4500 6404 8670 9881 | 0775 2329 4145 5570 7048 8326 9714 |
| 0458 1403 2801 4692 6432 8682 9906 | 0851 2484 4151 5583 7057 8412 9758 |
| 0484 1436 2839 4901 6959 8696 | 0914 2708 4429 5613 7228 8884 |
| 0540 1628 3067 5244 6965 8916 | 0981 2791 4507 5639 7272 8955 |
| 0552 1717 3092 5383 7017 9212 | 1017 3002 4624 5817 7362 8995 |
| 0578 1792 3202 5678 7079 9249 | 1188 3158 4723 5899 7430 9074 |
| 0648 1868 3453 5723 7237 9335 | 1319 3163 4742 6091 7571 9102 |

# కామారెడ్డిలో బిఆర్ఎస్‌కు ఝలక్

**కారు దిగిన కెఎంసి వైస్‌చైర్మన్ ఇందుప్రియ**

**బాన్సువాడ కల్వకుర్తి నుంచి వలసలు**

**హైదారాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కామా రెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేయ డానికి ఓవైపు సన్నాహాలు చేసుకుంటుండగా మరోవైపు ఆయన పార్టీ నుంచి అదే నియోజక ˘వర్గం ప్రజాప్రతినిధులు ప్రత్యర్థి పార్టీకి వలసబాట పట్టారు. కామారెడ్డి మునిసిపల్ వైస్ ఛైర్మన్ ఇందుప్రియ బిఆర్ఎస్‌కు రాజీనామాచేసి మంగళ వారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినారు. ఆమెవెంట కౌన్సిలర్ వంశీ, చంద్రశేఖర్‌రెడ్డి, సూర్య, సురేం దర్‌రెడ్డి, శ్రీకాంత్, అరవింద్ కుమార్, సుమారు నలుబై మంది స్థానిక సంస్థల నేతలు కాంగ్రెస్‌లో చేరినారు. జూబ్లి హిల్స్‌లో రేవంత్‌రెడ్డినివాసంలో కండువాను కప్పినారు. మరోవైపు శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి నియోజకవర్గంలో కూడా వలసలు తప్పడంలేదు. బాన్సు వాడకు చెందిన మాజీ జడ్పీటిసి రంజ్యానాయక్ మల్యాద్రి రెడ్డి బిఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరినారు. కల్వకుర్తి బిఆర్ఎస్ బిజెపి నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. రేవంత్ వారందరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



కారును తనిఖీ చేస్తున్న అధికారులు

## మోకిలా శివారులో రూ. కోటి 20 లక్షలు పట్టివేత

**శంకర్‌పల్లి అక్టోబరు 31, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మండలం మోకిల శివారులో కోటి 20లక్షలు కారులో తరలిస్తుండగా రెవెన్యూ అధికారులు, మోకిలా పోలీసులు తనిఖీలలో డబ్బులను స్వాధీనం చేసుకు న్నారు. మోకిల గ్రామానికి చెందిన రియల్ వ్యాపారి దేవుళ్ల నాయక్‌కు సంబంధించిన డబ్బులుగా గుర్తించారు. శంకర్‌పల్లికి భూమి కొనుగోలు చేసేందుకు తన అనుచరునితో డబ్బులు పంపిస్తుండగా పోలీస్ తనిఖీల్లో డబ్బులు పట్టుకున్నారు.

# అంతుచిక్కని కత్తి దాడి ఘటన

- చర్చనీయాంశంగా ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం
- గట్టని రాజుతోపాటు మరో ఇద్దరు అనుమానితులు ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు
- ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**దుబ్బాక, అక్టోబరు 31, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లి ఎన్నికల ప్రచా రంలో మెదక్ ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై సోమవారం జరిగిన హత్యా యత్నం సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. సంఘటనపై సిఎం కెసిఆర్ సైతం స్పందిం చడంతో చర్చనీయంశంగా మారింది. మిరుదొడ్డి మండలం పెద్దచెప్యాల గ్రామానికి చెందిన గట్టని రాజు అనే వ్యక్తి ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో హత్యా యత్నం చేసిన సంఘటన రాష్ట్ర రాజకీయల్లో తీవ్ర విమర్శలకు తావిస్తుంది. ఘటనలో రాజకీయ కోణం ఉందని బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు ఆరోపిస్తు న్నారు. రాజకీయ హస్తం అసలేదని ప్రతిపక్షా పార్టీల నేతలు అదే స్థాయిలో తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం జరిగిన సమయంలో రాజుతో పాటు మరో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు పాల్గొన్నట్లు బిఆర్ఎస్ నాయకులు దౌల్తాబాద్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సంఘటన జరగగానే అక్కడి నుంచి మరో ఇద్దరు వ్యక్తులు పారిపోయినట్లు ఫిర్యాదులో అనుమా నాలు వ్యక్తం చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలతో పాటుగా హత్యాయత్నంకు గల కారణాలు, రాజకీయ కుట్ర కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం ఎందుకు జరిగిందో అంతు చిక్కడం లేదు. సంఘటనపై దుబ్బాక నియోజక వర్గం బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు మంగళవారం దుబ్బాక బంద్‌కు పిలుపునిచ్చి నియోజకవర్గం వ్యాప్తంగా నిరసనలతో హోరెత్తిం చారు. సంఘటనపై విచారణ చేయడానికి తొగుట సీఐ కమలాకర్‌ను విచారణ అధికారిగా నియమించారు. ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో హత్యా యత్నానికి పాల్పడిన రాజుపై అక్కడే ఉన్న పార్టీ శ్రేణులు అడ్డుకొని దాడి చేయడంతో తీవ్ర గాయా లకు గురై హైదారాబాద్‌లోని గాంధీ అసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. గాంధీ అసుపత్రిలో చికిత్స పొందుతున్న నిందితుడు రాజు కోలుకోని బయటకు వస్తే విచారణలో సంఘటనకు సంబంధించిన నిజానిజాలు బయటపడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. రాజు కుటుంబీకులను సైతం పోలీసులు విచారించినట్లు తెలుస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిం చిన ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తి దాడి సం ఘటనలో నిజానిజాలు నిగ్గు తేల్చే పనిలో పోలీ సులు ఉండగా రాజు పెదవి విప్పితినే వాస్తవాలు వెల్లడ వుతా యని ప్రజలు చర్చించుకుంటున్నారు. నిందితుడు రాజు మాత్రం ఓ యూ ట్యూబ్ ఛానల్‌లో రిపోర్టర్‌గా పనిచేస్తున్నట్లు చెప్పుకుని తిరుగుతున్నారని తెలుస్తుంది.

ఎన్నికల ప్రవర్తన నియమావళి..

## రూ.16 లక్షల నగదు స్వాధీనం

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రవర్తన నియమవాళిలో భాగంగా ఫ్లైయింగ్ స్క్వాడం ద్వారా మంగళవారం రూ.15,92, 000 నగదును సీజ్ చేశారు. పోలీసు అథారిటీ ద్వారా రూ.13,42,856 సీజ్ చేయగా ఇప్పటి వరకు రూ.44,01,48,761 నగదును సీజ్ చేశామన్నారు. ఎఫ్ఐఆర్‌లు 16 నమోదు కాగా ఇప్పటి వరకు 452 నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఎంసిసి కింది పబ్లిక్ ప్రాపర్టీస్‌లో మంగళవారం 34 వాల్ రైటింగ్స్‌ను తొలగించగా మొత్తం రూ.5310 వాల్ రైటింగ్‌లను తొలగించడం జరిగిందన్నారు. మంగళవారం 982 పోస్టర్‌లు తొలగించగా 76,798 పోస్టర్లను తొలగించారు. మంగళవారం 1016 రాజకీయ నాయకుల విగ్రహాలకు మాస్కులు వేయగా, మొత్తం 82,943 విగ్రహాలను మాస్కులు వేయడం జరిగిందన్నారు.

## దుబ్బాకలో ఎన్నికల కోడ్ అమలులో ఉందా?

- పోలీసులు ఏం చేస్తున్నట్లు?
- ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** పోలీసులు పూర్తి పక్షపాతం వ్యవహరిస్తున్నారని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. దుబ్బాకలో సోమవారం ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై దాడి తదనంతర పరిణామాలపై వివరించేందుకు బిఆర్‌కెఆర్ భవన్‌లో ఎన్నికల అధికారులను కలిశారు. సిద్దిపేట జిల్లాలో అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నారన్నారు. దుబ్బాక ఎన్నికలు ఇంత సెన్సిటీవ్‌గా మరాడానికి అక్కడ ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉండటమే కారణం అన్నారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడికి బిజెపికి ఎలాంటి సంబంధం లేదన్నారు. బిఆర్ఎస్ నేతలు బిజెపి శ్రేణులపై చేసిన దాడులను పోలీసులు అరికట్టలేకపోయారన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న బిఆర్ఎస్ నేతలు బంద్‌కు పిలుపునిచ్చారన్నారు. నా దిష్టిబొమ్మను దగ్ధం చేశారన్నారు. ర్యాలీలు తీసిన, పోస్టర్లు అతికించిన పోలీసులు కేసులు పెట్టడం లేదన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు 4+4 సెక్యూరిటీ కల్పించాలి ఆదేశించిన అదనపు డిజిపి, ప్రతిపక్ష ఎమ్మెల్యే అభ్యర్థులకు సెక్యురిటీని ఎందుకు కల్పించచడం లేదన్నారు. ప్రతిపక్షాలపై దాడులు చేయాలని ఎదుటి వారికి చెబుతున్నారా? మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, 30 పోలీసు యాక్ట్ అమలులో ఉన్న సమయంలో దుబ్బాకలో బిఆర్ఎస్ కార్యకర్తలు గుంపులు గుంపులుగా తిరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారన్నారు. దీనిపై రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి స్పందన రాకపోతే కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలుస్తామన్నారు.

## మంత్రి కెటిఆర్‌కు నోటీసులు ఇచ్చాం

ఫిర్యాదు ఆధారంగా వివరణ అడిగాం

హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** ప్రభుత్వ కార్యాలయాల్లో పార్టీ కార్యక్రమాలు నిర్వహించవద్దనే నిబంధన ఉందని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ అన్నారు. మంత్రి కెటిఆర్‌పై ఫిర్యాదు రావడంతో ఆయనకు నోటీసులు జారీ చేశామన్నారు. ప్రగతి భవన్‌లో పార్టీ కార్యక్రమాలు జరుగుతున్నాయని, పలువురికి బి ఫారంలు ఇచ్చారనే ఫిర్యాదును ఈసిఐకి రెఫర్ చేసినట్లు తెలిపారు. సిఎం కెసిఆర్‌పై ఎలాంటి కంప్లయింట్ రాలేదన్నారు. ఫిర్యాదులు వస్తే తప్పక చర్యలు తీసుకుంటామని అన్నారు.

# గాజా, పాలస్తీనాపై ఇజ్రాయెల్ తక్షణమే దాడులను ఆపాలి



సభలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ జి.హారగోపాల్ . చిత్రంలో జయరాజ్, యూసఫ్, బాల్‌రాజ్ తదితరులు

- ప్రొఫెసర్ జి.హారగోపాల్

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 31, ప్రభాతవార్త:** గాజా పాలస్తీనాలో ఇజ్రా యెల్ ముప్పెట దాడులను వెంటనే ఆపి ప్రజల మాన ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రొఫెసర్ జి.హర గోపాల్ ఇజ్రాయిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లో జరిగిన ఎఐటియుసి 104 ఆవిర్భావ దినోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఇజ్రాయల్ అమెరికా ప్రోద్భ లం, సహకారంతో జరుపుతున్న దాడులతో గాజాలో ఎక్కడ చూసిన మృతదేహాలు, సామూహిక ఖననా దృశ్యాలు, హృదయ విధారకంగా కనిపిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మూడు వారాలుగా జరుగుతున్న యుద్ధం గాజాను ఉక్కిరి, బిక్కిరి చేసిందని, దీంతో ఆస్తి, ప్రాణ నష్టం పెద్ద ఎత్తున జరిగిందని విచారం వ్యక్తం చేశారు. ఐక్యరాజ్య సమితిలో భారతదేశం ఓటు వేయకుండా ఉండే విధానాన్ని చూస్తుం టే అమెరికా సామ్రాజ్యవాదానికి భారతదేశం తొత్తుగా మారిందన్న అనుమానం వస్తున్నదని ఆరోపించారు. గాజా ప్రజలకు ప్రపంచదేశాలు అన్ని విధాలుగా సహాయం అందించాలని కోరారు. ప్రముఖ గాయకుడు, కవి జయరాజ్ మాట్లా డుతూ కారల్ మార్క్స్ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని కార్మిక వర్గానికి నినదించిన కార్మికులు ఐక్యం అయ్యేలా లేరని విచారం వ్యక్తం చేశారు. కాని పెట్టుబడి దారులు, దోపిడిదారులు, కార్పోరేట్లు ప్రజలను దోచుకోవడానికి ఐక్యంగా ఉన్నారని ఆరో పించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నేతలు ఎండి యూసఫ్, ఎస్.బాల్‌రాజ్, ఎం.నర్సింహా, వి.ఎస్.బోస్, ఏసురత్నం, ప్రేమ్‌పావని, కరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.


**SALE PROCLAMATION - CUM - E-Auction**

**GOVERNMENT OF INDIA, MINISTRY OF FINANCE, DEPARTMENT OF FINANCIAL SERVICES**
**DEBTS RECOVERY TRIBUNAL-2 AT HYDERABAD**
**1st Floor, Triveni Complex, Abids, HYDERABAD-500001. Ph:040-24756467**

RP No.2488/2017 Date: 17.10.2023

**Proclamation Of Sale Under Rules 38, 52(2) of Second schedule to the income tax act, 1961 read with the recovery of debts due to banks and financial institutions act, 1993.**

(CH 1) **Canara Bank (Syndicate Bank),** S.D.Road Branch, Secunderabad. **Certificate Holder**

(CD 1) **Sri Polepalli Surdendranath, S/o. Sri Subba Rao,** Occ: Business, H.No.12-13-201, Flat No.102, Madhuri Apartments, Street No.1, Tarnaka, Secunderabad-17.

(CD 2) **Smt. Polepalli Rajeshwari, W/o. Sri Surendranath,** Occ: Housewife, H.No.12-13-201, Flat No.102, Madhuri Apartments, Street No.1, Tarnaka, Secunderabad-17.

(CD 3) **Shri Polepalli Ravindranath, S/o. Sri Subba Rao,** Occ: Business, H.No.12-13-201, Flat No.102, Madhuri Apartments, Street No.1, Tarnaka, Secunderabad-17. **Certificate Debtors**

Whereas a Recovery Certificate bearing **RP No.2488/2017 dated 14.09.2017** was issued by the **Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal-II, Hyderabad,** under Sec. 19(22) of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993.

Whereas the undersigned initiated recovery proceedings in **RP No.2488 of 2017** for recovery of **Rs.31,21,256/- (Rupees Thirty One Lakhs Twenty One Thousand Two Hundred Fifty Six Only)** with interest, costs, etc. specified in the Recovery Certificate aforesaid and the Second and Third Schedules to the Income tax Act, 1961, from the Certificate Debtors.

And whereas the undersigned has ordered the sale of the mortgaged/ attached property mentioned in the schedule annexed hereto in satisfaction of Recovery Certificate.

And whereas on the **07.12.2023** (the date fixed for sale), there will be due there under a sum of **Rs.31,21,256/- (Rupees Thirty One Lakhs Twenty One Thousand Two Hundred Fifty Six Only)** [Decree Amount] plus interest and cost payable as per Recovery Certificate issued by **Hon'ble Presiding Officer, DRT** (less amount already recovered, if any) from **Sri Polepalli Surdendranath & Others.**

Notice is hereby given that in the absence of any order of postponement, the said property shall be **sold on 07.12.2023** by e-auction and the bidding shall take place through **"Online Electronic Bidding"** through the website **https://www.bankeautionwizard.com** by the Service Provider **"M/s. Antares Systems Limited", Bangalore-560079, Contact Person: Mr. B.M. Sushmitha & Contact No.: 8951944383, Mail id: sushmitha.b@antaressystems.com.**

For more details contact **Ms. H.B. Chandrika (Assistant General Manager), Canara Bank, ARM Branch, Circle Office Building, MCH No.10-3-136 & 10-3-163/A, SD Road, Marredpally, Secunderabad-500026, Mobile No.8919404509, 040-27725259, Mail Id: cb2752@canarabank.com** for query, Inspection of Schedule Property, perusal of copies of the title deeds and latest Encumbrance Certificate to exercise due diligence and satisfy themselves about title of the property under Auction Sale.

**TERMS AND CONDITIONS**

1. The sale will be of the immovable property as mentioned in the schedule.
2. The reserve price below which the properties shall not be sold is **Rs.32,80,000/-**
3. The properties will be put for **auction on 07.12.2023 from 11:00 AM to 11:30 AM**
4. No Officer or other person, having any duty to perform in connection with this sale shall however, either directly or indirectly bid for, acquire or attempt to acquire any interest in the property sold. The sale shall be subject to the conditions prescribed in the Second Schedule to the Income Tax Act, 1961, and the income tax certificate proceedings Rules 1962, the rules made there under.
5. Bidders are advised to go through the website https://www.bankeautionwizard.com for detailed terms and conditions of auction sale, procedure and application form etc... before submitting their Bids for taking part in the e-auction sale proceedings.
6. The particulars specified in the annexed schedule have been stated to the best of the information of the undersigned but the undersigned shall not be answerable for nay error, mis-statement or omission in this proclamation
7. The highest bidder shall be declared to be the purchaser of the property provided always that he is legally qualified to bid and provided further that the amount bid by him is not less than the reserve price. It shall be in the discretion of the undersigned to decline acceptance of the highest bid when the price offered appears so clearly inadequate so as to make it inadvisable to do so.
8. The EMD to the extent of 10% reserve price shall be deposite by the bidder by 04.12.2023 either by **RTGS/ NEFT/ Funds Transfer to credit of Account No.209272434, Name of the Account: Canara bank and IFSC Code: CNRB0002752 or by Demand Draft/ Pay Order in favour of "Registrar, DRT-2, Hyderabad".**
9. The successful bidder shall have to pay 25% of the purchase consideration after adjustment of 10% EMD on being knocked down by next day i.e. by 3.00 PM in the said account as per details mentioned in Para 8 above. If the next day is Holiday or Sunday, then on next working day. Balance 75% of the purchase consideration is to be remitted within 15 days from the date of auction.
10. In addition to the above, the purchaser shall also deposit poundage fee with Registrar, DRT-2 Hyderabad @ 2% up to Rs.1000/- and @ 1% of the excess of the said amount of Rs.1000/- through DD in favour of **"Registrar DRT-2 Hyderabad".**
11. In case of default of payment within the prescribed period, the deposit, after defraying the expenses of the sale, may, if the undersigned thinks fit, shall be forfeited to the Government and the defaulting purchaser shall forfeit all claims to the property or to any part of the sum for which if may subsequently be sold. The property shall be resold, after the issue of fresh proclamation of sale.
12. Purchaser bidding for the property shall ensure to abide by the prevailing applicable laws. The property is being sold on **"As is where is"** and **"As is what is"** condition. The bidders should make their own enquiries regarding ownership, encumbrances, charges or statutory dues such as taxes etc. with respect to the property. It shall be deemed that the bidders have done their own due diligence before submitting the bids.
13. The property is being sold on "As is where is & As is what is basis".
14. The undersigned reserves the right to accept or reject any or all bids if found unreasonable or postpone the auction at any time without assigning any reason.

**DESCRIPTION OF IMMOVABLE PROPERTIES PUT FOR SALE**

All that Ground Floor in respect of House constructed on bearing Plot No.5 in Survey No.126 and 121/A admeasuring undivided share of land 70 sq.yards out of 155 sq.yds with a plinth area 1000 sft situated at Thokatta Village, Secunderabad Cantonment and **Bounded on: North:** Neighbours Land, **South:** 30' wide Road, **East:** Plot No.4, **West:** Neighbhours Land.

**DETAILS OF AUCTION**

| Date of Auction | Last of Bid Submission | Time of Auction | Reserve Price | 10% EMD Amout | Bid Increment Amount |
|---|---|---|---|---|---|
| 07.12.2023 | 04.12.2023 | 11:00 AM to 11:30 AM | Rs.32,80,000/- | Rs.3,28,000/- | Rs.50,000/- |

**Given under my hand & seal of this Tribunal at on this 17th day of October 2023.**

**Sd/- (Prasant Kankrania) Recovery Officer**
**Debt Recovery Tribunal-2, Hyderabad-500001.**


కార్పొరేట్ కాలేజీలో అధిక మార్కుల ఒత్తిడి!

## ఉరేసుకొని ఇంటర్ విద్యార్థి బలవన్మరణం

సూసైడ్‌నోట్ రాసి ఆత్మహత్య!

**హైదరాబాద్ (సరూర్‌నగర్), అక్టోబరు 31, ప్రభాతవార్త:** కార్పొరేట్ కాలేజీలో అధిక మార్కుల ఒత్తిడి ఓ ఇంటర్ విద్యార్థి ఉసురు తీసింది. మార్కులు బాగా తెచ్చుకోవాలని ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, లెక్చరర్లు చేసిన ఒత్తిడిని భరించలేని విద్యార్థి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని తనువు చాలించాడు. తన ఆత్మహత్యకు గల కారణాలు, బాధ్యు లైన వారి గురించి సూసైడ్ నోట్ రాసి మరీ సదరు విద్యార్థి ప్రాణాలు తీసుకు న్నాడు. ఈ సంఘ టన హైదరా బాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరి గింది. వివరాల్లోకి వెళ్తే.. మీర్‌పేట్ కా ర్పొరేషన్‌లోని గౌతం నగర్‌లో నివాసం ఉంటున్న పాల వ్యాపారి మంచన ఆనంద్ పెద్ద కుమారుడైన మంచన వైభవ్ (16) చైతన్యపురిలోని నారాయణ జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అయితే మంగళవారం ఉదయం బెడ్ రూంలో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొన్న స్థితిలో ఉన్న వైభవ్‌ను గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన జిల్లెలగూడ సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే వైభవ్ మృతి చెందినట్లు నిర్ధారించారు. అయితే వైభవ్ మృతికి అధిక మార్కుల వత్తిడే కారణమని అతను రాసిన సూసైడ్ నోట్ ద్వారా వెలుగులోకి వచ్చింది.



మంచన వైభవ్ (ఫైల్)

తనపై లెక్చరర్లు, వైస్ ప్రిన్సిపాల్, ప్రిన్సిపాల్ అధిక మార్కులు సాధించాలని ఒత్తిడి చేశారనీ.. క్షమించండి అంటూ నోట్‌లో రాసి ఉంది. ఈ నేపథ్యంలో వైభవ్ మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నాయకులు, మృతుడి బంధువులు, స్థానిక కాలనీవాసులు మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి ఆందోళన చేశారు. అయితే చట్టపరంగా కేసును నమోదు చేసి విచారణ జరుపుతామని పోలీసులు వారికి హామీనివ్వడంతో ఆందోళన విరమించారు. వైభవ్ ఆత్మహత్య నేపథ్యంలో చైతన్యపురి నారాయణ కాలేజీ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌పై 306 సెక్షన్ కింద కేసును నమోదు చేసినట్లు ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్ వెల్లడించారు.


BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-11-23) ఆదిలాబాద్ ద్వారకా నగర్ I; PV97GOL5361967, 5405277, 5487076. ఆర్మూర్ జిఐ; PB56GOL5324041, 5357612, 5358930, 5360521, 5496473, 5568006. బాన్సువాడ కామరెడ్డీ జీఎల్; P55MGOL5438704, 5438156. భద్రాచలం ఆర్‌టీసీ బస్ స్టాండ్; PX73GOL5457262, 5464205, 5465174, 5474136. భోధన్ నాందేడ్ మైన్ రోడ్ జీఎల్; P90HGOL5315579, 5348381, 5357419, 5456596, 5452719, 5466136, 5477625, 5556218, 5566732. భోంగీర్ హైదరాబాద్ రోడ్ జీఎల్; P93HGOL5336385, 5386836, 5398543, 5525320, 5546155. భూపాలపల్లి జయశంకర్ స్టాచ్యూ జీఎల్; PZ34GOL5396841, 5434191, 5484776, 5516242, 5548927. (15-11-23) గద్వాల్ రాజీవ్ మార్గ్ జీఎల్; P4J7GOL5326368, 5375191, 5396149, 5456446, 5458496, 5483801, 5502035, 5502887, 5567366. గజ్వేల్ పీడ్బేడ్ జీఎల్; P99CGOL5333212, 5351221, 5357185, 5419752, 5485287. గోదావరిఖని కళ్యాణ్ నగర్ జీఎల్; P6W4GOL5406086, 5406265, 5418785, 5429177, 5485526, 5484019, 5488553. హాలియా; P96UGOL5318340, 5317343, 5357561, 5379810, 5397572, 5442590, 5484167, 5538174. హుస్నాబాద్ అక్కన్నపేట్ చౌరాస్తా జీఎల్; P59MGOL5438055, 5455320, 5457341, 5536240. ఇబ్రాహింపట్నం; P19WGOL5358700, 5379819, 5401102. జగిత్యాల ధర్మపురి రోడ్ జీఎల్; PU61GOL5396497, 5518519, 5536204, 5539786. జనగాం బాలాజీ నగర్ జీఎల్; PZ29GOL5459488. కాగజ్‌నగర్ పటేల్ రోడ్ జీఎల్; P71MGOL5409324, 5434416, 5529829, 5538756, 5538057, 5549199, 5548413, 5560219. (16-11-23) కామారెడ్డి జీఎల్; P86QGOL5357441, 5373821, 5382795, 5416617, 5428722, 5425551, 5426381, 5435391, 5477107, 5483922, 5484100, 5484551, 5495987, 5502529, 5504145, 5517164, 5526305, 5527367, 5529285, 5536282, 5540809, 5538390, 5558881. కరీంనగర్ జీపీసీ టవర్స్ జీఎల్; P565GOL5352234, 5434837, 5464341, 5476729, 5564637. ఖమ్మం జీఐ; PB54GOL5326024, 5327370, 5397795, 5437834, 5437289, 5486764, 5515895, 5528822, 5567690. ఖమ్మం జమ్మిబండ రోడ్ జీఎల్; P546GOL5378739, 5400306, 5400409, 5396578, 5453109, 5486032, 5484000, 5504766. కోరుట్ల; PV44GOL5317223, 5401344, 5425950, 5504738. కొత్తగూడెం మధుర బస్తి జీఎల్; P7B6GOL5395985, 5396724, 5504416, 5565869. (17-11-23) మంచిర్యాల; P544GOL5367887, 5374793, 5390029. మణుగూరు అశోక్ నగర్ జీఎల్; P21QGOL5356814, 5516126, 5526490. మెదక్ టీఐ బ్రాహ్మణ్ స్ట్రీట్ జీఎల్; P92HGOL5343420, 5428723, 5444044. మిర్యాలగూడ; P7B7GOL5360082, 5375795, 5443503, 5455892, 5493059, 5558847, 5565994. నాగర్‌కర్నూల్; P21DGOL5390955, 5444033, 5527586, 5540551. నల్గొండ; P558GOL5318035, 5387566, 5396830, 5452802, 5529387. నర్సంపేట జయ శ్రీ థియేటర్ జీఎల్; P23DGOL5487031, 5525086. నిర్మల్ గంగా కాంప్లెక్ జీఎల్; PU60GOL5316677, 5334702, 5359550, 5389003, 5395190, 5478029, 5473806, 5503243, 5515485, 5536737. నిజామాబాద్ జీఎల్; PB94GOL5465699, 5566663. నిజామాబాద్ వినాయక్ నగర్ జీఎల్; P561GOL5333044, 5398021, 5445691, 5452943, 5452878, 5474448, 5540333, 5566978. (18-11-23) పెద్దపల్లె సుభాష్ నగర్ కామన్ రోడ్ జీఎల్; PZ33GOL5399652, 5408814, 5535664, 5536692. సదాశివపేట్ రాచయ్య నగర్ జీఎల్; P91HGOL5348055, 5347944, 5359986, 5388903, 5443293, 5484548. సహద్‌నగర్ వెంకటేశ్వర కాలోనీ జీఎల్; P22DGOL5438064. సంగారెడ్డి; P4D3GOL5358651, 5386649, 5456668, 5478163, 5478268. సతుపల్లి సూపర్‌మార్కెట్ జీఎల్; P94HGOL5408973, 5484171, 5502793, 5502645, 5529538, 5569211. శంషాబాద్; PY30GOL5456601. సిద్దిపేట్ మెదక్ రోడ్ జీఎల్; PU57GOL5374452, 5387453, 5547989, 5565991. (20-11-23): చౌటుప్పల్ మార్కెట్ ఏరియా జీఎల్; P56MGOL5477470. వనపర్తి రాజీవ్ చౌక్ జీఎల్; PU55GOL5386336, 5424609, 5545900, 5565385, 5564897. వరంగల్ జీఎల్; P04IGOL5559395. వరంగల్ జీఎల్ రెండు; PB55GOL5347950, 5464067. వరంగల్ కేయూ క్రాస్‌రోడ్ జీఎల్; P592GOL5315128, 5443137, 5453179, 5465149, 5503473, 5518418, 5525864, 5556687. యెల్లందు మైన్ రోడ్ జీఎల్; P20QGOL5341807, 5389067, 5397224, 5415860, 5438921, 5526434, 5540616, 5567032.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

ప్రముఖ రాజకీయ పక్షాలు ఫలితాలకుగాక, విధానాలకు ప్రాధాన్యమిస్తాయి.

-డి.టోక్విల్లి

# ఆయువు తీస్తున్న వాయువు!


కాలుష్య నివారణకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణ యోగ్యంకాని విధానాలతో ప్రయోగాలుచేస్తూ సమస్యను రోజురోజుకు జటిలం చేస్తున్నాయి.ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలు రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధులబారినపడి మంచానికే పరిమితమై అనుభవం బాధపడుతున్నారు. కాలుష్యమేఘాలు అంతకంతకు కమ్ముకోవడం ఆందోళన కలిగించే అంశం. నగరాల పరిస్థితి రోజురోజుకు దారుణంగా తయారవుతున్నాయి. వాయుకాలుష్యంతో పాటు, నీటికాలుష్యం నగర ప్రజల జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మరోపక్క రోజు రోజుకూ గ్రామాల నుండి నగరాలకు వలస వచ్చేవారి సంఖ్య ఎక్కువ కావడంతో సమస్య మరింత జటిలంగా మారుతున్నది. మురికివాడల నిర్మూలనకు పాలకులు ఎంతగా ప్రయత్నాలు చేస్తున్నా మరోపక్క ఎక్కడిక్కడ ప్రణాళిక,పద్ధతి లేకుండా కొత్తకొత్తవి పుట్టుకొస్తున్నాయి. ఈ కారణంగానే నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారి పోతున్నది. ముఖ్యంగా వాయుకాలుష్యం చలికాలంలో విజృంభిస్తుందనే చెప్పొచ్చు. దీపావళి సందర్భంగా కాలుస్తున్న టపాకాయలు, ఇతర పేలుళ్లు వాయుకాలుష్యానికి తోడై నగర ప్రజల జీవనాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రధానంగా దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. ఈసారి కూడా గత వారం నుండి పరిస్థితి అదుపు తప్పుతున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ యేడాదిలో ప్రతియేడాది చలికాలంలో ఢిల్లీ నగరంతోపాటు పరిసర శివారు ప్రాంతాలన్నీ కాలుష్య ముప్పులో మునిగితేలుతున్నాయి. ముఖ్యంగా పరిశ్రమల నుండి వెలువడుతున్న వాయువులతోపాటు పంట వ్యర్థాలను కూడా దగ్ధం చేయడంతో పొగ దట్టంగా వ్యాపించడంతో సమస్య జటిలమవుతున్నది. ఢిల్లీ ఒక్కటే కాదు కోల్‌కతా, ముంబాయి, చెన్నై, బెంగళూరు తదితర పట్టణాల్లో వాయునాణ్యత యేడాది యేడాదికి క్షీణిస్తుండడంతో పర్యావరణ శాస్త్రవేత్తలుకూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ఢిల్లీకి సమీపంలో ఉన్న ఉత్తరప్రదేశ్, హర్యానా,పంజాబ్, రాజస్థాన్, తదితర రాష్ట్రాల్లోకి రోగాలతో కమ్ముకుంటున్నది. ప్రపంచవాయునాణ్యత ప్రకారం కూడా వాయు కాలుష్యం అధికంగా ఉండే వందనగరాల్లో అరవైమూడు నగరాలు భారతదేశం చెందినవేనని స్పష్టమైంది. నగరాలు, పట్టణాలు వాయుకాలుష్య కేంద్రాలుగా మారి రకరకాల వ్యాధులను విస్తరింపచేస్తున్నాయి. ముఖ్యంగా ఊపిరితిత్తుల వ్యాధులు, మధుమేహం, గుండెపోటుతోపాటు కేన్సర్ లాంటి వ్యాధులు కూడా పెచ్చరిల్లుతున్నట్లు అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల జరిపిన ఒక సర్వేలో వాయుకాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు తూట్లుపొడుస్తుందన్న విషయం వెలుగుచూసింది.భారత్‌లో కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం తీవ్రంగా ఉంటే మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలోఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయుకాలుష్యంతోపాటు నిర్మాణ రంగంవల్ల పీల్చే గాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది.వాహన కాలుష్యం అదుపుతప్పిపోతున్నది. ఇక పారిశ్రామిక వ్యర్థాలు కూడా పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. ఒకనాడు తాగునీరు అందించిన అనేక నీటివనరులు ఇప్పుడు పూర్తిస్థాయి కాలుష్య కాసారాలుగా మారి దుర్వాసనలు వెదజల్లుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇక వాహన కాలుష్యం గురించి చెప్పక్కర్లేదు. వాహన కాలుష్యాన్ని నివారించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. వాహన కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఎన్ని చట్టాలుచేసినా, మరెన్ని సవరణలు చేసినా, ఎంత మంది అధికారులను నియమించినా లక్ష్యానికి చేరువకాలేకపోతున్నది. చట్టాలన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. మొత్తం మీద వాతావరణంలో కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్, దుమ్ముధూళి పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా పెరుగుతున్న లక్షలాది వాహనాలకు అనుగుణంగా ఈ కాలుష్యం కూడా అదుపు తప్పిపోతున్నది. గతంలో ఒక విదేశీ విశ్వవిద్యాలయంలోని పర్యావరణ పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో 132 దేశాల కంటే భారత్ అట్టడుగునున్నట్లు వెలుగు చూసింది.భారత్‌లో వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయి కన్నా నాలుగైదు రెట్లు అధికంగా ఉండి శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్ దాకా అనేక వ్యాధులకు కారణాలవుతున్నాయని వెల్లడించారు. ప్రత్యేకించి భావిభారతం బాలబాలికల బతుకుదీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు కూడా వెల్లడయింది. ఐదేళ్లలోపు బాలబాలికల్లో దాదాపు పద్నాలుగు శాతం శాశ్వత సంబంధిత వ్యాధులతో చికిత్స పొందుతూ ఆస్పత్రుల్లోనే కన్నుమూస్తున్న విషయంఆందోళన కలిగిస్తున్నది. వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బుకు మూలమవుతుందన్న విషయంకూడా పరిశోధనల్లో వెలుగుచూసింది. ప్రజల ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్న ఈకాలుష్య భూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అమెరికా, చైనా లాంటి దేశాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి నియంత్రించే మార్గంలో అడుగులు వేస్తున్నాయి. ముఖ్యంగా బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణాన్ని నిలిపివేశారు. ఇప్పటికైనా మన పాలకులు కళ్లుతెరవాలి. సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలను ప్రకటించి అమలు చేయాలి.అన్నింటికంటే ముఖ్యంగా ఈ పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు త్రికరణశుద్ధిగా కృషి జరగాలి.

రాజకీయం అనేది గొప్పకళ. పేదల నుండి ఓట్లు, సంపన్నుల నుండి నోట్లు తీసుకొని, ఒకరి నుంచి మరొకరిని రక్షిస్తామని చెప్పడమే రాజకీయం.



ఆస్కార్ అమెరింగల్

సమానుడితో పోరాడడం సందేహాస్పదమైనది, ఉన్నతునితో పోరాడడం పిచ్చితనం లాంటిది అయితే, అధమునితో పోరాడడం నీచమైనది.



సెనెకా

# ప్రజావాక్కు



## అధికారుల చేతివాటం

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అర్హులైన పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు కొన్ని చోట్ల నిజమైన లబ్ధిదారులకు అందడం లేదు. గృహలక్ష్మి, కల్యాణలక్ష్మి, దళితబంధు వంటి పథకాల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకునే విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడుతున్నారు. అలాగే పదవిలో ఉన్న కొంతమంది నాయకులు వీటిని మంజూరు చేయడానికి ప్రజల నుంచి డబ్బులను వసూలు చేస్తున్నారు. వీరికి ఎంతో కొంత నగదును ముట్టచెప్పనిదే పనులు జరగడం లేదు. కావునాఎసిబి అధికారులు వారి ఫోన్‌నెంబర్లను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోఏర్పాటుచేయాలి. అదేవిధంగా ప్రతిమండలంలో ఒక అవినీతి నిరోధక శాఖ ఆఫీసును ఏర్పాటు చేయాలి. ఎన్నికల్లో పోటీ చేసే వారు ప్రజలను ప్రలోభ పెట్టడానికి ప్రయత్నించే వారిపై ఫిర్యాదు చేయడానికి'సి విజిల్' యాప్‌ను ఎన్నికల సంఘం అందుబాటులోకి తెచ్చింది.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## ప్రచార హోరు

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలప్రచారాలు జోరు అందుకుంటున్నాయి.ప్రతి గ్రామంలో పండగ వాతావరణం వలె తమ తమ మేనిఫెస్టోలతో,గతంలో చేసిన అభివృద్ధిపనులు చెప్పుకుంటూ ప్రచారాలు జోరుఅందుకుంటున్నాయి. ఉదయం, సాయంత్రం ఎక్కువగా ప్రచారాలు చేయడం జరుగుతుంది. మధ్యాహ్నం, ఫోన్లలో పలకరింపులు జరుగుతున్నాయి. ఇంటింటి ప్రచారంతో వివిధకరపత్రాలతో గడపగడపప్రచారాలు సాగుతున్నాయి. అభ్యర్థులను కొన్నిపార్టీలు ముందుగా ప్రకటించడంతో ప్రచారంలో కూడా వారు ముందు వరుసలో ఉన్నారు. మరికొన్ని పార్టీలు ఇప్పుడిప్పుడే అభ్యర్థులను ప్రకటిస్తున్నాయి. సరిగ్గా ఒక నెల కూడా సమయంలేదు. ప్రతి ఒక్కరూ విజయం మాదే అని ప్రచారంలో జనబలం చూపించుకుంటున్నారు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

## భూ కబ్జాలు

ప్రభుత్వం పేదలకు పంచిన కాలనీలలోని ఇండ్ల స్థలాలు కొంత మంది పక్కింటివారు భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. అక్రమ కట్టడాలుమరుగుదొడ్లు,స్నానపు గదులు నిర్మిస్తున్నారు. అక్రమ కట్టడాలపై భూ అక్రమణాలపై ఇంటి స్థలాల భూమిని కోల్పోయిన సంబంధిత బాధితులు రెవెన్యూ అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడం లేదు.కావున సమస్యలను పరిష్కరించాలి.

-రాపాక రవీందర్, జనగాం

## అర్హత ఉన్నవారికి ఉద్యోగాలివ్వాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిఎస్సీ 98అర్హత సాధించిన వారందరికీ ఉద్యోగాలివ్వాలని కోరుతూ పలువురు అభ్యర్థులు అనేకసార్లు ప్రభుత్వానికి వినతులు అందచేశారు. ఎన్నిసార్లు వినతులిచ్చినా ప్రయోజనంలేకపోయింది.గతంలో డిఎస్సీ 98లో అర్హత సాధించినవారికి 4,072 మందికి మినిమమ్ టైమ్ స్కేల్ ఉద్యోగాలు ఇచ్చారు. అయితే డిఎస్సీ 98లో అర్హత కలిగిన వారు మరో 2,363 మంది ఉన్నారు. గతంలో రిజర్వేషన్ల పాటించకుండా మెరిట్ ప్రాతిపదికన అధిక శాతం ఒసి అభ్యర్థులకు మాత్రమే కేటాయించారు.దీనివల్ల ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీ అభ్యర్థులకు అన్యాయం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం డిఎస్సీ 98లో అర్హత సాధించిన వారందరికీ ఉద్యోగాలు ఇవ్వాలి. ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనారిటీ అభ్యర్థులందరికీ న్యాయం చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## ఘోర తప్పిదం

విజయనగరం జిల్లాలో ఆదివారం రాత్రి జరిగిన ఘోర రైలు ప్రమాదంలోపదిహేనుమంది మృత్యువాతపడి,మరో32 మంది గాయపడడం అత్యంత దిగ్భ్రాంతికరం. అంతేకాదు రెండు రైళ్లు బయలుదేరిన కొద్దినిమిషాల వ్యవధిలో రెండు రైళ్లు ఢీకొనడం తోఓ పెను ప్రమాదానికి కారణభూతమైనది. ఏదిఏమైనా సాంకేతికంగా మన భారతదేశం రోజురోజుకు ఎంతో అభివృద్ధి పథంలో శరవేగంగా దూసుకుపోతున్నప్పటికీ రైళ్లలో ప్రయాణించే ప్రయాణికుల, ప్యాసింజర్ల రక్షణ కోసమని కేంద్ర, ఆయా రాష్ట్ర రైల్వేశాఖ వారు ఎన్నో అధునాతన సంస్కరణలు సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ గట్టి భద్రతాచర్యలు యుద్ధప్రాతిపదికన తీసుకుంటున్నప్పటికీ వ్యవస్థలో ఉన్నలోపాల మూలానఅవి బూడిదలో పోసిన పన్నీరు గానే మిగిలిపోతున్నాయి.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## శ్రుతిమించుతున్న భాష

మారుతున్న జనరేషన్‌కు అనుగుణంగా శతాబ్దాల కాలం నాటి కథలకు,కొత్త రంగులుపూసి సహజత్వం కోల్పోయిన సాహిత్యంతో పాటలు, పదాలు అల్లడం వల్ల ప్రస్తుతం యూత్‌ను బాగానే ఆకట్టుకొని, వారి జేబులు ఖాళీ చేస్తున్నాయి. సినిమా, టీవి, మాధ్యమాలు,అందరూ ఆనందించేలా ట్రెండ్ మార్చుకొన్న కొత్త ఆవిష్కరణలను ఆహ్వానించాల్సిందే. కానీ కామెడీ కోసం లేదా విలనిజం కోసం విశృంఖలతకు అవకాశమివ్వకుండా సామాజిక బాధ్యత పాటించాల్సిన అవసరం సినిమారంగానికి ఉంది. ఇటీవల ఒటిటి ప్లాట్‌ఫామ్‌పైన భాష శృతి మించుతోంది. భాషను, భావాన్ని అర్థంకాని కలగాపులగం చేసి డబుల్ మీనింగ్‌లతో కథ నడపాలనుకోవడం హర్షణీయం కాదు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజాస్వామ్యంలో ఎనలేని ఓటు విలువ

**ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా సమర్థులైన అభ్యర్థులకు ఓటువేసి ఎన్నుకుంటానని ప్రతిజ్ఞ చేయాలి. అప్పుడే ప్రజాస్వామ్యవ్యవస్థ బలోపేతం అవుతుంది. భారత రాజ్యాంగ పిత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు భారతదేశం చారిత్రకంగా వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీలు, తాడితులు, పీడిత వర్గాలు రాజకీయంగా అభివృద్ధి చెందడానికి ఓటు హక్కు ముఖ్యమైన మార్గంఅని పేర్కొన్నారు. ప్రతిఓటరు ఓటు విలువ తెలుసుకొని ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం ప్రజల సామాజిక బాధ్యత.**

నేదునూరి కనకయ్య

భారతదేశం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందిన తర్వాత జాతీయ నాయకులు దేశ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజాస్వామ్య వ్యవస్థను ఎంపిక చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు పునాది. ఓటు హక్కు 'ఓటు విలువ' ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన చైతన్యం కలిగించి ఓటర్లతో సదస్సులు, కళాశాల విద్యార్థులు యువతతో ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ యేడాది బలమైన ప్రజాస్వామ్యం కోసం ఎన్నికల అక్షరాస్యత అనే నినాదంతో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఎన్నికల కమిషన్ నిర్వహించింది. భారత రాజ్యాంగంలో 326 ఆర్టికల్ ప్రకారం 18 సంవత్సరాలు నిండిన జాతీయ పౌరులకు వయోజన ఓటు హక్కు కల్పించబడింది.కుల, మత, లింగ, ప్రాంత, ధనిక, పేద వివక్ష అక్షరాస్యులకు నిరక్షరాస్యులకు సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించి ప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టింది. అభివృద్ధి చెందిన దేశాల కంటె ముందే మనదేశంలో వయోజన ఓటింగ్ హక్కు కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది. ఓటు హక్కు అందరికీ వజ్రాయుధం అయింది. ప్రభుత్వాల ఏర్పాటులో ఓటర్లు క్రియాశీలక పాత్ర పోషిస్తారు. ఓటు సామాన్యుని గొంతుకైంది. ఓటు ద్వారా ప్రజాప్రతినిధులను ప్రశ్నించే హక్కు ఓటర్లకు సంక్రమించింది. ఓటుహక్కు ద్వారా ఓటరు స్వేచ్ఛగా ఓటు వేసే హక్కు కలిగి ఉన్నాడు. తమకు నచ్చిన ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అధికారం ఉంటుంది. ప్రజాస్వామ్యంలో ప్రజల చేతిలో సార్వభౌమాధికారం ఉంటుంది. ఓటు హక్కు ద్వారా ఐదు ఏళ్లకు ఒకసారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తమ సార్వభౌమాధికారాన్ని వినియోగిస్తారు. అమెరికా మాజీ అధ్యక్షులు అబ్రహాం లింకన్ అభిప్రాయం ప్రకారం 'ప్రజల చేత, ప్రజల కొరకు నిర్వహించబడే ప్రజల ప్రభుత్వం' ప్రజాస్వామ్యం అని నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ప్రజాస్వామ్య మనుగడకు ఓటే పునాది. ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తితో పనిచేస్తూ ఓటర్ల నమోదు, జాబితా తయారు, దేశంలో చట్టసభల స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తుంది. ఎన్నికల్లో ఓటర్లు అందరూ విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. దేశంలో చాలా మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడం లేదు. 1952లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో 45 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించారు. 2019 నాటికి 17వ లోక్‌సభ ఎన్నికల్లో 67 శాతం మంది ఓటు వేశారు. మొత్తం ఓటర్లలో 90శాతం ఓటింగ్ జరిగితే దేశం అభివృద్ధి పథంలో పురోగమిస్తుందన్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్య ఓటర్లకు కనువిప్పు కావాలి. యువత దేశ భవిత. దేశ రాజకీయాల్లో యువత క్రియాశీలకంగా పాల్గొనాలి.



యువత రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఓటు వేయడంపై ఆసక్తి చూపడంలేదు. సాధారణ ఎన్నికల్లో యువత ఓటింగ్ శాతం గ్రామీణ ప్రాంతాలకంటె పట్టణ ప్రాంతాలలో తక్కువ ఉంటుంది. పట్టణ ప్రాంతాలలో చదువుతున్న వారు ఓటింగ్‌పై ఆసక్తి చూపడం లేదు. ఓటింగ్ రోజును సెలవు దినంగా పాటిస్తూ విహార యాత్రలకు వెళ్లుతున్నారు. ప్రజాస్వామ్యానికి ఓటు ఆయుధం. ఓటరు నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. కానీ రాజకీయ పార్టీలు ఓటును అంగడి సరుకుగా మార్చాయి. డబ్బు, మద్యం వివిధ ప్రలోభాలకు ఓటును అమ్ముకునే నోటుకు ఓటు సంస్కృతి పెరిగి ప్రజాస్వామ్యానికి చేటుగా పరిణమించింది. రాజకీయ పార్టీలు ఓటర్లకు డబ్బులు ఎరగా చూపి ఓటు వేయించుకుంటున్నారు. రాజకీయ పార్టీలు హామీల హోరులో హస్రసుపాట పాడుతూ ఓటర్లను హైరానాకు గురిచేస్తూ ఓటు బ్యాంకుగా వాడుకొని ఎన్నికల్లో గెలిచి అధికార దాహంతో రాజకీయాలను వాణిజ్యపరంగా చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన దాని కంటే ఎన్నికల వ్యయం చేస్తున్న రాజకీయపార్టీల మీద నియంత్రణ లేదు. ఈ పరిస్థితులు ప్రజాస్వామ్యవ్యవస్థ స్ఫూర్తికి విఘాతంగా పరిణమించాయి. ఓటును అమ్ముకోవడం ద్వారా ప్రజలు ప్రజాప్రతినిధులను ప్రశ్నించే హక్కును కోల్పోతున్నారు. ప్రజాసంక్షేమం కుంటుపడుతుంది. దేశ భవిష్యత్తు నాయకుల చేతుల్లో ఉంటుంది. ఆ నాయకుల తలరాత మార్చేది ఓటు. 'కాళోజీ అన్నట్లు 'అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు ఏ పాటివాడో చూడాలి' ప్రజలకు ఇప్పటివరకు ఏమి చేశాడో గమనించి నేరచరిత లేని నిజాయితీ పరులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకొని అవినీతి రహిత, నేరరహిత రాజకీయ వ్యవస్థకు ఓటర్లు ఉద్యమించాలి. దేశ భవిష్యత్తు అభివృద్ధి ప్రభుత్వాల మార్పుకు ఓటు వజ్రాయుధం లాంటిది. ప్రభుత్వం నిర్బంధ ఓటింగ్ విధానాన్ని అమలు చేయాలి. ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల ప్రచారంలో చూపిస్తున్న శ్రద్ధ కంటే ఎక్కువగా ఓటింగ్ హక్కు వినియోగం, ఇవిఎంల ఉపయోగం, ఎన్నికల విధానం, ఎన్నికల అక్షరాస్యత మీద దృష్టి పెట్టాలి. దొంగ ఓటర్ల గుర్తింపు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలి. ఎన్నికల అక్షరాస్యత పరివ్యాప్తికి శిక్షణా తరగతులు నిర్వహించాలి. ఓటింగ్‌శాతం పెంచడానికి కృషి చేయాలి. ప్రభుత్వం నిర్బంధ ఓటు హక్కును కల్పించాలి. ప్రభుత్వం ఎన్నికల కమిషన్ పౌర సమాజం యువత, మహిళా సంఘాలు,స్వచ్ఛంద, సామాజిక సేవా సంస్థలు ఓటు హక్కు వినియోగంపై అవగాహన చైతన్యం కలిగించాలి. కళాశాలల్లో ఓటు హక్కు వినియోగం మీద సాంస్కృతిక కళాబృందాల ప్రదర్శనల ద్వారా ఓటర్లను చైతన్యపరచాలి. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా సమర్థులైన అభ్యర్థులకు ఓటువేసి ఎన్నుకుంటానని ప్రతిజ్ఞ చేయాలి. అప్పుడే ప్రజాస్వామ్యవ్యవస్థ బలోపేతం అవుతుంది. భారత రాజ్యాంగ పిత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు భారతదేశం చారిత్రకంగా వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీలు, తాడితులు, పీడిత వర్గాలు రాజకీయంగా అభివృద్ధి చెందడానికి ఓటు హక్కు ముఖ్యమైన మార్గంఅని పేర్కొన్నారు. ప్రతిఓటరు ఓటు విలువ తెలుసుకొని ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం ప్రజల సామాజిక బాధ్యత. ●

# అమెరికా, చైనా మధ్య సయోధ్య కుదిరేనా?

కనుమ ఎల్లారెడ్డి

చైనా అధ్యక్షుడు ఎట్టకేలకు అమెరికాతో సయోధ్య పెంచుకోవాలని చూస్తున్నాడు. అగ్రరాజ్యంతో విబేధాలు సరికాదని ఆలస్యంగా గుర్తించినా, ప్రస్తుతానికి చైనాకు అమెరికా సాయం ఎంతో అవసరం. అబేధ్యమైన రక్షణ వ్యవస్థ, సాంకేతిక నైపుణ్యం అమెరికా సొత్తు.అమెరికాలో అత్యున్నత విద్యను అభ్యసిస్తూ పలు ఉద్యోగాలలో ఉన్నవారిలో భారతీయులు తర్వాత చైనా వాళ్లదే పైచేయి.రెండు దేశాలు పరస్పరం సహకరించుకోవాలని, అందుకు చైనా సిద్ధంగా ఉందని జిన్‌పింగ్ భావంగా కనిపిస్తోంది. దేశాల పురోగతి, అభివృద్ధికి మేము ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటామని చెప్పారు. ఒక అగ్రదేశంతో స్నేహాన్ని, సయోధ్యను కోరుకుంటున్నామని జిన్‌పింగ్ ప్రకటించడం పలువురిని ఆశ్చర్యపరచింది. నిన్న,మొన్నటి వరకు అమెరికాపై అవాకులు, చెవాకులు పేలుతూ అగ్రరాజ్య నిరోధానికి ఉత్తర కొరియాతో చేతులు కలపడం తెలిసిందే. గౌరవంతో కూడుకున్న ప్రయోజనాలు, శాంతితో కలసి నడవడం, మనుగడ సాధించడం రెండింటికి ప్రయోజనం కలిగేలా సహకరించుకోవాలని చైనా సానుకూల దృక్పథం చూపిస్తోంది. జిన్‌పింగ్ హఠాత్తుగా అమెరికాతో సయోధ్య అని ప్రకటించడం శుభపరిణామమే.అయితే చైనా ఎంతవరకు అగ్రదేశంతో కలిసి ఉండగలదన్నది ప్రశ్న. ఇదంతా అమెరికా గమనిస్తూనే ఉంది. నవంబర్ మాసంలో అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో ఆసియా, పసిఫిక్ ఆర్థిక సహకార సదస్సు ఉండటం, ఆ సదస్సుల్లో అమెరికా,చైనా విదేశాంగ మంత్రులు కలవడం శుభసూచకం. ఇందు నిమిత్తం చైనా విదేశాంగ మంత్రి అమెరికాకు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికా అండలేకపోతే కష్టమనే మిషతో జిన్‌పింగ్ తెలుసుకున్నారు. రష్యాతో, ఉక్రెయిన్ ధీటుగా పోరాడుతుండటంతో అమెరికా, ఉక్రెయిన్‌కు చేస్తున్న సాయం యుద్ధం తీవ్రరూపం దాల్చడం, ఉక్రెయిన్ ధీటుగా పోరాడుతుండడం చైనా గ్రహించింది. అందుకే అపెక్ సదస్సుకు వెళ్లాలని నిర్ణయించింది. ఈ సదస్సుకు సభ్య దేశాలన్నీ హాజరుకావచ్చు. ఇక్కడ చైనా ఉద్దేశం ఏమిటంటే ఆసియా, పసిఫిక్ దేశాలతో సత్సంబంధాలు నెలకొల్పటమే. ప్రపంచంలో అన్ని దేశాలతో మేము సఖ్యతగా ఉన్నామని తెలియపరుచుకొనుటయే కావచ్చు. కాకపోతే నిన్నా, మొన్నటివరకు అమెరికాపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న చైనా, మాటమార్చి అగ్రదేశంతో సహకారం ఆశించడం, ఇరువురు కలిసి పనిచేస్తామని చెప్పడం ఉత్తరకొరియాకు సంకటంగా ఉండొచ్చు. అదేరీతిలో దక్షిణ కొరియా ఎట్టి పరిస్థితుల్లోనూ చైనా స్నేహాన్నికాని, సహాయం కాని కోరదు. ఎందుకంటే అమెరికా అన్ని విషయాలతో దక్షిణ కొరియాకు అండగా ఉంది. అమెరికాతో సయోధ్య అనటం చూసి ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌కు పడకపోవచ్చు. చైనా, ఉత్తరకొరియా రెండు దేశాలు విశ్వంలో అమెరికా పెత్తనం నిలువరించాలనే యోచనలో ఉన్నాయి. కాని చైనా, అమెరికాతో సయోధ్యకు సిద్ధమని ప్రకటించడంతో ఉత్తర కొరియాకు పాలుపోనిపరిస్థితి ఎదురైంది. ఇప్పుడు ఆలోచనలతో ఉత్తర కొరియా ఉంది.కాని చైనా మాత్రం తన విదేశాంగ మంత్రిని అమెరికాకు పంపటంలో సిద్ధంగాఉంది. ఈ దిశలో జిన్‌పింగ్ మాట్లాడుతూ అమెరికా, చైనా సంబంధాలపై జాతీయ కమిటీ వార్షిక విందు కోసం శుభాకాంక్షలు తెలుపుతూ ఒక సందేశం పంపటం విశేషం. ఈ సందేశంలో మా మధ్య వైరుధ్యాలున్నా వాటిని అధిగమించి మళ్లీ దీర్ఘకాలిక సహకారాన్ని పొందుకుంటామని ప్రశంసలు అందుకున్న హెన్రీ కిస్సింగర్‌ను అభినందించారు. విశ్వంలోనే రెండు ప్రధాన దేశాలైన అమెరికా, చైనాలు కలిసికట్టుగా విశ్వంలో దేశాల మధ్య శాంతి నెలకొల్పడం, ఆయా దేశాలు సుస్థిర అభివృద్ధి కోసం సరైన ప్రణాళికలు, చర్యలు తీసుకోవడం వాటికి ప్రోత్సాహం, దిశా నిర్దేశం చేయగలవు. మానవాళి ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకం చేయగలరని జిన్‌పింగ్ అభిప్రాయం.అమెరికాతోపరస్పర గౌరవభావంతో కలిసి నడవడం,ఇరువురికి ప్రయోజనం ఉండేలా సహకరించుకోవడం, అమెరికాతో కలిసి పనిచేసేందుకు చైనా సానుకూలంగా ఉందని జిన్‌పింగ్ చెప్పడం గమనార్హం. ఇంకా జిన్‌పింగ్ ద్వైపాక్షిక సంబంధాలకు పిలుపునిచ్చారు. త్వరలో చైనా విదేశాంగమంత్రి వాంగ్ యూ అమెరికాను సందర్శించి సంబంధాలు మెరుగుపరుచుకుంటారని తెలిపారు.రెండు దేశాలు కలిస్తే అదో చరిత్ర అవుతుంది. ముఖ్యంగా ఈ దేశాల మధ్య ఉన్న అంశాలు ఏమిటంటే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగాలి. రష్యాకు ఈ మధ్యకాలంలోనే మంచి సంబంధాలు ఉన్నాయి. ఇప్పుడు చైనా, అమెరికాతో సంబంధాలు నెరపుతుండడంతో చైనా మాట రష్యా వింటుందా అనేది ప్రశ్న? రష్యాకు భారత్ ఎన్నోసార్లు టెలిఫోన్ ద్వారా సంభాషించింది. యుద్ధం వలన వినాశనం, పౌరులలో చెడ్డ పేరు వస్తుందని తెలియ చేసింది. అభివృద్ధికి దేశాలు సహకరించుకోవడం వేరు, యుద్ధంతో దేశాల మధ్యవైరి ఉండటంవేరు. విశ్వంలో ఎక్కడా యుద్ధం అనే మాట వినపడకూడదు. శాంతిని కోరుకునే దేశాలు మాతో చేయికలపండి అని ఒకశాంతి కూటమినైనాఅమెరికా ఏర్పాటు చేయాలి. భారత్ కూడా శాంతికాముక దేశం కనుక భారత్‌ను కూడా చేర్చుకోవాలి.ఎన్నో సంస్థలలోచైనా,అమెరికా సభ్యదేశాలుగాఉన్నాయి. ముఖ్యంగా ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో రెండు దేశాలు శాశ్వత సభ్యదేశాలు.కాబట్టి విశ్వంలోని ప్రతిదేశంశాంతికి ప్రాముఖ్యత ఇస్తాయి.ఇజ్రాయెల్, గాజాపై చేస్తున్న దాడులు కూడా ఈ రెండు దేశాలు ఆపాలి.ఆ రెండుదేశాల పౌరులనుఆదుకోవాలి. ●

# భద్రత లేని మేధో బానిసలు!



డాక్టర్ బోరుగడ్డ సుబ్బయ్య

ప్రపంచంలోని ఏదేశ లేదా రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు ఆ దేశ ఉన్నత విద్య నాణ్యతను బట్టి ఉంటాయి అనేది వాస్తవ సత్యం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యను నిశితంగా పరిశీలిస్తే ఆ రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు కూడా మనకు అర్థమవుతాయి.ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తంగా 55 రాష్ట్ర, కేంద్రీయ, ప్రైవేట్, డీమ్డ్ యూనివర్సిటీలు ఉన్నాయి. అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి విశ్వవిద్యాలయాలు 31 ఉన్నాయి. వీటిలో 10 సాంప్రదాయ విశ్వవిద్యాలయాలు, 19 స్పెషలైజేడ్ యూనివర్సిటీస్ రెండు పిపిపి మోడల్ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనల ప్రకారం అధ్యాపక విద్యార్థుల నిష్పత్తి 1:20గాను ఎపిసిటి ఈ నిబంధనల ప్రకారం 1:15వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ రాష్ట్రంలోనే అతి ప్రాచీనమైన, పెద్దయిన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రతి మూడు అధ్యాపక పోస్టులలో రెండు ఖాళీగా ఉన్నాయి. ఇదే విధంగా లేదా ఇంతకంటే తక్కువగా రాష్ట్రంలోని రాష్ట్రస్థాయి యూనివర్సిటీలో అధ్యాపక ఉద్యోగాల నియామకం జరగకపోవడం. ఈ తరుణంలో యూనివర్సిటీలు సజావుగా నడవడానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఆయా విశ్వవిద్యాలయాలు రెగ్యులర్ అధ్యాపకుల నియామకాల ప్రక్రియ మాదిరిగానే కాంట్రాక్టు అధ్యాపకులను నియమించుకున్నారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్టు పద్ధతిలో అధ్యాపక నియామకాలు చేపట్టిన దగ్గర నుండి అంటే సుమారుగా 20 సంవత్సరాల నుండి రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యా ప్రమాణాలను కాపాడుకుంటూ కాంట్రాక్టు అధ్యాపకులు యూనివర్సిటీ బాధ్యతలను అనధికారికంగా తమ భుజస్కంధాలపై వేసుకుని పనిచేశారు. రెగ్యులర్ అధ్యాపకులు సుమారుగా నెలకు లక్షకుపైగా జీతం తీసుకుంటుంటే కాంట్రాక్టు అధ్యాపకులు 2005 నుండి 2007లో కేవలం నెలకు ఎనిమిదివేల రూపాయల జీతానికి చేరి అరకొరగా జీతాలు పెంచుతూ ఉన్నప్పటికీ ఎప్పటికైనా ప్రభుత్వాలు కాంట్రాక్టు సర్వీసులను రెగ్యులర్‌చేస్తుంది అన్న నమ్మకంతో జీవితం మొత్తాన్ని యూనివర్సిటీల కోసం రాష్ట్ర ఉన్నత విద్య కోసం ఖర్చు చేశారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో అధ్యాపక నియామకాలు చేపట్టాలని 2017-18 సంవత్సరంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని విశ్వవిద్యాలయాలను ఎపిపిఎస్సీతో ఎంఓయు కుదుర్చుకుంది.ఎన్నికలకు వెళ్లే ముందు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. పరీక్ష జరిగి మెరిట్‌లిస్టులను యూనివర్సిటీలకు అందించిన తరువాత యూనివర్సిటీలు అభ్యర్థులకు ఇంటర్వ్యూ కాల్ లెటర్స్‌ను పంపించారు. కానీ అప్పటి ప్రభుత్వం కోర్టులో కేసులున్నాయి అంటూ ఎలక్షన్ కోడ్ వచ్చింది అని అర్థాంతరంగా ఇంటర్వ్యూలను ఆపివేశారు. తరువాత రోస్టర్ పాయింట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదు అంటూ కొందరు కోర్టులో కేసులు వేయడం, అదేవిధంగా ఏ విశ్వవిద్యాలయాలు అయితే



పోస్టులు హేతుబద్ధీకరణ చేసి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్లో ఆమోదించి నోటిఫికేషన్ ప్రకటించాయో అదే విశ్వవిద్యాలయాలు ప్రభుత్వాలు మారిన తర్వాత వాటిలో అవకతవకలు ఉన్నాయంటూ వాటిని రద్దు చేయాలని తిరిగి అదే ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్‌లో ఆమోదించడం తరువాత వన్‌మాన్ కమిటీని నియమించి ఆ కమిటీ కూడా ఈ నోటిఫికేషన్ రద్దుచేయాలి అని తెలపటంతో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం పాత నోటిఫికేషన్ రద్దుచేసింది.ఈ స్క్రీనింగ్ టెస్ట్‌లో అర్హత సాధించిన ఆశావాహులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అదే నోటిఫికేషన్ ద్వారా అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ ఉద్యోగాలను పొందినటువంటి అభ్యర్థులకు అదే విశ్వవిద్యాలయంలో వారి మునుపటి ఉద్యోగం ఇవ్వడానికి యూనివర్సిటీ యాజమాన్యాలు మానవతా దృక్పథంతో ముందుకు రావడం వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవడం జరిగింది. కానీ అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాల రిక్రూట్మెంట్ మాత్రం సుప్రీంకోర్టులోనే ఉన్నది. ఇది ఇలావుండగా ప్రస్తుత రాష్ట్ర ఉన్నతవిద్యామండలి యూనివర్సిటీలో గత 15-20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కాని రెగ్యులైజేషన్ కానీ చేయకుండా మరల 3,200 ఉద్యోగాలకు నియామక ప్రకటనలు జారీ చేయడానికి సిద్ధం అవుతుంది. గత ప్రభుత్వాలు ఏరకంగా అయితే కాంట్రాక్టు అధ్యాపకులను నిర్లక్ష్యం చేసి నోటిఫికేషన్లు జారీ చేసిందో అదే విధంగా ప్రస్తుత ప్రభుత్వం కూడా కాంట్రాక్టు అధ్యాపకులకు అన్యాయం చేయడమే అవుతుంది.యూనివర్సిటీ యాజమాన్యాలు ఎలా పనిచేస్తున్నాయి అంటే రెగ్యులర్ అధ్యాపకులకు వయోపరిమితిని 62 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం జీవో నెంబర్ 20.07.2023న జారీ చేస్తే 24 గంటలు గడవకముందే రాష్ట్రంలో కొన్ని యూనివర్సిటీలు ఆ జీవోను ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్లో ఆమోదించి అమలులోనికి తెచ్చారు. గత ప్రభుత్వం 60 సంవత్సరాలుగా ఉన్నరిటైర్మెంట్ వయస్సులో 62 సంవత్సరాలుగా పెంచితే ప్రస్తుత ప్రభుత్వం పోటీపడి 65 సంవత్సరాలు చేసింది. దీని ద్వారా వృద్ధాప్యంలో ఉన్నవారు ఉద్యోగులుగాను యుక్తవయసులో ఉన్నవారు కాంట్రాక్టు ఉద్యోగులు గానో లేదా నిరుద్యోగులుగాను ఉండిపోతున్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను వారివారి విద్యాఅర్హతలు, అనుభవం ఆధారంగా ఎంతమందిని వీలైతే అంతమందిని రెగ్యులర్ చేస్తామని ఎన్నికలలో నవరత్నాలలో ఒకరత్నంగా వాగ్దానం చేసింది. దానిని అధ్యాపకులు నమ్మారు. ఎందుకంటే గత ప్రభుత్వాల పాలనలో యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులకు జీవో నెంబర్ 24ను 2019లో ఇవ్వడం అది అమలు కాకపోవడంతో యూనివర్సిటీ కాంట్రాక్టు ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలకు దిగి ప్రభుత్వంపై వ్యతిరేకతను తెలియచేశారు. యూనివర్సిటీలలో కొంతకాలంగా నియామకాలపై బ్యాన్ ఉంచడం, మరికొంత కాలం రూల్ ఆఫ్ రిజర్వేషన్‌లో రోస్టర్ల పాయింట్‌ను యూనివర్సిటీని యూనిట్‌గా తీసుకోవాలా లేదా డిపార్ట్మెంట్‌ను యూనిట్‌గా తీసుకోవాలా అని అలాగే అగ్రకులాలకు రిజర్వేషన్ పేరుతో ఆర్థికంగా బలహీన వర్గాలు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల చట్టంకోసం మరికొంత కాలం నియామకాలు ఆగిపోయాయి. ఈ విధంగా గడచిన 15 సంవత్సరాలలో ఎక్కువగా నియామకాలు లేకపోవడం వల్ల 20 సంవత్సరాల క్రితం పిహెచ్‌డి చేసిన వారు గత్యంతరం లేక కాంట్రాక్టు అధ్యాపకులుగా ఉద్యోగంలో చేరడం, చాలీచాలని జీతాలతో ఉద్యోగ భద్రత లేక ఎప్పుడు తీసివేస్తారో అన్న భయంతో బిక్కుబిక్కుమంటూ బానిసల్లాగా ఎంతపనిభారం ఉన్నప్పటికీ సక్రమంగా నిర్వహించారు.ఏపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఆసరా చేయూత, ఆదరణ ఇస్తున్నట్లు అదే క్రమంలో వివిధ విభాగాలలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తున్నట్లే యూనివర్సిటీలో పనిచేసే కాంట్రాక్టు అధ్యాపకులను కూడా క్రమబద్ధీకరిస్తే రాష్ట్ర విశ్వవిద్యాలయాలుదేశానికి ఆదర్శంగా నిలుస్తాయి. ●

# జాతీయ సమైక్యత పట్ల సర్దార్ పటేల్ నిబద్ధత ఆదర్శం

## 148వ జయంతి సందర్భంగా ప్రధాని మోడీ నివాళులు



**కేవడియా, అక్టోబర్ 31:** రానున్న 25 యేళ్లు భారత్‌కు అత్యంత ముఖ్యమైన కాలమని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో ఈ దేశాన్ని సుసంపన్నదేశంగా మార్చాలని పేర్కొన్నారు. మంగళవారం గుజరాత్‌లోని కేవడియాలో పటేల్ జయంతిని పురస్కరించుకుని ఐక్యతా విగ్రహం వద్ద నివాళి అర్పించారు. వచ్చే 25 ఏళ్లలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని, అందుకోసం పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్టికల్ 370 రద్దు గురించి ప్రస్తావిస్తూ కాశ్మీర్, దేశం మధ్య అడ్డుగా ఉన్న ఆర్టికల్ 370 గోడ కూలిపోయిందని, జాతీయ సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన నిబద్ధత పౌరులకు మార్గనిర్దేశం చేస్తూనే ఉందని ప్రధాని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజున మేము ఆయన అనిర్వచనీయమైన స్ఫూర్తిని, దూరదృష్టితో కూడిన రాజనీతిజ్ఞతను, మనదేశం విధిని రూపొందించిన అసాధారణ అంకితభావాన్ని గుర్తుచేసుకుంటున్నాం. జాతీయ సమైక్యత పట్ల ఆయన నిబద్ధత మనకు మార్గదర్శకంగా కొనసాగుతోంది. ఆయన సేవకు మేము ఎప్పటికీ రుణపడి ఉంటాము అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు. సర్దార్ పటేల్ జయంతిని పురస్కరించుకుని గుజరాత్‌లోని కేవడియా సమీపంలోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద సిఆర్పీఎఫ్ మహిళా సిబ్బంది ఏర్పాటు చేసిన డేర్‌డెవిల్ స్టంట్స్ ఈవెంట్‌లో ప్రధాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారత్, చైనా సరిహద్దులోని గ్రామాలకు చెందిన కళాకారులు కూడా ప్రదర్శన ఇచ్చారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపాధ్యక్షుడు జగదీప్‌ధన్‌కర్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తదితర ప్రముఖులు కూడా న్యూఢిల్లీలోని పటేల్ చౌక్‌లో సర్దార్‌పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మరోవైపు సర్దార్ పటేల్ జయంతిని రాష్ట్రీయ ఏక్తా దివస్‌గా కూడా జరుపుకుంటారు. అలాగే మేజర్ ధ్యాన్‌చంద్ నేషనల్ స్టేడియంలో ‘రన్ ఫర్ యూనిటీ’ ర్యాలీని హోం మంత్రి అమిత్ షా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఐక్యతా ప్రమాణ స్వీకారంతో జెండావిష్కరణ చేశారు. జాతీయ సమైక్యతకు సర్దార్ పటేల్ చేసిన కృషిని ఈ సందర్భంగా అమిత్ షా గుర్తు చేసుకున్నారు. దేశానికి మొదటి హోంమంత్రి అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ అఖండ భారతదేశ ఏర్పాటుకు కారణమని అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు బ్రిటిష్ వారిచే విభజించబడిన అన్ని సంస్థానాలను ఏకతాటిపైకి తీసుకురావడానికి సర్దార్ పటేల్ఎంతో కృషి చేశారని తన ప్రసంగంలో షా చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జరిగిన రన్ ఫర్ యూనిటీ ర్యాలీలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. అక్కడ ప్రధాని మోడీ ‘మేరా యువ భారత్’ని ప్రారంభిస్తారని ప్రకటించారు. మేరా యువభారత్’ కార్యక్రమాన్ని ప్రధాని మోడీ ప్రారంభించబోతున్నారని, దేశ నిర్మాణంలో భాగంగా ఇందులో యువత పాల్గొనే అవకాశం లభిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. కాగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే కూడా సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళులర్పించారు.



## గాజాపై ఇజ్రాయెల్ ముప్పేట దాడి- హమాస్, ఇజ్రాయెల్ యుద్ధంలో 9,800 మందికిపైగా మృతి

**జెరూసలేం, అక్టోబరు 31:** హమాస్ ఉగ్ర సంస్థ లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ ముప్పేట దాడితో విరుచుకుపడుతోంది. వారం రోజులుగా గాజాపై భీకర దాడులు చేపడుతున్న ఇజ్రాయెల్ హమాస్‌ను తుదముట్టించేందుకు యుద్ధాన్ని కొనసాగిస్తోంది. ఇక ఇజ్రాయెల్–హమాస్ ఘర్షణల్లో ఇప్పటి వరకూ మరణించిన వారి సంఖ్య 9,800 దాటడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఈ నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపుదాడుల తర్వాత మూడు వారాలుగా జరుగుతున్న దాడులు, ప్రతిదాడుల్లో వేలాది మంది మరణించారు. వీరిలో హమాస్ దాడి తర్వాత 1,400 మంది ఇజ్రాయెలీలు మరణించగా, గాజాపై గత కొద్ది రోజులుగా వైమానిక, భూతల దాడులను ఇజ్రాయెల్ తీవ్రతరం చేయడంతో పాలస్తీనాలో 8,400 మందికిపైగా మృత్యువాత పడ్డారు. కాగా, గాజాలో ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్‌ను మెరుపు దాడులకు ప్రేరేపించిన ఉగ్ర సంస్థ కమాండర్‌ను ఇజ్రాయెల్ బలగాలు హతమార్చాయి. హమాస్ బీట్ లహియా బెటాలియన్ కమాండర్‌ను మట్టుబెట్టామని ఇజ్రాయెల్ భద్రతాదళం ఐడిఎఫ్ ఐఎస్ఎ సంయుక్త ప్రకటనలో ధ్రువీకరించాయి. హమాస్ నార్తన్ బ్రిగేడ్ లహియా బెటాలియన్ కమాండర్, ఈ నెల 7న మెరుపు దాడులకు ప్రేరేపించిన నిసాం అబు అజిన ఐడిఎఫ్ యుద్ధ విమానాల దాడిలో ప్రాణాలు విడిచాడని ఐడిఎఫ్, ఐఎస్ఎ ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. అబు అజిన గతంలోనూ హమాస్‌లో చురుకుగా వ్యవహరించాడు. మిలిటెంట్ గ్రూప్ యుఎవి అభివృదిధలోనూ కీలక పాత్ర పోషించాడు. ఉగ్ర సంస్థ పారాగ్లైడర్స్ విభాగంలోనూ పనిచేశాడు. ఐడిఎఫ్ భూతల దాడులను నిలువరించడంలోనూ హమాస్ ఉగ్ర సంస్థకు అజిన నిష్క్రమణ పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు.

## చైనా మ్యాప్‌లలో..ఇజ్రాయెల్ పేరు మాయం!

**చైనా, అక్టోబరు 31:** చైనాకు చెందిన అలీబాబా, బైడు కంపెనీలు తమ ఆన్‌లైన్ డిజిటల్ ప్రపంచ పటాల్లో మార్పులు చేశాయి. అయితే కొత్తగా అందుబాటులోకి తెచ్చిన మ్యాప్‌ల్లో ఇజ్రాయెల్ పేరును వెల్లడించకపోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆ మ్యాప్‌లలో ఇజ్రాయెల్ అంతర్జాతీయ సరిహద్దులు, పాలస్తీనా భూభాగాలను పేర్కొన్న ఈ సంస్థలు, ఇజ్రాయెల్ మ్యాప్ వద్ద ఆ దేశం పేరును మాత్రం పేర్కొనలేదు. ఈ ప్రపంచ పటాల్లో లగ్జెంబర్గ్ లాంటి చిన్న చిన్న దేశాలను కూడా స్పష్టంగా పేర్కొన్న ఈ సంస్థలు, ఇజ్రాయెల్ పేరును ప్రచురించకపోవడం విశేషం. అయితే ఇజ్రాయెల్‌కు బదులుగా మరో పేరును కూడా పేర్కొనకుండా ఆ ప్రదేశాన్ని అంతర్జాతీయ సరిహద్దులతో ఖాళీగా చూపించాయి. ఇజ్రాయెల్ పేరు లేని ఈ డిజిటల్ మ్యాప్‌ల ఫొటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ విషయాన్ని తొలుత అమెరికాకు చెందిన ‘వాల్ స్ట్రీట్ జర్నల్’ తన కథనంలో పేర్కొనగా, ఆ తర్వాత పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు వార్తలు ప్రచురించాయి. అయితే ఇజ్రాయెల్ పేరును తీసేయడానికి గత కారణాన్ని మాత్రం అలీబాబా, బైడు కంపెనీలు వెల్లడించలేదని వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం తెలిపింది. అయితే గాజాలో దాడులను చైనా వ్యతిరేకిస్తున్న వేళ, ఈ మ్యాప్‌లు బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపుదాడి చేసిన విషయం విదితమే. ఈ దాడిని చైనా బహిరంగంగా ఖండించలేదు. అయితే పౌరుల భద్రత కోసం ఇరు వర్గాలు శాంతిని పునరుద్ధరించాలని ఆ తర్వాత చైనా ప్రకటన చేసింది. మరోవైపు అక్టోబరు 7 నాటి దాడి తర్వాత చైనా విదేశాంగ మంత్రి ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రితో ఫోన్‌కాల్‌లో మాట్లాడారు. ఇజ్రాయెల్‌కు తమ దేశాన్ని రక్షించుకునే హక్కు ఉంది. కానీ అది అంతర్జాతీయ మానవతా చట్టాల పరిధికి లోబడి మాత్రమే ఉండాలి అని చైనా సూచించినట్లు తెలిసింది.

## నానమ్మ! నువ్వే నా శక్తి : రాహుల్ భావోద్వేగం



**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్థంతి సందర్భంగా ఆమె మనవడు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగ విడియోను షేర్ చేశారు. 1984లో ఇందిరా గాంధీ చనిపోయిన తర్వాత ఆమె పార్థివదేహం వద్ద రాహుల్ గాంధీ కన్నీటిపర్యంతమవుతున్న దృశ్యాలతో పాటు, ఇందిరాగాంధీ ప్రజలతో మమేకమైన సందర్భాలు, ఐక్యరాజ్యసమితిలో ఆమె ప్రసంగించేందుకు వెళుతుండడం విడియోలో చూడొచ్చు. ‘నానమ్మ నా శక్తి నువ్వే..భారత్ కోసం నువ్వు సర్వస్వం త్యాగం చేశావు. ఈ దేశాన్ని నేను ఎప్పటికీ కాపాడుకుంటాను. నీ జ్ఞాపకాలు నా గుండెల్లో ఎప్పటికీ నాతోనే ఉంటాయి’ అని రాహుల్ ట్వీట్‌లో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు శక్తి స్థల్‌లో ఇందిరా గాంధీకి నివాళులు అర్పించారు. శక్తిమంతమైన, ప్రగతి శీల భారత దేశాన్ని నిర్మించడంలో ఇందిరా గాంధీ కీలక పాత్ర పోషించారని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ‘ఆదర్శాలను పాటిస్తూ, ధైర్యంగా జీవిస్తూ న్యాయం కోసం పోరాటం చేయాలనేందుకు మీ జీవితం నిదర్శనం’ అంటూ ప్రియాంక గాంధీ ట్వీట్ చేశారు. ఇందిరా గాంధీ మరో మనవడు, బిజెపి ఎంపీ వరుణ్ గాంధీ కూడా ఆమెకు నివాళులు అర్పించారు. ‘ధైర్యానికి, పోరాటానికి ప్రతీక. ఓ వైపు కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలనే సంకల్పం, మరోవైపు మాతృత్వంలో సున్నితత్వం, మీరు నిజంగా మదర్ ఆఫ్ ది నేషన్’ అని వరుణ్ గాంధీ ట్వీట్ చేశారు.

## ఇది హమాస్ ‘క్రూరమైన ప్రచారం’ బందీల విడియోపై నెతన్యాహు మండిపాటు



**జెరూసలేం, అక్టోబరు 31:** తమ చెరలో బందీలుగా ఉన్న ముగ్గురు మహిళల విడియోను హమాస్ విడుదల చేసింది. అందులో ఓ మహిళ మాట్లాడుతూ, బందీల విడుదల కోసం ఇజ్రాయెల్ అనుసరిస్తున్న విధానాన్ని తప్పుబడుతున్నట్లుగా ఉంది. దీంతో ఈ విడియోపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్రంగా స్పందించారు. అది హమాస్ చేస్తున్న ‘క్రూరమైన ప్రచారం’ అని దుయ్యబట్టారు. అసలేం జరిగిందంటే, హమాస్ 76 సెకన్ల నిడివి గత ఓ విడియోను విడుదల చేసింది. గుర్తు తెలియని ప్రదేశంలో ఆ మహిళలు కూర్చుని కనిపించారు. ఓ మహిళ మాట్లాడుతూ ‘గత 23 రోజులుగా మేం హమాస్ వద్ద బందీలుగా ఉన్నాం. బందీల విడుదల కోసం ఇజ్రాయెల్ గాజాలో భీకర దాడులు చేస్తోందని మాకు తెలిసింది. అయితే మీ రాజకీయ, భద్రతా కారణాలు, సైనిక వైఫల్యం వల్ల మేం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాం. మీరు మమ్మల్ని నిజంగా కాపాడాలనుకుంటే వారి ఖైదీలను విడిచిపెట్టండి. మమ్మల్ని వీరి చెర నుంచి విడిపించండి’ అని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లుగా ఆ విడియోలో ఉంది. ఈ విడియో కాస్తా వైరల్ అవడంతో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు దీనిపై ఓ ప్రకటన విడుదలచేశారు. విడియోలో ఉన్న మహిళలు యెలేనా ట్రుపనోవ్, డేనియల్ అలోని, రిమన్ క్రిష్ట్ అని ఇజ్రాయెల్ గుర్తించినట్లు తెలిపారు. ‘మమ్మల్ని మానసికంగా దెబ్బతీసేందుకు హమాస్ చేస్తున్న క్రూరమైన ప్రచారం ఇది. మిమ్మల్ని మేం తప్పకుండా కాపాడుతాం. అపరహరణకు గురైన ప్రతి ఒక్కరినీ విడిపిస్తాం. అదృశ్యమైన వారందరినీ ఇళ్లకు చేర్చుతాం’ అని భరోసా ఇచ్చారు. అక్టోబరు 7 నాటి మెరుపుదాడి తర్వాత హమాస్ పలువురు ఇజ్రాయెల్, ఇతర దేశాల పౌరులను బందీలుగా తీసుకున్న విషయం విదితమే. ప్రస్తుతం వారి వద్ద దాదాపు 230 మంది బందీలుగా ఉన్నట్లు తెలిసింది. ఖతార్ మధ్యవర్తిత్వం వల్ల ఇప్పటి వరకు హమాస్ ఇద్దరు అమెరికన్లను, మరో ఇద్దరు వృద్ధులను విడుదల చేసింది. మరో ఇజ్రాయెల్ సైనికురాలిని ఐడిఎఫ్ సురక్షితంగా విడిపించుకుంది. అయితే ఇజ్రాయెల్‌లో ఉన్న పాలస్తీనా ఖైదీలందరినీ విడుదల చేస్తేనే, తమ వద్ద ఉన్న బందీలను విడుదల చేస్తామని హమాస్ ప్రతిపాదించింది. దీనిని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తోసిపుచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఖైదీలను విడిచిపెట్టబోమని స్పష్టం చేశారు.



## విమానంలో దివ్యాంగుడి పట్ల అమానుషం కన్నీటి పర్యంతమైన జంట

**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** దివ్యాంగుడన్న కనీస కనికరం లేకుండా విమానంలో దారుణంగా వ్యవహరించిన ఘటన కలకలం రేపింది. తమకు జరిగిన అవమానాన్ని అతడు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఎంతో ఆనందంగా జరుపుకోవాలనుకున్న వివాహ వార్షికోత్సవాల్లో తీరని మానసిక వేదనకు గురయ్యామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో చివరకు ఎయిర్ కెనడా క్షమాపణ చెప్పింది. బ్రిటిష్ కొలంబియాకు చెందిన హార్డ్‌వేర్ సేల్స్‌మాన్ రోడ్నీహాడ్జిన్స్ స్పాస్టిక్ సెరిబ్రల్ పాల్సీ బాధితుడు. వీల్‌చెయిర్ లేదనే కదలలేని స్థితి. అయితే ఆగస్టులో వివాహవార్షిక వేడుకల కోసం ఎయిర్ కెనడాలో భార్య దీనాతో కలిసి లాస్‌వెగాస్‌కు వెళ్లాడు. ఈ సందర్భంగా విమానం ల్యాండ్ అయినప్పుడు మోటరైజ్డ్ వీల్‌చైర్ కావాలని అడిగాడు. అయితే విమానం మళ్లీ టేకాఫ్‌కు సిద్ధం కావడానికి ముందు వీల్‌చైర్‌ను ఎక్కించుకోవడానికి సమయం లేదని ఫ్లైట్ అటెండెంట్ ఆ దంపతులకు ఖరాఖండీగా చెప్పేశారు. పైగా దిగాలంటూ తొందరపెట్టారు. దీంతో రోడ్నీ భార్య అతడిని బలవంతంగా రెండు కాళ్లు పట్టి ఈడ్చుకుంటూ వెళ్లాల్సి వచ్చింది. ఈ విషయాన్ని దీనా, హాడ్జిన్స్ ఇటీవలే ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు. అందరూ చూస్తూ ఉండగానే దాదాపు 12 లైన్లకు వరకూ భర్త వీపుమీద జరుగుతూ ఉంటే, తాను రెండు కాళ్లు పట్టుకుని ఈడ్చుకుంటూ వెళ్లాల్సి వచ్చిందని, దీంతో అతనికి వీపుపైన, కాళ్లకు గాయాలు అయ్యాయని చెప్పుకొచ్చారు. తనకూ వెన్నులో నొప్పి వచ్చిందని దీనా తెలిపారు. ఈ ఘటనలో శారీరక బాధలతో పోలిస్తే.. తన భర్త హక్కులకు భంగం కలడగమే కాకుండా, తమకు తీరని మానసిక వ్యధను మిగిల్చిదంటూ కన్నీంటి పర్యంతమయ్యారు.

## భారతీయులకు వీసా ఫ్రీ ఎంట్రీ థాయ్‌లాండ్ కీలక నిర్ణయం

**బ్యాకాంగ్,అక్టోబరు 31:** థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లే భారతీయులు ఇకపై వీసా లేకుండా ఆ దేశంలో పర్యటించవచ్చు. ఈమేరకు థాయ్‌లాండ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు థాయలాండ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారత్ తైవాన్ దేశాల నుంచి వచ్చేవారు వీసా అవసరం లేకుండానే తమ దేశంలో పర్యటించేందకు భారత్,తైవాన్ దేశాల నుంచి వచ్చేవారు వీసా అవసరంలేకుండానే తమ దేశంలో పర్యటంచేందుకు అనుమతివ్వాలని నిర్ణయంచినట్లు థాయ్ ప్రభుత్వ అధికారులు తెలిపారు. ఈ ఏడాది నవంబర్10 నుంచి వచ్చే ఏడాది మే 10 వరకు ఈ సడలింపు అమల్లో ఉంటుంది. దీంతో ఈ మధ్యకాలంలో వచ్చే భారతీయులకు వీసాలేకుండా థాయ్ లాండ్‌లో పర్యటించవచ్చు ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించాలనే ఉద్దేశంతో థాయ్‌లాండ్ కెబినెట్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు థాయ్ ప్రధాని శేత్తా తవిసిన్ తెలిపారు. ‘భారత్,తైవాన్‌నుంచి వచేచవారు వీసా లేకుండా 30 రోజులు పాటు థాయ్‌లండ్‌లో పర్యటించవచ్చని అధికార ప్రతినిధి చాయ్ వచరొంకే తెలిపారు.గత నెలలో చైనా నుంచి వచ్చే పర్యాటకులకు థాయ్‌లాండ్ వీసా మినహాయింపు ఇచ్చింది. మలేషియా, చైనా, దక్షిణ కొరియా తర్వాత భారత్ నుంచే ఎక్కువ మంది పర్యాటకులు థాయ్‌లాండ్‌కు వెళ్తారు. థాయ్‌లాండ్ గణాంకాల ప్రకారం ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబరు వరకు సుమారు 22 మిలియన్ల మంది థాయ్‌లాండ్‌లో పర్యటించారు.



వీరివల్ల సుమారు25.67 బిలియన్ డాలర్ల ఆదాయం లభించిందని తెలిపాయి. థాయ్‌లాండ్‌లో చూడదగ్గ ప్రదేశాల్లో బ్యాంకాంగ్, క్రబి, ఫుకెట్, ఫిఫీ దీవులు ముందు వరుసలో ఉంటాయి. రకరకాల ఆహారపదార్థాలు ,నైట్ క్లబ్‌లు ఇక్కడి ప్రత్యేకత, కొద్దిరోజుల క్రితం శ్రీలంక కూడా భారత్ కలిపిఏడు దేశాల టూరిస్టులకు వీసాలేకుండా పర్యటనకు అనుమతినిచ్చింది. వచ్చేఏడాది మార్చి31 వరకుఉంటుందని శ్రీలకం ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## కేంద్రం మా ఫోన్లు హ్యాక్ చేస్తోంది: ప్రతిపక్ష ఎంపీల ఆరోపణలు

**న్యూఢిల్లీ,అక్టోబరు 31:** కేంద్ర ప్రయత్నం ఇండియా కూటమి నేతల ఫోన్లు హ్యాక్ చేసేందుకు ప్రయత్నిస్తోందని పలువురు ప్రతిపక్ష ఎంపీల ఆరోపించారు. ఈమేరకు యాపిల్ సంస్థ నుంచి తమకు అలరర్ట మెసేజ్‌లు వచ్చాయిని తెలిపారు. హ్యాకింగ్ ఆరోపణలు చేసిన వారిలో కాంగ్రెస్ ఎంపీ శశిధర్‌తోపాటు టీఎంఎసీ ఎంపీ మహువా మెయిత్రా, శివసేన(యూబీటీ) ఎంపీ ప్రియాంక చతుర్వేది. కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఉన్నారు. వీరంతా తమ సోషల్ మీడియా ఖాతాల్లో యాపిల్ నుంచి వచ్చిన అలర్ట్ మేజేజ్ స్క్రీన్ షాట్‌లను షేర్ చేశారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేసే హ్యాకర్లు మీ ఫోన్‌ను హ్యాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మీ ఫోన్‌లోని సున్నితమైన సమాచారంతోపాటు,కమ్యూనికేషన్స్, కెమెరా, మైక్రోఫోన్ వారు యాక్సెస్ చేసే అవకాశం ఉంది అనేది మెసేజ్ సారాంశం. ఇండియా కూటమి ఎంపీల ఫోన్లను హ్యాక్‌చేసేందుకే కేంద్ర ప్రయత్నిస్తోంది.నాతో సహా ఎస్పీ అధ్యక్షుడు అఃలేష్ యాదవ్, ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా, శశి థరూర్, ప్రియాంక చదుర్వేది, సీతారం ఏచూరి, వవన్ ఖేరా, రాహుల్ గాంధీ కార్యాలయానికి యాపిల్ నుంచి వార్నింగ్ మేసేజ్‌లు వచాచయి. ఎమర్జెన్సీ కంటే ఇది దారుణం అని టీఎంసీ మహువా మెయిత్రా ట్వీట్ చేశారు. మరోవైపు శశి థరూర్ కూడా ఈ మెసేజ్‌లపై స్పందించార్ము.నాకు యాపిల్ నుంచి అలర్ట్ మెసేజ్‌లు వచ్చాయి.నాలాంటి వారు చెల్లించే పన్నులతో ఉద్యోగులను బిజీగా ఉంచడం ఆనందంగా ఉందిఅని థరూర్ ట్వీట్‌చేశారు.



ఈ ఆరోవణలపై బీజేపీ స్పందించి కేంద్రం కొంతమంది ఫోన్లను హ్యాక్ చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపణలు చేస్తూ సానుభూతిని పొందేందుకు ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై యాపిల్ నుంచి స్పష్టత కోసం వేచి చూడలేకపోతూన్నరు. బీజేపీ ఐటీ సెల్ ఇన్‌ఛార్జ్ అమిత్ మాల్వియా ప్రశ్నించారు. ప్రతిపక్ష ఎంపీలకు వచ్చిన అలర్ట్ మేజేజ్‌లు యాపిల్‌లోని అల్గారిథమ్ పనితీరులో లోపం కారణంగా వచ్చినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపారు. దీనిపై కేంద్రం నుంచి అధికార ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

## మరాఠా రిజర్వేషన్ల ఆందోళనలు ఉధృతం జాతీయ రహదారుల దిగ్బంధం

**ముంబయి,అక్టోబరు 31:** మహారాష్ట్రలో మరాఠా రిజర్వేషన్లపై జరుగుతున్న ఆందోళనలు ఉదృధంగా మారాయి. ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యలో రిజర్వేషన్లు కోరుతూ నిరసనకారులు రాష్ట్రమంతటా ఆందోళనలు నిర్వహించారు. రైల్వే ట్రాకులు, జాతీయ రహదారులను దిగ్బంధం చేశారు. నేడు ముంబై–బెంగళూరు హైవేను రెండు గంటల పాటు నిరసన కారులు దిగ్బంధింలచడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. మరాఠా క్రాంతి మోర్చా కార్యకర్తలు షోలాపూర్‌లో రైలుపట్టాలను దిగ్బంధించారు. మరాఠా కమ్యూనిటీకి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ.. నిరసనకారులు రైలు పట్టాలపై టైర్లు తగలబెట్టారు. అటు.. జల్నా జిల్లాలో జరిగిన నిరసనల్లో కొందరు వ్యక్తులు పంచాయతీ సమితి కార్యాలయానికి నిప్పు పెట్టారని పోలీసులు మంగళవారం తెలిపారు.



రిజర్వేషన్లను డిమాండ్‌చేస్తూ జల్నా జిల్లాలో జరిగిన మరోఘటనలో షెల్గావ్ గ్రామంలోని రైల్వే గేట్ వద్ద మరాఠా వర్గానికి చెందిన కొందరు యువకులు రైళ్లను అడ్డుకునేందుకు ప్రయత్నించరాఉ. రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగించేందకు ఆందోళనకారులు రైలు పట్టాలపై కూర్చుని నిరసన తెలిపారు. రిజర్వేషన్ డిమాండ్‌కు మద్దతుగా మరాఠా కోటా కార్యకర్త మనోజ్ జరంగే అక్టోబర్ 25 నుండి జల్నా జిల్లాలలో నిరవధిక నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే మరాఠా రిజర్వేషన్లపై ఆందోళనలు మిన్నంటాయి. ముఖ్యమంత్రి షిండే వర్గానికి చెందిన ఇద్దరు ఎంపీలు కూడా నిరసలకు మద్దతుగా తమ పదవులకు రాజీనామా చేశారు.

## ఆ హ్యాక్ అలర్ట్.. నకిలీది కావచ్చు విపక్షాల ఆరోపణలకు యాపిల్ స్పష్టత

విపక్ష నేతల ఫోన్ల హ్యాకింగ్ ఆరోపణలపై యాపిల్ స్పందించింది. ఒక్కోసారి తప్పుడు అలర్ట్‌లు కూడా వస్తుంటాయని పేర్కొంది. మరోవైపు,భారత్‌లోనే గాక, దేశాల్లోని ఐఫోన్ యూజర్లకు ఇలాంటి నోటిఫికేషన్లు వచ్చినట్లు తెలిసింది. దేశవ్యాప్తంగా పలువురు విపక్షనేతల ఎంపీల ఐఫోన్లకు మంగళవారం హ్యాకింగ్ అలర్ట్ మెసేజ్‌లు రావడం తీవ్ర కలకలం రేపింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే హ్యాకర్లు మీఫోన్ హ్యాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నార్ము అని సందేశం రావడంతో కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. ఇది కాస్త వివాదస్పదం కావడంతో ఐఫోన్ తయారీ సంస్థ యాపిల్ స్పందించింది. అలాంటి హ్యాకింగ్ ప్రయత్నం ఏమి జరగలేదని,నోటిఫికేషన్లు ఒక్కోసారి నకిలీ అలర్ట్‌లు కూడా కావచ్చని స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారక ప్రకటన విడుదల చేసింది. నోటిఫికేషన్లను నిర్దిష్టంగా అధికారికంగా పనిచేసే హ్యాకర్ల పనిగా అపాదించలేమన్నారు.



## చైనా, పాక్ సరిహద్దుల్లో ఎస్-400ల మోహరింపు!

**చైనా, అక్టోబరు 31:** భారత వాయుసేన మూడు ఎస్–400 గగనతల రక్షణ వ్యవస్థ రెజిమెంట్లను చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో మోహరించింది. రష్యా నుంచి అందాల్సిన మరో రెండు రెజిమెంట్లపై మాస్కోతో సంప్రదింపులు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధమైందని దానిలో వెల్లడించారు. భారత్ దాదాపు రూ.35 వేల కోట్లు వెచ్చించి ఈ గగనతల రక్షణ వ్యవస్థ కొనుగోలుకు 2018–19లో ఒప్పందం కుదుర్చుకొంది. ఈ డీల్ కింద ఐదు రెజిమెంట్లను మన దేశం అందుకోనుంది. ఇప్పటికే మూడు భారత్‌కు చేరుకొన్నాయి. ఉక్రెయిన్–రష్యా యుద్ధం కారణంగా మిగిలిన రెజిమెంట్ల డెలివరీలో జాప్యం చోటు చేసుకొంది. భారత్‌కు చేరిన వాటిల్లో ఒక దానిని చైనా–పాక్ సరిహద్దులపై నిఘా వేసేలా, మిగిలిన రెండింట్లో ఒక్కో దానిని పాక్, చైనా సరిహద్దుల వద్ద వేర్వేరుగా మోహరించినట్లు రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. మిగిలిన రెండు రెజిమెంట్లకు సంబంధించి డెలివరీలపై రష్యా అధికారులతో చర్చలు జరిపేందుకు సిద్ధమయ్యారు. వాస్తవానికి ఇవి కచ్చితంగా ఎప్పుడు అందిస్తారో చెప్పలేని స్థితిలో రష్యా ఉంది. ఇప్పటికే భారత్ కోసం తయారు చేసిన ఎస్–400 వ్యవస్థలను ఉక్రెయిన్‌పై యుద్ధంలో వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్, చైనా నుంచి ముప్పును ఎదుర్కొనేందుకు భారత్ సరిహద్దులను మరింత బలోపేతం చేస్తోంది. ఇందులో భాగంగా జమ్మూకశ్మీర్‌లోని వ్యూహాత్మక శ్రీ నగర్ ఎయిర్‌బేస్ వవద్ద అధునాతన మిగ్–29 యుద్ధ విమానాలను మోహరించింది. గతంలో ఈ ఎయిర్‌బేస్‌లో మిగ్–21’ స్క్వాడ్రన్ విధులు నిర్వహించగా, ఇప్పుడు వాటి స్థానంలో మిగ్–29 యుద్ధ విమానాలను దింపింది. ‘డిఫెండర్ ఆఫ్ ది నార్త్’గా పిలిచే మిగ్–29 స్క్వాడన్ చైనా, పాక్ నుంచి వచ్చే ముప్పును సమర్థంగా అడ్డుకోగలదని వాయుసేన దళాలు చెబుతున్నాయి.

## రష్యాలో ఒకే కుటుంబంలో 9 మంది కాల్చివేత

**కీవ్, అక్టోబరు 31:** రష్యా ఆక్రమిత ప్రాంతంలో దారుణం జరిగింది. ఒకే కుటుంబానికి చెందిన 9 మందిని కాల్చివేశారు. దీంట్లో ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. తూర్పు ఉక్రెయిన్‌కు చెందిన వోల్నవాకా పట్టణంలో ఈ ఘటన జరిగింది. ఉక్రెయిన్, రష్యా మధ్య యేదాడిగా యుద్ధం జరుగుతున్న విషయం విదితమే. అయితే ఉక్రెయిన్‌లో ఉన్న రష్యా ఆక్రమిత ప్రాంతంలో దారుణం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన 9 మందిని కాల్చివేశారు. దీంట్లో ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. తూర్పు ఉక్రెయిన్‌కు చెందిన వోల్నవాకా పట్టణంలో ఈ ఘటన జరిగింది.

ఈ నెల 27న ఈ ఘటన జరిగినట్లు ఉక్రెయిన్ అధికారులు భావిస్తున్నారు. ఇల్లు ఇవ్వలేదన్న కోపంతో రష్యా సైనికులు ఆ కుటుంబాన్ని కాల్చివేసి ఉంటారని ఉక్రెయిన్ తెలిపింది. అయితే ఇద్దరు రష్యా సాయుధుల్ని కాల్చివేశారు.

# సవాళ్లను అధిగమిస్తేనే అద్భుతాల సృష్టి

## ఎలాంటి సందర్భంలోనూ ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దు
## ఒయు స్నాతకోత్సవంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్
## 1,024 మందికి పిహెచ్‌డి పట్టాలు..
## 58 మందికి బంగారు పతకాలు పంపిణీ



మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం 83వ స్నాతకోత్సవంలో పాల్గొన్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అడోబ్ సిఇఒ శంతన్‌నారాయణ్‌కు ఒయు గౌరవ డాక్టరేట్‌ను అందజేస్తున్న దృశ్యం

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** జీవితం సవాళ్లతో కూడుకున్నదని.. ప్రతి సవాల్‌ను అధిగమించినప్పుడే అద్భుతాలను సృష్టించగలమని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 83వ స్నాతకోత్సవంలో గవర్నర్ ఛాన్స్‌లర్ హోదాలో ప్రసంగం చేశారు. గత యేడాదిలో వివిధ కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు స్నాతకోత్సవం సందర్భంగా పట్టాలను అందజేశారు. 1,024 మందిలో 58 మందికి బంగారు పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విసి ప్రొఫెసర్ దండెబోయిన రవీందర్‌యాదవ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి లక్ష్మీనారాయణతోపాటు డీన్లు, ప్రిన్సిపాల్స్, విద్యార్థులు పాల్గొన్నారు. 105 యేళ్ల చరిత్ర ఉన్న ఓయూ 83వ స్నాతకోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడోబ్ సిఇఒ శంతన్‌నారాయణ్‌కు ఒయు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఒయు నుంచి గౌరవ డాక్టరేట్ పొందిన వారిలో శంతన్ నారాయణ్ 43వ వ్యక్తి కావడం విశేషం. స్నాతకోత్సవం సందర్భంగా మొత్తం 1,024 మందికి పిహెచ్‌డి పట్టాలను అందజేశారు. స్నాతకోత్సవం సందర్భంగా గవర్నర్ తమిళిసై మాట్లాడుతూ ఒయు స్నాతకోత్సవం ద్వారా అడోబ్ సిఇఒ శంతనునారాయణ్‌ను కలవటం సంతోషంగా ఉందన్నారు. ఒయు విసి రవీందర్ పనితీరును గవర్నర్ ప్రశంసించారు.

వరుసగా మూడు సంవత్సరాలు స్నాతకోత్సవం నిర్వహించటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా విద్యా సంస్థలు స్నాతకోత్సవాలు నిర్వహించుకోవాలని గవర్నర్ సూచించారు. ఎంతోమందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన అధ్యాపకులకు తలవంచి నమస్కరిస్తున్నానని గవర్నర్ అన్నారు. విద్యార్థుల జీవితాలకు అధ్యాపకులు దిక్సూచిగా నిలుస్తారని అన్నారు. జీవితం సవాళ్లతో కూడుకుంటుందని.. ప్రతి సవాల్‌ను అధిగమించినప్పుడే అద్భుతాలను సృష్టించగలమని గవర్నర్ అన్నారు. ఎలాంటి సందర్భంలోనైనా ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని.. ప్రతి సందర్భంలోనూ ధైర్యంతో సంతోషంతో ముందుకు సాగాలని గవర్నర్ పిలుపునిచ్చారు.

ప్రతి విభాగంలోనూ బంగారు పతకాలు అందించేందుకు దాతలు, పారిశ్రామికవేత్తలు, పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విజయానికి ఎలాంటి దగ్గరిదారులు లేవని.. శ్రమ, పట్టుదల ద్వారానే విజయ తీరాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ స్వతహాగా ప్రేరణ పొందుతూ ఎదగాలని గవర్నర్ తమిళిసై పిలుపునిచ్చారు.

83వ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అడోబ్ సిఇఒ శంతన్ నారాయణ్ మాట్లాడుతూ ఉస్మానియాతో తన కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని స్పష్టం చేశారు. ఒయులో చదువుకుని ప్రపంచ అగ్రగామి సంస్థకు నాయకత్వం వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ ఉన్నతస్థాయికి ఎదిగే సామర్థ్యం ఉంటుందని.. అలాంటప్పుడు కష్టపడి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వినూత్న ఆలోచనలతో 42 యేళ్ల క్రితం అమెరికా వెళ్లానని శంతన్ నారాయణ్ చెప్పారు. మార్పును స్వీకరిస్తూ ఉద్దేశాలకు కట్టుబడి.. స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మేథోపరమైన ఆలోచనలతో ఎంచుకున్న మార్గానికి నాయకత్వం వహించేదిశగా కృషి చేయాలని శంతన్ నారాయణ విద్యార్థులకు పిలుపునిచ్చారు.


# నేటి నుంచి హైకోర్టు ఫస్ట్ కోర్టులో పేపర్‌రహిత విధానం

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** మారుతున్న టెక్నాలజీని అంది పుచ్చుకోవడంలో రాష్ట్ర హైకోర్టు ఎప్పటికప్పుడు ముందుంటోంది. ఇప్పటికే లైవ్‌లోనే న్యాయవాదులు వాదనలు వినిపించే అవకాశం కల్పించింది. దీంతో కోర్టులకు వచ్చి వాదనలు వినిపించలేని లాయర్లు ముందస్తు అనుమతితో లైవ్‌లో వాదనలు వినిపిస్తున్నారు. అంతేగాక లైవ్ విధానంతో ఇంటివద్ద టీవీల ముందు కూర్చుని కోర్టుల పనిదినాల్లో కోర్టుల పనితీరును చూసే అవకాశం ఏర్పడింది. టెక్నాలజీని వినియోగించుకోవడంలో న్యాయస్థానాలు ముందుండాలని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ఇచ్చిన ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా కోర్టుల్లో పేపర్‌లెస్ కార్యకలాపాలకు శ్రీకారం చుడుతున్నారు. సీజేఐ ఆదేశాల మేరకు హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే పేపర్ లెస్ విధానాన్ని ప్రవేశపెట్టే కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. బుధవారం తాను కూర్చునే ఫస్ట్ కోర్టులోనే ఈ విధానాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ విధానం ప్రారంభిస్తున్నట్లు న్యాయవాదులకు వారం రోజులు ముందుగానే సమాచారం ఇచ్చారు. ఆన్‌లైన్‌లోనే పిటిషన్లు వేసేందుకు వెబ్ చిరునామాను అందుబాటులోకి తెచ్చారు. మొదటి కోర్టు వ్యవహారాలన్నీ ఇకపై పేపర్‌లెస్ విధానంలోనే సాగుతాయి. దశల వారిగా అన్ని కోర్టుల్లో కూడా ఈ విధానం తీసుకురానున్నారు.

# ఎసిబి వలలో గచ్చిబౌలి విద్యుత్ శాఖ అధికారులు

## రూ.20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎడిఇ, సబ్ఇంజినీర్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 31, ప్రభాత వార్త:** విద్యుత్ శాఖలో కొనసాగుతున్న అవినీతి గుట్టు ఎంతమంది తిమింగళాలు పట్టుబడినా



ఎసిబి అధికారులకు పట్టుబడిన గచ్చిబౌలి ఎడిఇ రాము

కొనసాగుతూనే ఉంది. గతంలో హైటెక్‌సిటీ పరిధిలోని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న పలువురు అధికారులు లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు పట్టుబడగా, తాజాగా గచ్చిబౌలి ఏడిఈ, సబ్ ఇంజనీర్లు ఏసిబి అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడడం స్థానికంగా తీవ్ర సంచలనం స ృష్టించింది. విద్యుత్ మీటర్లకు సంబంధించిన ఫైలుకు క్లియరెన్స్ ఇచ్చేందుకు ఓ కాంట్రాక్టర్ వద్ద నుంచి 20 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా గచ్చిబౌలి ఏడిఈ, సబ్ ఇంజనీర్లను ఏసిబి అధికారులు మంగళవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నానక్ రాంగూడకు చెందిన రాకేశ్ సింగ్ అనే వ్యక్తి తన కొత్త ఇంటికి అవసరైన విద్యుత్ మీటర్ల కోసం మంగళ్‌హాట్ సీతారాం పేటకు చెందిన ప్రైవేటు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ బి.సందీప్‌కుమార్‌కు కాంట్రాక్టు ఇచ్చాడు. దీంతో సందీప్ కుమార్ నూతన విద్యుత్ మీటర్ల కోసం ఎస్టిమేషన్ ఫైల్ దరఖాస్తు చేసుకున్నాడు. ఈ ఫైల్‌ను గచ్చిబౌలి అడిషనల్ డివిజన్ ఇంజనీర్(ఏడిఈ) అందె రాము ఆమోదించి డిఈఈకి పంపించాల్సి ఉంది. కాగా ఫైల్‌ను ఆమోదించేందుకు ఏడిఈ రాము, అతని కార్యాలయంలో పనిచేస్తున్న సబ్ ఇంజనీర్ వీరమల్ల సోమ్‌నాథ్‌లు 20వేల రూపాయల లంచం డిమాండ్ చేశారు. దీంతో సందీప్‌కుమార్ ఎసిబి అధికారులను సంప్రదించాడు. దీంతో ఏసిబి అధికారుల సూచన మేరకు సందీప్‌కుమార్ మంగళవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో 20వేల రూపాయలను గచ్చిబౌలి ఏడిఈ కార్యాలయంలో ఇస్తుండగా, ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సందీప్‌కుమార్ ఇచ్చిన నగదును సోమ్‌నాథ్ టేబుల్ డ్రా నుంచి స్వాధీనం చేసుకున్న ఎసిబి అధికారులు పరీక్షలు నిర్వహించగా, సోమ్‌నాథ్ పట్టుబడ్డాడు. అతను ఇచ్చిన సమాచారంతో సదురు లంచం కోసం సోమ్ నాథ్‌ను అదేశించిన ఏడిఈ రామును సైతం అదుపులోకి తీసుకున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని ఇద్దరు నిందితులను అరెస్టుచేసి నాంపల్లి అడిషనల్ స్పెషల్‌జడ్జి ముందు హాజరుపరిచారు.

# డిఎస్‌సి దరఖాస్తులకు 5 వరకు ఎడిట్ ఆప్షన్లు

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ కోసం నిర్వహించనున్న డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్‌సీ)కి దరఖాస్తుల ప్రక్రియ అక్టోబర్ 28తో ముగిసిన విషయం తెలిసిందే. అయితే దరఖాస్తుల్లో దొర్లిన తప్పులను సరి చేసుకోవడానికి అభ్యర్థులకు ఎడిట్ ఆప్షన్ సౌకర్యాన్ని కల్పిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 1 నుంచి 5 వరకు ఎడిట్ ఆప్షన్‌ను ఉప యోగించుకోవచ్చని పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీదేవ సేన ఉత్తర్వులు జారీ చేశారు. అభ్యర్థులు ఈ ఎడిట్ ఆప్షన్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. దరఖాస్తుల సమయం ముగిసే సమయానికి 1,77,502 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు ప్రకటించారు. దరఖాస్తుల్లో ఎక్కువ సంఖ్యలో హైదరాబాద్ నుంచి 14,187 వచ్చాయి. వికారాబాద్ జిల్లా నుంచి 9772, నల్గొండ జిల్లా నుంచి 9041 వచ్చాయి. అతి తక్కువగా జయశంకర్ భూపాలపల్లి నుంచి 1338 దరఖాస్తులు వచ్చాయి. ఎస్‌జీటీ తెలుగు మీడియంకు 60,460 దరఖాస్తులు వచ్చాయి. అందులో ఆదిలాబాద్ జిల్లా నుంచి 3881, వికారాబాద్ నుంచి 3772 రాగా తక్కువ దరఖాస్తులు పెద్దపల్లి జిల్లా నుంచి కేవలం 390 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఉన్నందున నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహించాలని నిర్ణయించిన పరీక్షలను వాయిదా వేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 5089 ఉపాధ్యాయుల పోస్టులకు డీఎస్‌సీ నిర్వహించాలని నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే.

## మొత్తం అన్ని సబ్జెక్టులకు 1,77,502 దరఖాస్తులు
## ఎన్నికల తరువాతే పరీక్షలు

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. అప్పటి నుంచి ఎన్నికల విధుల్లో ఉండే అధికారులు డిసెంబర్ 3న జరిగే కౌంటింగ్ వరకు అదే విధుల్లో కొనసాగుతారు. ఈ నేపథ్యంలో నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహించాల్సిన డీఎస్‌సీ పరీక్షలను నిర్వహించడం కష్టంగా ఉండనున్న నేపథ్యంలో పరీక్షలను వాయిదా వేయాలని అధికారులు నిర్ణయించిన విషయం తెలిసిందే.

# కాళేశ్వరం ఎటిఎం ఏర్పాటుతో కాంగ్రెస్ వినూత్న ప్రచారం

- కాళేశ్వరం కరప్షన్‌రావు అంటూ కెసిఆర్ ఫొటోలతో ఎటిఎంల ముస్తాబు



**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో ప్రజలను చేరుకోవడానికి ఆరు గ్యారెంటీ వంటి సంక్షేమపథకాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం అసమర్థత అవినీతిని ప్రచారం చేయడానికి విన్నూత పంథాలతో ముందుకు వెళ్ళుతున్నది. కాళేశ్వరం మేడిగడ్డ కుంగుబాటును అస్త్రంగా మలుచుకొని ప్రజల్లోకి వెళ్ళడానికి విన్నూత ప్రచారం హైదరాబాద్ కేంద్రంగా మొదలు పెట్టింది. హైదరాబాద్ నగరం అంతటా కాంగ్రెస్ మంగళవారం ఉదయం లేచే వరకు కాళేశ్వరం ఏటిఎంలను ఏర్పాటు చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫోటోతో కూడిన కాళేశ్వరం ఏటిఎంను పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేయడంతో ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఫోటోతో రూపొందించిన ఎటిఎంపై కాళేశ్వరం కరప్షన్‌రావు అని ట్యాగ్‌లైన్ కూడా ముద్రించారు. ముఖ్యమంత్రికి తోడుగా కెటిఆర్, హరీష్‌రావు, సంతోష్‌రావు ఫోటోలు కూడా ఎటిఎంపై వున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపేరిట లక్షకోట్ల రూపాయలు దుర్వినియోగం ఎలా జరిగిందో వివరించే ఇతివృత్తంతో ఎటిఎం నుంచి లక్ష కోట్ల రూపాయల నోటు బయటకు వస్తున్నట్లు వుంటుంది. కాళేశ్వరం నిర్మాణంతో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలా లక్ష కోట్లను దుర్వినియోగం చేసిందో ప్రజలకు సులభంగా అర్ధమయ్యేలా ఎటిఎం రూపొందించారు. ప్రజలు ఈ ఎటిఎంలను ఆసక్తిగా తిలకిస్తున్నారు. మేడిగడ్డ వద్ద కుంగిపోయిన పిల్లరుపై ప్రజలు అక్కడ చర్చించుకుం టున్నారు. కాళేశ్వరం వల్ల అప్పు మీదపడి ఎలా దుర్వి నియోగమైందో ఆ అంశాలను బలంగా నగరంలో ప్రజలు చర్చికునేందుకు వీలు కలిగించిన వినూత్న ఆలోచన ఇది.

# దాడికి, కాంగ్రెస్‌కు సంబంధం లేదు

- దుబ్బాక అభ్యర్థి చెరుకు శ్రీనివాసరెడ్డి



గాంధీభవన్‌లో మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న దుబ్బాక అభ్యర్థి చెరుకు శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడికి కాంగ్రెస్‌కు సంబంధంలేదని సిబిఐతో విచారణ జరపాలని దుబ్బాక అభ్యర్థి చెరుకు శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ప్రభాకర్‌రెడ్డిని సిద్దిపేట సూపర్ స్పెషలిటీ ఆసుపత్రిలో చికిత్స చేయించకుండా బిఆర్ఎస్ కనుసన్నల్లో నడిచే యశోద ఆసుపత్రికి తీసుకెళ్లడం అనుమానస్పదం గా వుందని ఆయన అభిప్రాయపడ్డారు. కెసిఆర్ శవరాజకీయాలు చేస్తున్నాడని ఆరోపించారు. మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడదిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులు సరైనవికావు. 2018లో పట్టుబడిన నిందితుడు నాగేశ్వరావుతో దిగిన ఫోటోలు వున్నాయి. 2020లో ప్రెస్ రిపోర్టర్‌గా పనిచేశారు. దాడిచేసి వ్యక్తిపై విచారణ జరుపకుండా గంటలోపే సిఎం కాంగ్రెస్‌పై ఆరోపణలు చేశారు. కెసిఆర్ కుటుంబం కాంగ్రెస్‌పై బురద జల్లేప్రయత్నం చేస్తున్నది. దుబ్బాక బంద్ ప్రకటిస్తే ఎందుకు అరెస్టు చేయడం లేదు. దాడిచేసిన వ్యక్తికి దళితబంధు రాలేదు. ఇంటి నిర్మాణంకు చెందిన బకాయి మూడు లక్షలు రాలేదు మద్యంతాగి ఉన్నాడు. దీనిపై సిబిఐ విచారణ జరిపించాలి. నిందితుడు దిగిన ఫోటోలలో కనిపిస్తున్నవారు కాంగ్రెస్‌లో లేరు బిఆర్ఎస్‌లో వున్నారు. పిసిసి అధికార ప్రతినిధి సామా రామ్మోహన్‌రెడ్డి కెసిఆర్ కాంగ్రెస్‌పై అసత్యప్రచారం మానుకోవాలని డిమాండ్ చేశారు. దాడిచేసి వ్యక్తి జర్నలిస్టు సంక్షేమం కోసం ఇవ్వాల్సిన వాటి కోసం ఎంపి కార్యాలయం చుట్టుతిరిగారని దళితబంధు ఇవ్వకపోవడంతో దాడికి పాల్పడినాడని తెలుస్తుంది.

# సీనియర్ జర్నలిస్టు వై.నాగేశ్వరరావుకు ఒయు డాక్టరేట్ పట్టా

## స్నాతకోత్సవంలో ప్రదానం చేసిన అడోబ్ సిఇఓ శంతన్ నారాయణ్



మంగళవారం ఒయులో నిర్వహించిన 83వ స్నాతకోత్సవంలో అడోబ్ సిఇఒ శంతన్ నారాయణ్, విసి రవీందర్‌యాదవ్ నుంచి డాక్టరేట్ పట్టా అందుకుంటున్న సీనియర్ జర్నలిస్టు వై.నాగేశ్వరరావు

**హైదరాబాద్, అక్టోబరు 31 ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్‌ను పూర్తి చేసిన సీనియర్ జర్నలిస్టు వై నాగేశ్వరరావుకు మంగళవారం నిర్వహించిన స్నాతకోత్సవంలో పట్టాను ప్రధానం చేశారు. యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన 83వ స్నాతకోత్సవంలో అడోబ్ సీఈవో శంతన్ నారాయణ్, యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్ యాదవ్ డాక్టరేట్ పట్టాను నాగేశ్వరరావుకు ప్రదానం చేశారు. తెలుగు శాఖ నుంచి ఆధునిక తెలుగు సాహిత్యం- లౌకిక వాదంపై సమర్పించిన సిద్ధాంత గ్రంధానికి ఆయనకు డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ డాక్టర్ డి చంద్రశేఖర్‌రెడ్డి పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి నాగేశ్వరరావు సమర్పించారు. తన సిద్ధాంత గ్రంథంలో పొందు పరిచిన సాహిత్య విశ్లేషణ ద్వారా ఆధునిక తెలుగు సాహిత్యం ప్రజలను చైతన్యం చేసిందని, కుల, మత బేధాలు లేకుండా కలిసికట్టుగా ఉండే సమాజాన్ని కోరుకుందని పేర్కొన్నారు. 34 ఏళ్లుగా పాత్రికేయ వృత్తిలో ఉన్న నాగేశ్వరరావు ప్రస్తుతం వార్త జాతీయ తెలుగు దినపత్రికలో స్టేట్‌బ్యూరో చీఫ్‌గా కొనసాగుతున్నారు.

# బంద్ పిలుపుతో బాధ్యతల నుంచి తప్పుకుంటున్న ప్రభుత్వం

- విచారణ జరపాలి కాని.. విపక్షాలపై దుష్ప్రచారం చేయడం తగదు
- కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి సంఘటనను పురస్కరించుకొని అధికార పార్టీ బంద్ పిలుపు ఇవ్వడం ఒకవిధంగా శాంతిభద్రతలు నిర్వహించే బాధ్యత నుంచి తప్పుకొవడమే అని కాంగ్రెస్ శాసనసభ పక్షనేత మల్లు భట్టివిక్రమార్క ఒక ప్రకటనలో భాష్యం చెప్పారు. దుబ్బాక ఎన్నికల ప్రచారంలో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగి దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి లాంటి వ్యక్తికి సరైన భద్రత ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు అస్సలు ఉన్నాయా? అని నిలదీశారు. ఎంపిల పరిస్థితి ఈ విధంగా వుంటే ఇక సామాన్యుల దుస్థితి ఏంటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై దాడిచేసిన నిందితుడిని పట్టుకున్నారు విచారణ జరిపి నిజానిజాలు ఎందుకు రాష్ట్ర ప్రజలకు తెలియజేయడంలేదు. విచారణ జరపాల్సిన బాధ్యతను విస్మరించి ప్రతిపక్షాలపై బురదజల్లే కార్యక్రమం చేయడం తగదని ఆయన భారత రాష్ట్రసమితి పాలకులకు హితవు చెప్పారు. దర్యాప్తు సంస్థలు, పోలీ సులను మీ దగ్గర పెట్టుకొని దాడికి నిరసనగా బంద్‌కాల్ ఇస్తామని ప్రకటన చేయడం విడ్డూరంగా ఉంది. బంద్‌కాల్ పిలుపు ఎవరిపైన ఇస్తున్నారు? మీ పాలనపై మీరే ఇచ్చుకుం టున్నారా? బంద్‌పేరుతో బాధ్యతల నుంచి తప్పు కుంటున్నారా? దాడిపై సమగ్రవిచారణ జరిపి నిజానిజాలు బయట పెట్టండి. కాంగ్రెస్ ఎపుడు దాడులను ప్రోత్సహించదు కాంగ్రెస్ అంటేనే అహింసపార్టీ ఇటువంటి దాడులను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖండిస్తుంది.

# సినిమా సెన్సార్‌లన్నీ ఆన్‌లైన్

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** సినిమా సెన్సార్ సర్టిఫికెట్‌లకు సంబంధించి ఆన్‌లైన్ చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా ఆన్‌లైన్‌లోనే సినిమాల సెన్సార్ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా ఈ సినీప్రమాన్‌లో మేకర్స్ రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో కూడా ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ సెన్సార్ కోసం దరఖాస్తు చేసుకోవాని సూచించింది. ఏటా సుమారు 18 వేల చిత్రాలు సెన్సార్ సర్టిఫికెట్ కోసం కేంద్ర సెన్సార్ బోర్డుకు వస్తుంటాయని, అన్ని సినిమాలు చూడాలంటే సభ్యులకు సమయం పడుతుందని తెలిపింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మాతలు కూడా తమ సినిమాలకు ముందు సెన్సార్ ఇవ్వాలని కోరరాదని స్పష్టం చేసింది.

# టి.నాబ్‌కు చిక్కిన డ్రగ్ స్మగ్లర్




టి.నాబ్‌కు చిక్కిన డ్రగ్ స్మగ్లర్

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) అధికారులు మరో డ్రగ్ స్మగ్లర్‌ను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి ఎండిఎంఎ డ్రగ్‌తో పాటు చరస్‌ను కూడా జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టి.నాబ్ ఎస్‌పి గుమ్మి చక్రవర్తి మంగళవారం మీడియాకు వెల్లడి ంచారు. మలక్‌పేట్‌లోని వాహీద్‌నగర్‌కు చెందిన మహమ్మద్ షాహిద్ అలీ (27) కార్ల మెకానిక్‌గా వున్నాడు. అయితే తన ఆదాయం అంతంత మాత్రంగానే వుండడంతో ఇతను దారితప్పి డ్రగ్స్ స్మగ్లర్‌గా మారాడు. రెండేళ్లుగా ఇతను జంట నగరాలలో మాదకద్రవ్యాలను స్మగ్లింగ్ చేయడంతో పాటు అమ్మసాగాడు. తనకు తెలిసిన వ్యక్తుల నుంచి పెద్ద మొత్తంలో ఎండిఎంఎతో పాటు చరస్‌ను తక్కువ ధరకు కొంటూ దానిని చిన్నపాటి ప్యాకెట్లుగా మారుస్తూ ఎక్కువ ధరకు బాగా తెలిసిన వారికి అమ్మసా గాడు. కాగా షాహిద్ అలీకి సంబందించి సమాచారం అందుకున్న టి.నాబ్ అధికారులు మలక్‌పేట్ పోలీసులతో కలిసి సోమవారం రాత్రి మలక్‌పేట్ ప్రాంతంలో ఇతని అడ్డాపై దాడిచేశారు. ఈ సందర్భంగా షాహిద్ అలీ 14 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్‌తో పాటు 20 గ్రాముల చరస్‌తో దొరికిపోయాడు. నిందితుడిని అరెస్టు చేసిన పోలీ సులు అతని వద్ద వున్న సెల్‌ఫోన్‌ను కూడా జప్తు చేసి అందులోని వివరాల ఆధారంగా మరింత సమాచారం కోసం ఆరా తీయసాగారు. పట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం మలక్‌పేట్ పోలీసులకు అప్పగించారు.

# డిజిపి కార్యాలయంలో జాతీయ ఐక్యతా దినోత్సవం

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** సర్దార్ వల్లభభాయి పటేల్ జయం తి పురస్కరించుకుని మంగళవారం దేశవ్యాప్తంగా జరిగిన జాతీయ ఐక్యతా దినోత్సవం (ఏక్తా దివస్) డిజిపి కార్యాలయంలోనూ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రైల్వే పోలీసు విభాగం అదనపు డిజి శివధర్‌రెడ్డి, పోలీసు పర్సనల్ విభాగం అదనపు డిజి సౌమ్యా మిశ్రాలు డిజిపి కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది చేత ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.

డిజిపి కార్యాలయ కాన్ఫరెన్స్‌హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. దేశాన్ని ఐక్యంగా వుంచేందుకు తామంతా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, అంతర్గత భద్రతను కాపాడతామని అందరిచేత ఇద్దరు అధికారులు ప్రతిజ్ఞ చేయించారు.



డిజిపి కార్యాలయంలో జరిగిన జాతీయ ఐక్యతా దినోత్సవంలో పాల్గొన్న అదనపు డిజిలు శివధర్‌రెడ్డి, సౌమ్యామిశ్రా తదితరులు

# సభలు, సమావేశాలు, ర్యాలీలకు ముందస్తు అనుమతి అవసరం

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** ఎన్నికల సందర్భంగా నగరంలో సభలు, సమావేశాలు ర్యాలీలకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ అన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా మంగళవారం జీహెచ్ఎంసి కార్యాలయంలో డిప్యూటీ డిఈఓ అనుదీప్ దురిశెట్టితో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల నియమావళిలో భాగంగా రాజకీయ పార్టీలు ఇతర పార్టీల పాలసీలు, కార్యక్రమాలను, గత రికార్డులను, పనులను విమర్శించవచ్చన్నారు. నోటిఫికేషన్ తేదీ నుంచి ఎనికలు పూర్తయ్యే వరకు రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని తెలిపారు. ప్రచారంలో భాగంగా అన్ని రాజకీయ పార్టీ సువిధ యాప్ ద్వారా ముందస్తు పర్మిషన్ తీసుకోవాలన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించే స్థలం, సమయం తదితర వివరాలను స్థానిక పోలీసు అధికారులకు తెలియజేయాలన్నారు. లౌడ్ స్పీకర్లకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. ఎవరైనా సభలో ఆటంకం కలిగించిన పోలీసు అధికారుల సహాయం తీసుకోవాలన్నారు. ప్రచారంలో పాల్గొనే

**హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్**

కార్యకర్తలు బ్యాడ్జెట్, ఐడెంటీ కార్డులు కలిగి ఉండాలన్నారు. రాజకీయ నాయకులు పంపిణీ చేసే ఓటరు స్లిప్‌లో ఎటువంటి సింబల్‌గాని, పార్టీ గుర్తుకానీ ఉండకూడదన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు రాజకీయ నాయకులు ఎలక్షన్ కమిషన్ పరిశీలకులకు, రిటర్నింగ్ అధికారికి జోనల్, సెక్టార్ మెజిస్ట్రేట్లకు సిఈఓ, ఈసిఐకు ఫిర్యాదు చేయాలన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు ప్రచారంలో కుల, మత, వర్గాలపై ఓటర్లను ఓట్లు అడుకూడదన్నారు. కుల, మత, భాషలను రెచ్చగొట్టే విధగా ప్రసంగాలు చేయకూడదన్నారు. ప్రార్థన స్థలంలో ఎటువంటి ప్రచారం నిర్వహించకూడదన్నారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్లలోపు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఓటర్లకు ఉచితాలు అందించకూడదన్నారు. పోలింగుకు 48గంటల ముందు ఎటువంటి ప్రచారం నిర్వహించ కూడదన్నారు. ఏజెంట్లు, అభ్యర్థులు, పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లకూడదన్నారు. ఇతర పార్టీల పోస్టర్లను తొలగించరాదన్నారు. రాత్రి 10గంటల నుంచి ఉదయం 6గంటల వరకు లౌడ్ స్పీకర్లను ఉపయోగించరాదన్నారు. నవంబరు 3వ తేదిన రిటర్నింగ్ అధికారులు ఫారం.1 ద్వారా నోటిఫికేషన్ జారీ చేసి నామినేషన్లను స్వీకరణ చేపడతారన్నారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు తీసుకోవచ్చున్నారు. నవంబరు 3 నుంచి నవంబరు 10వ తేది వరకు పనిరోజులలో నామినేషన్ల స్వీకరణ జరుగుతుందన్నారు. అఫిడవిట్‌లోని అన్ని కాలమ్స్‌ను తప్పనిసరిగా నింపాలని, అభ్యర్థి నామినేషన్‌తో పాటు ఎలక్టోరల్ పేరుతో ఉన్న కాపీని జత చేయాలన్నారు. ఫోటోలో ఉన్న అభ్యర్థి గుర్తింపు పొందిన జాతీయ పార్టీ గానీ, రిజిస్ట్రేషన్ పార్టీ చెందిన వరైతే ఒకరు మాత్రమే ప్రపోజ్ చేయాలన్నారు. ఇండిపెండెంట్‌లకు పది మందికి ప్రపోజ్ చేయాలన్నారు. నామినేషన్ వేసేటప్పుడు ఆర్ఓ కార్యాలయంలో అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే ఉంటుందన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు తమ క్రిమినల్ రికార్డులను, పేరున్న న్యూస్‌పేపర్లు, టీవీ చానల్స్‌లో పబ్లిష్ చేయాలన్నారు. అభ్యర్థితో పాటు మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ప్రతి ఇంటికి ఫ్రొమ్ టు బి ఓటర్ అనే స్టిక్కర్లను అతికిస్తున్నట్లు తెలిపారు. నామినేషన్ సందర్భంగా ఆర్ఓ కార్యాలయం వద్ద హెల్ప్‌డెస్కులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



తెలంగాణ భవన్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్

## బిఆర్ఎస్‌లో చేరిన నాగం జనార్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి

### గులాబీ కండువా కప్పిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 31:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది రాజకీయాలు చాలా రసవత్తరంగా మారుతున్నాయి. ముఖ్యంగా పలువురు నేతలు పార్టీలు మారుతున్నారు. తాజాగా నాగర్‌కర్నూల్ టికెట్ తనకు దక్కలేదని నాగం జనార్దన్‌రెడ్డి, జూబ్లీహిల్స్ టికెట్ తనకు దక్కలేదని విష్ణువర్ధన్‌రెడ్డి లు కాంగ్రెస్ పార్టీకే ఇటీవలే రాజీనామా చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నాగం జనార్దన్‌రెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డిలతోపాటు కరీంనగర్ నేత జైపాల్‌రెడ్డి కూడా తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కెసిఆర్ వీరితో పాటు వీరి అనుచరులకు గులాబీ కండువాలలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తన మిత్రుడు నాగం జనార్దన్‌రెడ్డి, యువనేత విష్ణువర్దన్‌రెడ్డికి హృదయపూర్వకంగా బిఆర్ఎస్‌లోకి స్వాగతం పలుకుతున్నట్లు చెప్పారు. నాగం జనార్దన్‌రెడ్డి 1969 ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లారని ఆయన గుర్తు చేశారు. పార్టీలోకి రావాలని ఆహ్వానం పలికితే నాగం అంగీకరించారని చెప్పారు. తెలంగాణ, హైదరాబాద్‌లోని సామాన్య ప్రజల కోసం పోరాడిన నాయుకుడు పి.జనార్దన్‌రెడ్డి(పిజేఆర్) అని కెసిఆర్ అన్నారు. ఆయన వ్యక్తిగతంగా తనకు మిత్రుడని చెప్పారు. పిజేఆర్ కుమారుడు విష్ణువర్దన్‌రెడ్డి పార్టీలో చేరడం సంతోషమన్నారు. నాగ, విష్ణువర్దన్‌రెడ్డి భవిష్యత్ తన బాధ్యత అని ఈ సందర్భంగా కెసిఆర్ చెప్పారు. ఈసారి పాలమూరులో 14కి 14 సీట్లు గెలిచేందుకు నాగం జనార్దన్‌రెడ్డి కృషి చేయాలని సూచించారు. అందరూ అప్రమత్తంగా ఉండి... ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధించడం కోసం ప్రయత్నించాలని కెసిఆర్ దిశానిర్దేశం చేశారు.

## బిఆర్ఎస్ ఒత్తిళ్లకు తలొగ్గుతున్న ఎన్నికల అధికారులు

### ఎఐసిసి సభ్యుడు నిరంజన్

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** తెలంగాణలో అధికార బిఆర్ఎస్ పార్టీ ఒత్తిళ్ళకు లొంగి ఎన్నికల సంఘం పనిచేస్తుందని ఏఐసిసి సభ్యులు, కాంగ్రెస్ ఎన్నికల సమన్వయ సంఘం ఛైర్మన్ నిరంజన్ ఆరోపించారు. మంగళవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ అధికార బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని యథేచ్ఛగా ఉల్లంఘిస్తుంటే కనీసం అడ్డుకట్టవేడయంలేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల సంఘంకు పలుపర్యాయాలు ఫిర్యాదు చేసినా కంటి తుడుపు విచారణ చేసి బిఆర్ఎస్ ప్రతి నిధులు ఏదిచెబితే అదే రిపోర్టులో రాసుకొని ప్రవర్తనా నియమావళి పకడ్బందిగా ఆచరిం చ డంలో విఫలమైందని ఆరోపించారు. సిఇసి రాజీవ్‌కుమార్‌కు ఆయన ఫిర్యాదులతో కూడిన లేఖను పంపినట్లు తెలిపారు.

## ఎల్ఐసి ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా స్వచ్ఛతా ఫ్రీడమ్ రన్




**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** క్లీన్ ఇండియా, హెల్తీ అనే థీమ్‌తో ఫిట్ ఇండియా స్వచ్ఛతా ఫ్రీడమ్ రన్‌ను ఎల్ఐసి నిర్వహించింది. హైదరాబాద్‌లో ఈ స్వచ్ఛతా ఫ్రీడమ్ రన్‌ను ఎల్ఐసీ హైదరాబాద్ జోనల్ మేనేజరు ఎల్‌కే శ్యాంసుందర్ సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ రన్ మింట్ కాంపౌండ్, ఐమాక్స్, లుంబినీ పార్క్ మీదుగా ఎల్ఐసీ జోనల్ కార్యాలయానికి చేరింది. హైదరాబాద్ డివిజనల్ కార్యాలయానికి చెందిన సుమారు 300 మంది సిబ్బంది ఈ ఫ్రీడమ్ రన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ ఫిట్ ఇండియా ప్రాముఖ్యతను గూర్చి వివరించారు. ఈ ఏడాది నుండి విజిలెన్స్ అవగాహన వారోత్సవాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం ప్రారంభమైన విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నవంబరు 5వ తేదీ వరకూ అవినీతికి నో చెప్పండి, దేశానికి కట్టుబడండనే నినాదంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉద్యోగులందరూ పాటించాని సూచించారు. విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలతో అవినీతిని ఎదుర్కోవడానికి, అవినీతి రహిత నిర్మాణానికి దోహద పడుతుందని చెప్పారు. అనంతరం కేంద్ర విజిలెన్స్ కమిషన్ ద్వారా పంపిణీ చేయబడిన సమగ్రత ప్రతిజ్ఞ సంస్థ ఉద్యోగులతో చేయించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ సీనియర్ అధికారులు పి రమేష్‌బాబు, ఆర్ సతీష్‌బాబు, రాజేష్ భరద్వాజ్, ఉతుప్ జోసెఫ్, ఎంఎంపి శ్రీనివాసరావు, రాజీబ్ బిస్వాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖేష్ అంబానీకి ఆగని బెదరింపులు

### ఈసారి రూ.400 కోట్లు ఇవ్వాలని డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆసియా కుబేరుడు ముఖేష్ అంబానికి బెదిరింపులు ఆగడం లేదు. ఇంతకు ముందు ఐదు రోజుల వ్యవధిలో ముఖేష్ అంబానికి రెండు సార్లు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపులు రావడం తెలిసిందే. ఈ సందర్భంగా 20 కోట్ల రూపాయల నుంచి 200 కోట్ల రూపాయల వరకు డిమాండ్ చేయడం తెలిసిందే. అయితే ఈసారి ఏకంగా 400 కోట్ల రూపాయలు ఇవ్వాల్సిందేనని దుండగులు ఆయనకు మెయిల్ పంపి సంచలనం సృష్టించారు. ఈ నెల 27వ తేదీన ఓ వ్యక్తి ముఖేష్ అంబానికి మెయిల్ చేసి తనకు వెంటనే 20 కోట్ల రూపాయలు కావాలని లేకుంటే చంపుతానని బెదిరించాడు. దీనిపై ముఖేష్ అంబాని భద్రతా అధికారులు చేసిన ఫిర్యాదు మేరకు ముంబాయిలోని గామ్‌దేవి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. దీని తరువాత ఈ నెల 28వ తేదీన మరో వ్యక్తి ముఖేష్ అంబానికి బెయిల్ చేసి తనకు 200 కోట్ల రూపాయలు కావాలని డిమాండ్ చేశాడు. దీనిపైనా పోలీసులు కేసు నమోదు చేశారు. కా గా మంగళవారం నాడు ముఖేష్ అంబానికి మరో మెయిల్ వచ్చింది. ఈసారి మెయిల్ పంపిన వ్యక్తి ఏకంగా 400 కోట్ల రూపాయలు డిమాండ్ చేశాడు. ఈ బెదిరింపు మెయిల్‌పైనా పోలీసులు విచారణ చేబట్టారు. ఈ మూడు మెయిల్స్ పంపిన వ్యక్తి ఒక్కడే అయి వుంటాడని భావిస్తున్న పోలీసులు ఆ దిశగా విచారణ చేబట్టారు. ఈ కేసును ముంబాయి సైబర్ విభాగం అధికారులు విచారణ చేయసాగారు.

గత ఏడాది కూడా ముఖేష్ అంబానికి ఇదే తరహాలో బెదిరిం పు కాల్స్ రాగా దీనిపై విచారి ంచిన పోలీసులు బిహార్‌కు చెందిన ఓ వ్యక్తిని అరెస్టు చేయడం తెలిసిందే. అప్పట్లో బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తి ఆ తరువాత బెయిల్‌పై విడుదల కాగా అతనే తాజా బె దిరింపులకు పాల్పడి వుంటాడనే కోణంలోనూ పోలీసులు విచారిస్తున్నారు.

## ట్యాపింగ్‌పై మాకేం భయం లేదు.. కావాలంటే నా ఫోన్ ఇస్తా: రాహుల్



**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** అదానీ వ్యవహారాన్ని తెరపైకి తీసుకురాగానే దర్యాప్తు సంస్థలను, నిఘా కార్యకలాపాలను కేంద్రప్రభుత్వం రంగంలోకి దించినట్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. తన కార్యాలయ సిబ్బంది సహా పలువురు ప్రతిపక్ష నేతలు ఐఫోన్లకు హ్యాకింగ్‌కు సంబంధించిన హెచ్చరికలు రావడంపై ఆయన ఈ మేరకు స్పందించారు. 'మాకేం భయం లేదు..మీరు ఎన్ని ఫోన్‌లు ట్యాపింగ్ చేయాలనుకుంటే అన్ని చేయండి. ఫర్వాలేదు. కావాలంటే నా ఫోన్ కూడా ఇస్తాను' అని రాహుల్ వ్యాఖ్యానించారు. అదానీ వ్యవహారంలో బిజెపి ప్రభుత్వం తప్పుదోవ పట్టించే రాజకీయాలకు పాల్పడుతోందని రాహుల్ విమర్శించారు. దేశంలో అదానీదే అధిపత్యమని, ఆ తర్వాతే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షాలని పేర్కొన్నారు. అధికారం మరొకరి చేతుల్లో ఉందని వ్యాఖ్యానించారు. అదానీ వ్యవహారాన్ని లేవనెత్తగానే తమపై నిఘా కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఐఫోన్ హ్యాకింగ్ అలర్ట్‌పై ప్రతిపక్షాల ఆరోపణలను బిజెపి ఖండించింది. ప్రభుత్వంపై నిరాధార, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పార్టీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. ప్రభుత్వంపై ఆరోపణలు చేసే బదులు ఈ వ్యవహారాన్ని ఆపిల్ సంస్థ దృష్టికి తీసుకెళ్లాలని, కేసులు దాఖలు చేయాలని సూచించారు. ప్రతిపక్ష నేతల ఆరోపణలపై ఆపిల్ సంస్థ స్పష్టత ఇవ్వాల్సి ఉందన్నారు. గతంలో పెగాసస్ వ్యవహారంపై దర్యాప్తు చేసేందుకు సుప్రీంకోర్టు నియమించిన కమిటీ ముందు రాహుల్ గాంధీ తన ఐఫోన్‌ను డిపాజిట్ చేయడానికి నిరాకరించారన్న అంశాన్ని గుర్తుచేశారు.

## నా సోషల్ మీడియా అకౌంట్స్ హాక్ చేశారు

### మంత్రి కెటిఆర్ నా అకౌంట్స్‌ను రికవరీ చేయించాలి

### బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ



మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** నా ఒక్క సోషల్ మీడియా పేజ్ నొక్కితే సిరిసిల్లా, తెలంగాణలోని లక్షల అకౌంట్‌లలోని సిరిసిల్లాలో మంత్రి కెటిఆర్ అక్రమాలు బయటకు వస్తాయని, సిరిసిల్లాలో కాషాయ జెండాను ఎగురవేస్తామని బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాణిరుద్రమ పేరుతో ఉన్న ఫేస్‌బుక్‌ను హాకింగ్ చేశారన్నారు. అదే పేరుతో ఉన్న నా ఇన్‌స్ట్రాగ్రామ్ అకౌంట్‌ను డెలిట్ చేశారన్నారు. ఐటి మినిస్టర్‌గా ఉన్న కెటిఆర్ ఆధ్వర్యంలో ఐటి హబ్ కేంద్రంగా ప్రతిపక్షాల నాయకులు కార్యకర్తలపై ఈ విధంగా దాడి చేసి మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సిరిసిల్లా బిజెపి అభ్యర్థి అయిన తాను సిరిసిల్లాలో కెటిఆర్ చేసిన దుర్మార్గాలను వారి బంధువుల చేసే మాఫియాను అభివృద్ధికి నోచుకోని ప్రజల కష్టాలను నా సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా బయట ప్రపంచానికి చూపించే అవకాశం ఉంటుందన్నారు. అందుకే తన అకౌంట్‌ను హాక్ చేశారన్నారు. హాక్ చేసిన వారిని వెంటనే గుర్తించి నా అకౌంట్ రికవరీ చేయాల్సిందిగా బిజెపి లీగల్ సెల్, ఐటి సెల్ ఆధ్వర్యంలో డిజిపికి, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## మా ఫోన్లను హ్యాక్ చేయడం రాజకీయ హక్కుల ఉల్లంఘనే

### 'ఎక్స్' వేదికపై రేవంత్ ట్వీట్

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** స్టేట్ స్పాన్సర్డ్ అటాకర్ల దాడితో విపక్షపార్టీల నేతల ఫోన్లను ముఖ్యంగా ఐఫోన్‌లను హ్యాక్ చేయడం ముమ్మాటికీ వ్యక్తిగత గోప్యత, మానవగౌరవం, రాజకీయ హక్కుల ఉల్లంఘనేనని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. స్పైవేర్ ఉయోగించి ఐఫోన్ హ్యాక్‌చేస్తున్నారని యాపిల్ కంపెనీ జారీచేసిన హెచ్చరికపై టి పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికపై స్పందించారు. ఋజుమార్గంలో వుండే మేం దేనికి భయపడం ప్రజల హక్కులు, న్యాయం కోసం పోరాడడమే కాంగ్రెస్ పార్టీ ఏకైక ప్రాధాన్యత అని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విపక్షనేతల ఐఫోన్‌లను కూడా హాక్‌చేసే సాంకేతిక పరికరాలను సమకూర్చుకోవడంపై ఎక్స్ వేదికగా తీవ్ర అభ్యతరం తెలిపారు. తన ఫోన్‌కు వచ్చిన హ్యాక్ మెసేజ్ సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను ఎక్స్‌లో రేవంత్ రెడ్డి పంచుకున్నారు. దేశవ్యాప్తంగా విపక్షనేత ఐఫోన్లపై హ్యాకింగ్‌కు పాల్పడుతున్నారంటూ యాపిల్ నుంచి తమకు వార్నింగ్ మెసేజ్‌లు వస్తున్నాయని పలువురు ప్రతిపక్ష ఎంపిలు ఆరోపించారు. తమ ఫోన్లపై ప్రభుత్వం దాడులకు పాల్పడుతోందని సంబంధిత మెసేజ్‌లో ఉందన్నారు. తమఫోన్ల హ్యాక్‌కు గురై డేటా చోరి జరిగే అవకాశం ఉందని యాపిల్ తమను హెచ్చరించిందని తెలిపారు. యాపిల్ నుంచి వచ్చిన వార్నింగ్ స్క్రీన్ షాట్లను ఎక్స్‌లో పోస్టుచేశారు. అధికార పార్టీలు స్పైవేర్‌ని ఉపయోగించి తమ ఫోన్‌లను అక్రమంగా హ్యాక్‌చేస్తున్నారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఇది ముమ్మాటికీ వ్యక్తిగత గోప్యత, మానవగౌరవం రాజకీయ హక్కుల ఉల్లంఘనేనని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హ్యాకింగ్‌లు ట్యాపింగ్‌లు ఇవి ఏవీ కూడా తమను అడ్డుకోవని తమ చివరి శ్వాసవరకు తెలంగాణ ప్రజల కోసం రాజీలేకుండా పోరాడుతున్నట్లు తెలిపారు. దేశంలోని ప్రతిపక్ష నేతలకకు యాపిల్‌నుంచి వార్నింగ్ మెసేజ్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నాయకులతోపాటు ఇతర నేతలకు కూడా ఇలాంటి మెసేజ్ అందాయని రాహుల్ తెలిపారు. మరోవైపు ఈ హ్యాక్ మెసేజ్‌లపై యాపిల్‌సంస్థ స్పందించింది. స్టేట్ స్పాన్సర్డ్ అటాకర్లదాడి ఎవ్వరికి ఆపాదించమని తెలిపింది. ఈదాడులు చేసేవారు అధునాతంగా ఆలోచిస్తారు. కాలక్రమేణా ఆ దాడులు పెరగొచ్చని పేర్కొంది. తరుచూ దాడులను గుర్తించడం కష్టమైన పని అని తెలిపింది. అయితే కొన్ని బెదిరింపు నోటిఫికేషన్లు తప్పుగా ఉండొచ్చని కొన్నింటిని పసిగట్టలేక పోవచ్చని యాపిల్ వెల్లడించింది.

## ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసింది కాంగ్రెస్ గూండాలే

### ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** మెదక్ ఎంపి, సిద్దిపేట జిల్లా దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం ఘటనపై ఆధారాలు ఇదిగో అంటూ మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. దీనికి వెనుక ఏ పార్టీ, ఎవరు ఉన్నారనేది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారన్నారు. ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసింది కాంగ్రెస్ గుండానే అంటూ ఆ పార్టీ కండువాతో ఉన్న నిందితుడి ఫోటోలను పోస్టు చేశారు. ఇంకా ఆధారాలు కావాలా అని రాహుల్‌గాంధీని కెటిఆర్ ప్రశ్నించారు.

## రెండు నెలల్లో అందుబాటులో యాదాద్రి విద్యుత్

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** తెలంగాణలోని యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం ఈ ఏడాది డిసెంబరు నాటికి రెండు యూనిట్లు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 5/800 మెగావాట్లు కలిగిన మొత్తం 4,000 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యాదాద్రి థర్మ్ విద్యుత్ కేంద్రం (వైటీపీఎస్) మొదటి రెండు యూనిట్లను డిసెంబరు నెలలో ప్రారంభించేందుకు కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వీటి వివరాలను వెల్లడించింది. జూలై 31వ తేదీ నాటికి ఐదు యూనిట్ల పని వ్యవధి 72 శాతం మరియు 81 శాతంగా ఉంది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మొదటి రెండు యూనిట్లు 2021 అక్టోబరు నాటికి, మూడవ, నాల్గవ యూనిట్లు 2022 జూన్ నెల నాటికి, ఐదవ యూనిట్ 2022 అక్టోబరు నెల నాటికి పూర్తి కావాల్సి ఉంది. అయితే వీటికి సంబంధించి పనులు పూర్తి కానందున కొత్త కమిషనింగ్ షెడ్యూల్‌ను ప్రకటించింది. మొదటి రెండు యూనిట్లు 2023 డిసెంబరు నెల నాటికి, మూడు, నాల్గవ యూనిట్లు వరుసగా 2024 అగస్టు నెల నాటికి, ఐదవ యూనిట్ 2025 ఏప్రిల్ నెల నాటికి పూర్తవుతాయని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు.

## ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం

### ఇసి నోటిఫికేషన్ జారీ

### నేడు రాష్ట్రానికి రానున్న కేంద్ర ఇసి బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 31:** దేశ వ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 7 నుంచి మొదలుకొని నవంబర్ 30 వరకు పలు దఫాల్లో ఆయా రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం విధిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం నాడు నోటిఫికేషన్ జారీ చేసింది. నవంబర్ 7వ తేదీ ఉదయం 7 గంటల నుంచి నవంబర్ 30 వరకు సాయంత్రం 6-30 గంటల వరకు ఆ నిషేధం అమల్లో ఉంటుందని తెలిపింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం, ప్రచారం చేయడం, ఫలితాలు ప్రచురించడం వంటివి చేయరాదని ఎన్నికల సంఘం పేర్కొంది. ఎవరైనా నిబంధనల్ని ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉంటుందని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే చత్తీస్‌గఢ్‌లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా... నవంబర్ 7న తొలిదశ పోలింగ్, నవంబర్ 17న రెండో దశ పోలింగ్ నిర్వహించనున్నారు. మిజోరంలో నవంబర్ 7, మధ్యప్రదేశ్‌లో నవంబర్ 17, రాజస్తాన్‌లో నవంబర్ 25, తెలంగాణలో నవంబర్ 30న పోలింగ్ జరగనుంది.

నోటిఫికేషన్ గడువు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో ఎన్నికల ఏర్పాట్లను కేంద్ర ఎన్నికల సంఘం సమీక్షించనుంది. ఇందుకోసం ఈసీ బృందం బుధవారం రాష్ట్రానికి రానుంది. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్లు నితీశ్ వ్యాస్, ధర్మేంద్ర శర్మతో కూడిన బృందం రెండు రోజుల పాటు హైదరాబాద్‌లో పర్యటించనుంది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, అధికారులతో సమావేశం కానున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల అధికారులతో సమావేశం కానున్న ఈసీ బృందం... తనిఖీలు, స్వాధీనాలపై సమీక్షించనుంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పొరుగు రాష్ట్రాల సిఎస్‌లు, డిజిపిలు, అధికారులతో గురువారం వర్చువల్ ద్వారా సమీక్ష నిర్వహించనున్నారు. ఎన్నికలు సజావుగా సాగేం దుకు తీసుకోవాల్సి న చర్యలు, సరిహద్దుల్లో చెక్‌పోస్టులు, తనిఖీలు తదితరాలపై చర్చించనున్నారు.

## విద్యార్థుల యూనిఫామ్స్‌కు స్టిచ్చింగ్ నిధుల విడుదల

### రూ. 24.25 కోట్లు మంజూరు.. ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందజేసిన యూనిఫామ్స్‌కు సంబంధించిన స్టిచ్చింగ్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఉన్న 24,27,391 మంది విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్‌ను అందజేసిన విషయం తెలిసిందే. వాటికి సంబంధించిన స్టిచ్చింగ్(కుట్టు) నిధులను మంజూరు చేశారు. వీటికి సంబంధించిన నిధులను విడుదల చేస్తూ పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## రామగుండంలో 5.71 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రామగుండం ఎరువుల కర్మాగారంలో ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరు నెలాఖరు వరకూ 5.71 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి జరిగింది. ఇందులో తెలంగాణలో 2.22 లక్షల టన్నులను సరఫరా చేసింది. అలాగే కర్నాటక రాష్ట్రానికి 1.13 లక్షల టన్నులు, ఆంధ్రప్రదేశ్‌కు 77 వేల టన్నులు, తమిళనాడుకు 53 వేల టన్నులు, మహారాష్ట్రకు 54 వేల టన్నులు, చత్తీస్‌ఘడ్‌కు 48 వేల టన్నులను సరఫరా చేసింది.

## ఎన్నికల ప్రచారంలో ముందున్నాం

● బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** తెలంగాణాలో ఎన్నికల ప్రచారంలో తాము ముందున్నామని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బుధవారం తెలంగాణ, రాజస్థాన్ అభ్యర్థుల లిస్టులను ఫైనల్ చేస్తామన్నారు. బిసి అభ్యర్థిని సిఎం చేస్తామని అమిత్ షా చేసిన ప్రకటనపై అనూహ్య స్పందన వస్తుందన్నారు. మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నామన్నారు. విచారణ జరిపించి బాధ్యుతలను కఠినంగా శిక్షించాలన్నారు. భౌతికాదులను ఖండిచేస్తున్నామన్నారు. మాజీ ఎంపి వివేక్ వెంటకస్వామిపై గత ఆరు నెలల నుంచి మీడియాలో ప్రచారం జరుగుతుందని, కానీ వివేక్ బిజెపిలో ఉంటారన్నారు. మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉండి చక్కటి మ్యానిఫెస్టో ఇచ్చామన్నారు. ఇక కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎందుకు మాట మార్చాతో ఆయననే అడుగాలన్నారు. జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ విదేశాల నుంచి రాగానే ఎక్కడెక్కడ పోటీ అనేది స్పష్టత వస్తుందన్నారు. తెలంగాణలో జనసేతో పొత్తు ఉంటుందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మజ్లీస్ నేతృత్వంలో బిజెపిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. మూడోసారి మోడి ప్రధాని కాకుండా ఈ పార్టీలు కుట్ర చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లలో చీలిక తెచ్చేందుకు కాంగ్రెస్‌ను బిఆర్ఎస్ పావుగా వాడుకుంటుందన్నారు.



కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల డిఎన్ఏ ఒక్కటే అన్నారు. కుటుంబ వారసత్వ రాజకీయాలకు పర్యాయ పదాలు కాంగ్రెస్, బిఆర్ఎస్ వ్యాఖ్యలు అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు కలిసి గేమ్ ఆడుతున్నాయన్నారు. బిజెపిని బూచిగా చూపిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక నుంచి తెలంగాణాకు డబ్బులు తెస్తుందన్నారు.

# నితిన్ ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్

హీరో నితిన్, యంగ్ బ్యూటీ శ్రీలీల ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్.. వక్కంతం వంశీ రచన, దర్శకత్వంలో తెరకెక్కుతోంది. యాక్షన్‌ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. డిసెంబర్ 8న ఈచిత్రం విడుదల కానుంది.. ఈసినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రానికి మంచి స్పందన వచినచంది.. తాజాగా టీజర్‌ను యూనిట్



విడుదల చేసింది.. ఈ టీజర్‌కు ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది. ఇప్పటి వరకూ 3 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించింది.. యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది.. రాజశేఖర్, సుదీప్ నాయర్, రావు రమేష్ తదితరులు నటిస్తున్నారు. హారీష్‌జయరాజ్ సంగీతం అందిస్తున్నారు.

# ఇండియా సినిమాటిక్ క్యాపిటల్‌గా హైదరాబాద్ అభివృద్ధిచెందుతుంది

## 'ఇండియా జాయ్ సినిమాటిక్ ఎక్స్‌పో'లో నాగార్జున

ఇండియా జాయ్ , ఫ్లయింగ్ మౌంటెయిన్ కాన్సెప్ట్స్ సమర్పణలో సినిమాటిక్ ఎక్స్‌పో కార్యక్రమం హైదరాబాద్‌లోని నోవాటెల్‌లో జరిగింది.. సినీ రంగానికి చెందిన 24 శాఖలకు చెందిన సరికొత్త సాంకేతికతను అందరికీ తెలియజేసే పరిచయ వేదికగా సినిమాటిక్ ఎక్స్‌పో నిలిచింది.. ఈ ఏడాది జరిగిన సినిమాటోగ్రఫీ, ప్రొడక్షన్ డిజైనింగ్, విఎఫ్ఎక్స్, స్పెషల్ ఎఫెక్ట్స్ రంగాలకు చెందిన సరికొత్త టెక్నాలజీని పరిచయం చేశారు.. టాలీవుడ్ స్టార్ హీరో కింగ్ నాగార్జున అక్కినేని ముఖ్యఅతిథిగా పాల్గొనానరు.. ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్ తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీస్, కామర్స్ ఐటి డిపార్ట్‌మెంట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, సినిమాటికా ఎక్స్‌పో ఫౌండర్, తెలుగు సినిమాటోగ్రఫీ అసోసి యేషన్ ప్రెసిడెంట్ పిజి విందా, రోటో మేకర్ ఫౌండర్ మైక్, గ్రీన్ గోల్డ్ చీఫ్ మార్కెటింగ్ హెడ్ భరత్, కంట్రీ హెడ్ ఫర్ టెక్నికల్ బిరేన్ గోస్, జయేష్‌రంజన్ పీజీ విందా నిర్మాత సుప్రియ, తదితరులు పాల్గొన్నారు. 'కింగ్' నాగార్జున మాట్లాడుతూ, ఇపుడు రోజు రోజుకూ టెక్నికల్‌గా ఎన్నో మార్పులు వస్తున్నాయని, నన్ను ఈ కార్యక్రమానికి పిలవటం ఆనందంగా ఉందన్నారు. 1974లో అన్నపూర్ణ స్టూడియెస్‌ను ప్రారంభించామని, నెలకు ఒక షూటింగ్ జరిగితే చాలనుకున్నామని, అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నోరకాల పరిణామాలు వచ్చాయన్నారు.. ఎంతో మారిందన్నారు.. హైదరాబాద్ అనేది సినిమా పరిశ్రమకు రాజధానిగా మారనుందని అనానరు..సౌత్ ఫిల్మ్స్‌ను ఇండియా అంతా ఫాలో అవుతోందని అన్నారు. నాగ్ అశ్విన్ వంటి అద్భుతమైన దర్శకుడు సత్తాను చాటుకున్నారని అన్నారు. మేం ఆస్కార్ వరక వెళ్లాం.



ఇండియా జాయ్ వారి గ్రాఫ్ అద్భుతంగా పెరుగుతూ వస్తోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం , పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ , కార్యదర్శి జయేష్ రంజన్‌లు ఎంతో సహకరిస్తున్నారని అన్నారు. నాగ్ అశ్విన్ మాట్లాడుతూ, ఇండియా జాయ్ ఈవెంట్‌కు పిలిచినందుకు ధన్యవాదాలు అన్నారు. నేను కూడ యానిమేషన్ కోర్సులు నేర్చుకున్నానని, విఎఫ్ఎక్స్ కంపెనీల చుట్టూ కథలు పట్టుకుని తిరిగానని అన్నారు. హాలీవుడ్ లాంటి క్వాలిటీతో సినిమాలు ఎందుకు చేయరని అడుగుతూ ఉంటారని, కానీ గత పదేళ్లుగా అద్భుతమైన క్వాలిటీతో సినిమాలు తీస్తున్నామని అన్నారు. హాలీవుడ్ వాళ్లు కూడ ఇక్కడకు వచ్చి చేస్తున్నారని తెలిపారు.. తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీస్, కామర్స్, ఐటి శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్,కేకే సెంథిల్, పీజీ విందా, కంట్రీ హెడ్ ఫర్ టెక్నికల్ బిరేన్ గోస్, రోబో మేకర్ ఫౌండర్ మైక్, ఆశిష్ కులకర్ణి, సరస్వతి వాణి తదితరులు మాట్లాడారు.

# 'కీడా కోలా' తో నా కల నెలవేరింది:



పెళ్లిచూపులు, ఈ నగరానికి ఏమైంది బ్లాక్ బస్టర్ విజయాలతో అందరి ప్రశసంలు అందుకున్న దర్నకుడు తరుణ్ భాస్కర్ తన మూడో చిత్రంగా కీడా కోలాతో వస్తున్నారు.విజి సైన్మా బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా రూపొందుతోంది.. ఈచిత్రాన్ని కె. వివక్ సుధాంషు, సాయికృష్ణ గ్వాల్, శ్రీనివాస్ కౌశిక్ , శ్రీపాద్ నిర్మిస్తున్నారు.. హీరో రాణా సమర్పిస్తున్నారు. ఈచిత్రంట్రైలర్ ఇటీవల విడుదలై స్పందన అందుకుంది. ఈచిత్రం నవంబర్ 3న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు తరుణ్ భాస్కర్ మీడియాతో మాట్లాడారు. లాక్‌డౌన్ చాలా మంది రకరకాలుగా వినూత్నంగా డబ్బులు సంపాదిస్తున్నారని తెలిసి నాయకు చాలా కామెడీగా అన్పించింది.. రోడ్‌పై మ్యాన్‌హోల్ కవర్‌లేదని, ఎవరో ఇనపసామాన్లు వారికి అమ్మేశారట అని తెలిపారు. వాడిని సినిమాల్లోకి ఎకికంచాలన్పిందన్నారు. (నవ్వుతూ). బాధ్యత మూవీతో మాటలు విన్నపుడే చాలా అరుదుగా ఉంటుంది. నేషనల్ అవార్డు వచ్చిన తర్వాత కొంత బరువైందన్నారు. పరిస్థితిని సమీక్షింబు భ్రహ్మమర రిథత బయట్టు వచ్చినతర్వాత మేలు జరుగుతోంది. బ్రహ్మనందంకు పెయింట్ ఫేస్ ప్రజెంట్ చేయాలని అన్పించిందన్నారు.






# ఎన్టీఆర్ 'దేవర' నుంచి జాన్వీకపూర్ ఫస్ట్‌లుక్

ఎన్టీఆర్ హీరోగా జాన్వీకపూర్ హీరోయిన్‌గా కొరటాల శివ దర్శకత్వంలోతెరకెక్కుతున్న చిత్రం దేవర.. ఈచిత్రాన్ని యువ సుధా ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలపై ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది.. ఈ మూవీ రెండు భాగాలుగా తెరకెక్కిస్తునానరు. తాజాగా మొదటి భాగం వేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. అనిరుధ్ సంగీతం అందిస్తునానరు. ఈమూవీలోఎన్టీఆర్ పవర్‌ఫుల్ రోల్‌లో నటిస్తున్నారు.. బాలీవుడ్ యాక్టర్ సైఫ్ ఆలీ ఖాన్ విలన్‌గా నటిస్తున్నారు. హీరోయిన్ జాన్వీకపూర్ ఫస్ట్‌లుక్‌ను తాజాగా విడుదల చేశారు. ఈ పిక్ ఇపుడు వైరల్ అవుతోంది.

# ఈనెలలోనే విధి సరికొత్త అనుభూతినిస్తుంది:..

రోహిత్ నందా హీరోగా ఆనంది హీరోయిన్‌గా నటించిన చిత్రం నిధి... రంజిత్ ఎస్ నిర్మిస్తున్నారు. శ్రీకాంత్ రంగనాథన్, శ్రీనాధన రంగనాథన్ ద్వయం తెరకెక్కించారు.. ఈమూవీ నవంబర్ 3న థియేటర్లలోకి రాబోతోంది.. ఈనేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. నిర్మాత రంజిత్ మాట్లాడుతూ, దర్శకుడు ఈసినిమాను అద్భుతంగా తెరకెక్కించారని అన్నారు. మేకింగ్ కొత్తగా ఉంటుందన్నారు.. రోహిత్, ఆనంది చక్కగా నటించారని, ఇలాంటి సినిమాలకు సంగీతం చాలా



ఇంపార్టెంట్ అన్నారు. శ్రీచరణ్ అద్భుతంగా ఆర్ఆర్ ఇచ్చారన్నారు.. సినిమా చూస్తే ప్రేక్షకులకు ఆ విషయం అర్థమవుతుందన్నారు. దర్శకుడు శ్రీకాంత్ రంగనాథన్ మాట్లాడుతూ, మా నిర్మాత వల్లే ఈప్రాజెక్టు ముందుకు సాగుతోందని తెలిపారు.. మా మీద నమ్మకంతో ఈసినిమాను మొదలుపెట్టారని, ఆయన ఒక వేళ తన వ్యాపారాన్ని పక్కన పెడితే ఆయనే మంచి కథలు రాసు కునేంత టాలెంట్ ఉందన్నారు. రోహిత్‌ఎంత అద్భుతంగా నటించాడనేది నవంబర్ 3న ప్రేక్షకులకు తెలుస్తుందన్నారు.. ఆనంది చక్కగా నటించిందన్నారు. ఆ ఇద్దరూ వేరేస్థాయిలో నటించారని అన్నారు. శ్రీచరణ్ పనితనం ఏంటన్నది ప్రేక్షకులకు తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో శ్రీనాద్ రంగనాథన్, రోహిత్ నందా, శ్రీచరణ్ పాకాల తదితరులు ప్రసంగించారు.

# 'అనుకున్న వన్నీ జరగవు కొన్ని' విశేషాలు

శ్రీరామ్ నిమ్మల , కలపాల మౌనిక జంటగా నటిస్తున్న చిత్రం అనుకున్నవన్నీ జరగవు కొన్ని... శ్రీభారత్ ఆర్ట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈచిత్రానికి జి.సందీప్ దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 3న ఈచిత్రం విడుదల కానుంది. తాజాగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ట్రైలర్‌ను విడుదల చేశారు.. ఈసందర్భం



గా హీరో శ్రీరామ్ నిమ్మల మాట్లాడుతూ, కథ అంతా రెడీ చేసుకునిసినిమా తీయటానికి నిర్మాత కోసం వెతుకుతున్న తరుణంలో నేనే ప్రొడ్యూస్ చేస్తే ఎలా ఉంటుంది?అని ఆలోచించానని తెలిపారు.అమ్మా నాన్నలకు చప్పగా, వారు సపోర్ట్‌చేశారని తెలిపారు.. అందువల్లే ఈ సినిమా పూర్తయిందని తెలిపారు.. ప్రొడక్షన్ నుంచి క్యాస్టింగ్ వరకు అన్ని చూసుకుంటున్నారని, అలాగే హరి కూడా ఎంతోసపోర్ట్ చేశారని తెలిపారు.. ఆశోక్ అనే వ్యక్తి హీరో శ్రీరామ్ పరియం అవుతున్నారని తెలిపారు.. టీం ఎంతగానో సహకరించిందన్నారు.. క్రైమ్, కామెడీ థ్రిల్లర్‌గా ఈచిత్రం ఉంటుందన్నారు.

# నటి నటసరస్వతీ ప్రదీప్‌కు డాక్టరేట్

ప్రముఖ సినీ,టివి నటుడు ప్రదీప్ సతీమణి సరస్వతీ ప్రదీప్ అరుదైన ఘనత సాధించారు. తెలుగులో తొలితరం వ్యాఖ్యాత, నటి సరస్వతీ ప్రదీప్ ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా పిహెచ్‌డి పట్టా పొందారు. తెలుగు సీరియల్స్, వస్తు పరిశీలన అనే అంశంపై ప్రొఫెసర్ వారిజా రాణి పర్యవేక్షణలో సరస్వతీ ప్రదీప్ పరిశోధన చేశారు. మన లాక్షణికులు అందించిన కథా లక్షణాలు, నవాలా లక్షణాలు, నాటక లక్షణాలును ప్రాతిపదికగా తీసుకుని తెలుగు సాహిత్య రంగంలో ఎందరో రచయితలు విశేషమైన రచనలు చేస్తున్నారు.. అయితే రచన రూపంలోని కథ



సీరియల్ కథగా దృశ్య రూపంలోకి మారినపుడు, జరిగే మార్పుల వలన కొత్త లక్షణాలను సంతరించుకుంది. 33 సంవత్సరాలుగా తనకు తెలుగు టివి రంగంతో వ్యాఖ్యాతగా , నటిగా, నిర్మాత, దర్శకురాలిగా ఉన్న అనుభవంతో తొలిసారిగా ఈ గ్రంథంలో సీరియల్‌కథకు ఉండే లక్షణాలను విశ్లేషించారు. ఆమె తండ్రి అనంత కృష్ణ చదువుకు లేదు అనుభవంతో తొలిసారిగా. విరమణ తర్వాత సంస్కృతంలో పిహెచ్‌డి పట్టా పొందారు.. వారిని స్ఫూర్తిగా తీసుకున్నాను అనే సరస్వతి పరిశోధన తన మనవరాలి అక్షరభ్యాసం ఒకే కాలంలో జరగటం మరో విశేషం.. అంతేగా అంటూ ఒక్క డైలాగ్‌తో ఎఫ్2 ఎఫ్3ల అలరించి నటుడు ప్రదీప్ గతంలో హీరోగా అనేక సినిమాల్లో నటించిన సంగతి తెలిసిందే.

# రెండోసారి టీ వేడి చేయొద్దు..




పొద్దున లేవగానే ఓ కప్పు గరం చాయ్ గొంతు దిగందే పనిలో దిగరు చాలామంది. అది గ్రీన్ టీ అయినా లెమన్ టీ అయినా సరే ఏదో ఒక టీ గొంతులో పడాల్సిందే. పనిలో అలసిపోయినా, కాస్త సేదతీరలాన్న టీ తాగొద్దాం పద అంటారు స్నేహితులు. ఇలా టీ అనేది దినచర్యలో భాగమైపోయింది.

టీని ఫ్రెష్‌గా కాచి తాగితేనే మంచిది. పైగా ఫ్రెష్ టీ ఫ్లేవరు, రుచే వేరు. చాలామంది ఒకేసారి టీ పెట్టేసుకుని ఫ్లాస్కులో పోసుకుని ఆరారగా తాగుతుంటారు. ఇంకొంతమంది టీ కాచి దాన్ని అలాగే ఉంచి వేడి చేసుకుని తాగుతుంటారు. కానీ అలా టీని మళ్లీ మళ్లీ వేడిచేసుకుని తాగటం మంచిది కాదట. నాలుగు గంటల కంటే ఎక్కువసేపు ఉంచి తర్వాత టీని మళ్లీ వేడిచేయడం ఆరోగ్యానికి హాని కలిగిత్తుందని చెబుతున్నారు నిపుణులు.

- కాచి అలా ఉంచేసిన టీలో ఫంగస్ ఏర్పడుతుంది. బ్యాక్టీరియా కూడా డెవలప్ అవుతుంది. దీంతో రుచి కూడా మారిపోతుంది. కానీ టేస్ట్ మారింది ఏంటో అనుకుంటాం గానీ కారణం మాత్రం ఇదే. కాబట్టి టీని వేడి చేసి తాగటం మంచిది కాదు. అదే హెర్బల్ టీని అయితే మరోసారి వేడి ఏసి తాగకూడదు. అలా వేడి చేయడం వల్ల దాంట్లో ఉండే పోషకాలు, ఖనిజాలు నశించిపోతాయి. అది తాగిన తాగకపోయినా ఒక్కటే.
- గ్రీన్ టీ అయితే వేడి చేసి తాగటం ఏ మాత్రం మంచిది కాదు. టీని ఎక్కువసేపు నిల్వ ఉంచితే టానిన్ అధికంగా విడుదల అవుతుంది. ఇది టీని చేదుగా మార్చేస్తుంది. దీంతో అలా వేడి చేసిన టీ తాగితే కడుపు నొప్పి వచ్చే అవకాశాలున్నాయి. అంతేకాదు అతిసారానికి దాని తీయవచ్చు. కడుపు ఉబ్బరం, వికారం వంటి జీర్ణ సమస్యలు వస్తాయి. అంతేకాదు ఇలా టీని మళ్లీ మళ్లీ వేడి చేసి తాగితే మనకు తెలయకుండానే అనారోగ్య సమస్యలు వస్తాయి.
- కాబట్టి టీ తాగాలనుకుంటే ఎప్పటికప్పుడు తయారు చేసుకుని తాగితే మంచిది. రుచికి రుచి ఉంటుంది.

ఆరోగ్యానికి ఆరోగ్యమూ బాగుంటుంది. ఆరోగ్యం కోసమో ఉల్లాసం కోసమో టీ తాగాలనుకున్నప్పుడు మరిగిపోయి ఉన్న టీ తాగడం వల్ల ఉత్సాహం మాటెలా ఉన్నా, ఉన్న ఆరోగ్యం దెబ్బతినడం ఖాయం. అటువంటి చెడు ఫలితాలు పడకుండా ఉండాలంటే ఫ్రెష్ టీ తాగడం మేలు. ❑

# మేలు చేసే వంగడాలెన్నో ఆవిష్కరిస్తూ..



**పరిశోధనలూ, శాస్త్ర సాంకేతిక ప్రయోగాలు.. ల్యాబుల్లో కాదు.. క్షేత్రస్థాయిలో జరగాలంటారామె. అప్పుడే ప్రజల ఆహార అవసరాలు తీరతాయి. కర్షకుల కష్టాలు దూరమవుతాయి అంటూ.. మేలు చేసే వంగడాలెన్నో ఆవిష్కరించారు. ఆధునిక సాగు పద్ధతులనూ అన్నదాతలకు పరిచయం చేశారు. ఆ కృషే అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఆర్ఆర్ఐ)కు చెందిన డాక్టర్ స్వాతి నాయక్‌కు 2023 సంవత్సరానికిగానూ 'నార్మన్ బోర్లాగ్' అవార్డుని తెచ్చి పెట్టింది.**

స్వాతి నాయక్‌ది ఒడిశా. ఐఆర్ఆర్‌లో శాస్త్రవేత్తగా పనిచేస్తున్నారు. 'సాగు లాభాలు సామాన్యులకు అందాలనే ఆలోచనే తనను వ్యవసాయ విద్య చదివేందుకు ప్రోత్సమించింది' అంటారామె. 2007లో హైదరాబాద్‌లోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బిఎస్‌సి, ఆపై ఆనంద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ మేనేజ్ మెంట్ నుంచి పిజి పట్టా అందుకున్నారు. ఆపై ఆంధ్ర ప్రదేశ్‌లోని ఓ ఐటిడిఎలో అడ్మినిస్ట్రేటర్‌గా కెరియర్ ప్రారంభించారు. జీవితంబాగానే సాగిపోతోంది కానీ, శాస్త్రీయ పరిజ్ఞానం రైతులకు అందాలనీ, శాస్త్రవేత్తలకూ కర్షకులకూ మధ్య అంతరం తగ్గి పరిశోధనా ఫలితాలు సామాన్యులకు చేరువ కావాలనేది తన ఆశయం. అందుకోసమే చేస్తున్న ఉద్యోగాన్ని వదిలి రైతు సంఘాలతో కలిసి క్షేత్ర స్థాయిలో పని చేయడం ప్రారంభించారు. ఈ అనుభవం ఆమెకు 'మహిళా కిసాన్ సశక్తికరణ్ పరియోజన' పథకం రూపకల్పనలో భాగమయ్యే అవకాశం కల్పించింది. ఆ తర్వాత స్వాతి 2013లో అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఆర్ఆర్)లో చేరారు. అక్కడ పరిశోధకురాలిగా పనిచేయడం వల్లనే తన ప్రయత్నాలను, వాదనను బలంగా వ్యక్తీకరించే అవకాశం దక్కిందంటారు స్వాతి. ఈ క్రమంలోనే మెరుగైన వరి రకాలు, విత్తన వ్యవస్థల నిర్వహణలో నూతన ఆవిష్కరణ లెన్నో తీసుకొచ్చారు. ఇలా ఇప్పటివరూ 500కు పైగా వరి వంగడాలు సృష్టించేందుకు 10,000కు పైగా రకాలను తీసుకురావడంలో ఈమె కృషి ఎక్కువే ఇక, ఒడిశాలోని మయూర్ భంజ్ జిల్లాలో కరవుని తట్టుకోగల 'సహభాగి ధన్' పేరుతో కొత్త వరి వంగడాన్ని అక్కడి వారికి పరిచయం చేశారు. ఇప్పుడిది దేశవ్యాప్తంగా అత్యధిక డిమాండ్ ఉన్న రకంగా నిలిచింది. ఇది మాత్రమే కాదు సాగు ధాన్యం, దాని ఆధారిత ఆహార వ్యవస్థల్ని బలోపేతం చేసే కార్యక్రమాల్లో భాగమయ్యారు. ప్రస్తుతం సిజిఐఎఆర్ ఇనిషియేటివ్ 'సీడ్ ఈక్వెల్' ప్రాజెక్టుకి నాయకత్వం వహిస్తున్నారు.

**వేల ప్రయోగాలు ..** క్షేత్రస్థాయి పరిశోధనల్లో మహిళల ప్రాధాన్యం పెంచేందుకు వారి నేతృత్వంలో అనేక విత్తన సంస్థలను ప్రారంభించారు. దక్షిణ, ఆగ్నేయా సియా అంతటా ఆధునిక వరి రకాల వ్యాప్తిని వేగవంతం చేసే (సీడ్ వితౌట్ బోర్డర్స్) విధాన ఒప్పందం ద్వారా ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారు. రైతులంతా బిహేనా దీదీగా పిలిచే స్వాతి కృషికి గుర్తింపుగానే నార్మన్ బోర్లాగ్ పురస్కారం ఆమెను వరించింది. ఈ మధ్య అక్టోబరు 26 నార్మన్ ఇ బోర్లాగ్ అంతర్జాతీయ సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్వాతి ఈ అవార్డుని తీసుకోన్నారు. ఈ ఘనత అందుకున్న మూడో భారతీయ వ్యక్తి స్వాతి. ❑

# ఇంట్లో దొరికే వస్తువులతో నలుపు దూరం



సాధారణంగా మనలో చాలామందికి కొన్నిసార్లు మోకాళ్లు, మోచేతుల వద్ద నల్లగా మారుతుంటుంది. దీంతో నలుగురిలోకి వెళ్లినప్పుడు ఆయా భాగాలు కనబడకుండా కవర్ చేసుకుంటూ ఉంటారు. ఇంకొంత మందికి ఎన్ని జాగ్రత్తలు పాటించినా నల్లటి వలయాలు బాధిస్తుంటాయి. ఈ సమస్యకు సింపుల్ చిట్కాలతో చెక్ పెట్టవచ్చు. అదెలా చూసేద్దాం.



- టీ స్పూన్ నిమ్మరసంలో స్పూన్ నీళ్ల వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో దూది ఉండను ముంచి చర్మం మీద రాయాలి. ఆరిన తర్వాత కడిగేయాలి. రోజూ ఈ విధంగా చేయడం వల్ల నలుపు తగ్గుతుంది.
- రోజ్‌వాటర్‌లో దూది ఉండను ముంచి, నలుపు ఉన్న చోట రాయాలి. అలాగే శనగపిండిలో కొన్ని చుక్కల రోజ్‌వాటర్ పోసి, పేస్ట్ చేసి రాయాలి.

ఈ విధంగా రోజూ చేయాలి.


- అవకాడో పండును గుజ్జు చేయాలి. ఈ గుజ్జును కళ్లకింద ముఖమంతా రాసి, ఆరిన తర్వాత శుభ్రపరుచుకోవచ్చు. అవకాడోలో ఉన్న సహజ ఔషధ గుణం చర్మం సిగ్మెంటేషన్‌ను తగ్గిస్తుంది.
- ఒక ఆలుగడ్డను తీసుకుని చిన్న ముక్కలుగా కట్ చేయాలి. వాటిని నేరుగా మోచేతులు, మోకాళ్లపై రుద్దవచ్చు. లేదా వాటి రసం తీసి ఆయా భాగాలపై రాయాలి. తరువాత 30 నిమిషాలు ఆగి గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా వారం రోజుల పాటు చేస్తు తప్పక ఫలితం కనిపిస్తుంది.
- ఒక టీస్పూన్ బొప్పాయిరసం, అంతే మొత్తంలో తేనె తీసుకుని బాగా కలిపి మిశ్రమంలా చేయాలి. దీన్ని రాస్తుంటే మోచేతులు, మోకాళ్లపై ఉండే నలుపుదనం పోతుంది. ❑

## చెలి చిట్కా



పావు కప్పు గులాబీ నీళ్లలో చెంచా బేకింగ్ సోడా కలిపి అందులో ముంచిన దూదితో హ్యాండ్‌బ్యాగ్ లోపల తుడవండి. క్రిములు దూరమవుతాయి. మంచి సువాసనా వస్తుంది. ❑

# దంత సమస్య తగ్గించుకోవాలంటే..



నోటిని ఎంత శుభ్రంగా ఉంచుకున్నా సరే.. కొన్నిసార్లు వివిధ దంత సంబంధిత సమస్యలు తలెత్తుతుంటాయి. మరి, వీటిని తగ్గించుకోవాలంటే ఇంట్లో లభించే కొన్ని పదార్థలను ఉపయోగిస్తే సరి.

**ఉసిరి :** దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. ఇవి నోటిలోని హానికరక బ్యాక్టీరియా, ఇన్ఫెక్షన్లతో పోరాడి చిగుళ్లను కాపాడతాయి. ఉసిరి సహజ క్లెన్సర్‌లా పనిచేసి నోటి దుర్వాసనను పోగొడుతుంది. కాబట్టి రోజూ ఓ ఉసిరిని తినేయండి. లేదా పావు చెంచి ఉసిరి పొడిని అకరప్పునీటిలో కలిపి తాగినా ఫలితం ఉంటుంది.



**వేపాకు...** వేపలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. దీనిలో ఉండే యాంటీ బ్యాక్టీరియాల్ గుణాలు చిగుళ్ల సమస్యలకు కారణమయ్యే బ్యాక్టీరియాను అంతమొందిస్తాయి. అంతేకాదు.. దంతాలకు, చిగుల్లకు బలాన్ని, ఆరోగ్యాన్ని చూకూరుస్తాయి. కొన్ని చుక్కల వేపరసాన్ని మీ పళ్లు, చిగుళ్లపై మృదువుగా రాయాలి. కాసేపాగి గోరువెచ్చటి నీటితో కడిగేయాలి. ప్రతిరోజూ ఇలా చేయడం వల్ల దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి.



**లవంగం...** ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పంటి నొప్పిని తగ్గించి ఉపశమనం కలిగిస్తాయి. చిగుళ్ల సమస్యలు పెరగకుండా నియంత్రిస్తాయి. పావు చెంచా నువ్వుల నూనెలో కొన్ని చుక్కల లవంగం నూనె కలిపి, అందులో దూది ఉండను ముంచి పంటినొప్పి ఉన్న ప్రాంతంలో పెట్టాలి. బుగ్గన రెండు లవంగ మొగ్గలు పెట్టుకున్నా ఉపశమనం లభిస్తుంది.

**వంటసోడా....** దీనిలోని ఆల్కలైన్ సమ్మేళనాలు నోటిలో ఎక్కువైన ఆమ్లాలను పీల్చుకుంటాయి. దంత క్షయానికి, చిగుళ్ల సమస్యలకు కారణమయ్యే ఆమ్లాలను వంటసోడాలోని ఆల్కలైన్ సమ్మేళనాలు నియంత్రిస్తాయి. దాంతో నోటిలో ఆమ్లాల తీవ్రత తగ్గుతుంది. అయితే ఇది తరచూ వాడడం వల్ల పంటి ఎనా మిల్‌కు హాని జరగొచ్చని మరకూడదు. ఇలాంటి చిట్కాలు ఒకట్రెండు రోజులు ప్రయత్నించి చూడొచ్చు. అప్పటికీ తగ్గకపోతే దంత వైద్యుల్ని సంప్రదించడం మంచిది. ❑

# క్యారట్ చికెన్ మఫిన్స్..

వీటిని చిన్న పిల్లలు ఇష్టం తింటారు...



**కావల్సినవి :**
క్యారట్ తురుము-కప్పు, వెల్లుల్లి తురుము-పావు కప్పు, బాదం పప్పు పొడి-ముప్పావు కప్పు, చీజ్ తురుము-ముప్పావు కప్పు, కొతిమ్మీర తరుగు టేబుల్ స్పూను, గుడ్డు ఒకటి, చికెన్ ఖీమా అరకప్పు, ఉప్పు, మిరియాల పొడి రుచికి సరిపడా..

**తయారీ విదానం...**
పెద్ద గిన్నెలో క్యారట్, వెల్లుల్లి, చీజ్ తురుములు, కొత్తిమీర చికెన్ ఖీమా, రుచికిసరిపడా ఉప్పు, మిరియాల పొడి వేసి కలపాలి. చివరిగా గుడ్డుసొనను కూడా వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని మఫీన్ ట్రేలో వేసి ఇరవై నిమిషాల పాటు బేక్ చేయాలి. గోల్డెన్ బ్రౌన్ కలర్‌లో మారితే చికెన్ క్యారట్ కప్స్ రెండీ. ❑

# వాళ్లతో స్నేహం, విరోధం రెండూ వద్దు ..



**దుర్మార్గులతో స్నేహం చేయకూడదు. వాళ్లతో విరోధం కూడా కూడదు. వారిని పట్టించుకోకుండా ఉండడమే మేలు.** నిప్పును పట్టుకుంటే కాలుతుంది. చల్లారిన తర్వాత పట్టుకున్నా మసి అవుతుంది. కనుక దాని జోలికి పోకపోవడమే మేలు. విలువలేని దుమ్ము కూడా ఒక్కోసారి నీ కంట్లో పడి విలవిలాడేలా చేస్తుంది. విలువ లేని కొందరు మనుషులు కూడా చాలాసార్లు తమ మాటలతో బాధపెడతారు. విని ఉరికే ముందుకు వెళ్లడమే ఉత్తముల లక్షణం.

నమ్మకం అనేది గాజు పాత్ర లాంటిది. గాజు పాత్ర ఒక్కసారి చేతి నుండి కింద పడితే దాన్ని అతికించడం ఆ అసాధ్యమో, ఒకసారి మనం, ఒక వ్యక్తి దగ్గర నమ్మకాన్ని కోల్పోతే మళ్లీ తిరి ఆ నమ్మకాన్ని సంపాదించడం అలా అసాధ్యం. అసంభవం. కాబట్టి కలుషితమైన ఈ రోజుల్లో కల్మషం లేకుండా నిన్ను ఎవరైనా నమ్మితే ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం నీ ప్రాణాన్ని అయినా పణంగా పెట్టు తప్పులేదు కానీ నమ్మకాన్ని కోల్పోకు.❑

# అమృతయోగం



లోకంలో సంతృప్తిగా జీవించాలంటే మనం సుఖంగా, సౌఖ్యంగా ఉంటే సరిపోదు. నలుగురికీ సాయం చేయాలి. త్యాగబుద్ధితోనే అమృతసిద్ధి కలుగుతుంది. సత్యానికి హరిశ్చంద్రుడు, ధర్మానికి ధర్మరాజు, తపోబలానికి మహర్షి విశ్వామిత్రుడు, దానానికి కర్ణుడు ప్రతీకలు. త్యాగజీవుల కోసం అమృతయోగం ఎదురు చూస్తుంటుంది. అది సిద్ధిస్తే భూలోకం స్వర్గమవుతుంది. శివుడు విషం తాను సేవించి దేవతలకు అమృతమిచ్చాడు. బలిచక్రవర్తి వామనమూర్తికి సర్వస్వం దానం చేశాడు. శిబి తన మాంసాన్ని దేగకు సమర్పించి పావురాన్ని రక్షించాడు. దేవ, దానవ, మానవ గణాలకు వాళ్ల ఆదర్శ ప్రాయులు, అమృత మూర్తులు. ఇహపరాల నడుమ జీవనం సాగిస్తూ కష్టసుఖాలు చవిచూస్తూ దేని మీదా అనురక్తి, అయిష్టత లేకుండా తామరాకు మీద నీటి బిందువులా జీవించడమే జీవన్ముక్తి. అదే జీవిత పరమార్థం. నిష్కామకర్మ మార్గమే గమ్యానికి గమకం. భోగ జీవితం నుంచి యోగ జీవితం వైపు దృష్టి సారించమని రుగ్వేదంలోని ప్రథమ మండలం 164వది. అయిన 'సుపర్ణ సూక్తం' సూచిస్తోంది. సృష్టి రహస్యాలు అందులో ఉన్నాయి. సుపర్ణుడంటే గరుత్మంతుడు. సూక్తం అంటే మంచి మాట. శబ్దం నుంచి వాక్కు, వాక్కు ద్వారా కాంతి వచ్చాయన్నారు పెద్దలు. కాంతి జ్ఞానానికి సంకేతం కదా. ❑

ఆధ్యాత్మికం

# స్కూల్ నుంచి ఫిర్యాదులొస్తే..



కొంత మంది పిల్లలు స్కూల్లో నిద్రపోతున్నారని తల్లిదండ్రులకు ఫిర్యాదులొస్తుంటాయి. కొందరు ఎవరితోనూ కలవరని, ఒంటరిగా ఉంటారని డ్రిల్ మాస్టారు ఇంటికి కంప్లైయింట్ పంపుతుంటారు. ఇటువంటి ఫిర్యాదులనెలా పరిష్కరించాలో చూద్దాం. వారంలో ఒకట్రెండు రోజులు స్కూల్‌కెళ్లనని పిల్లల మారాం చేస్తుంటారు. ఈ ప్రవర్తన రోజూ కనబడతే మాత్రం ఆలోచించాల్సిందే. తరగతిలో పాఠ్యాంశాలు అర్థంకాకపోయనా, తన సందేహాలను ఉపాధ్యాయులు పట్టించుకోకపోయినా, హేళన చేసిన లేదా ఇతరులతో పోల్చినా.. పిల్లలు భరించలేదు. తరగతిలో కూర్చోవాలనే ఆసక్తి వారిలో తగ్గుతుంది. హోంవర్క్ పూర్తిచేయకపోయినా స్కూల్‌కెళ్లడానికి ఇష్టపడరు. అది ఏ సమస్య అయినా.. గుర్తించే బాధ్యత పెద్దవాళ్లదే. వారానికొకసారి ఉపాధ్యాయులను కలిసి పిల్లల చదువు, ప్రవర్తన గురించి ఆరా తీయాలి. ఆ చిన్నారులెదుర్కొంటున్న సమస్యలను టీచర్‌కి వివరించాలి. దీంతోపాటు ఇంట్లో కూడా వారి సందేమాలు తీరుస్తూ... హోంవర్క్ చేసేటప్పుడు సాయం చేస్తే చాలు. క్రమేపీ పిల్లల్లో స్కూల్‌కెల్లడంపై ఆసక్తి పెరుగుతుంది.

**నిద్రపోతుంటే...** టీచర్ పాఠం చెబుతున్నప్పుడు నిద్రలోకి జారుతున్న పిల్లల్లో ఆ పాఠ్యాంశంపై ఆసక్తి లేకపోవడం లేదా నిద్రలేమి సమస్యకు గురవడం కావొచ్చు. చిన్నారులకు రోజూ ఎనిమిది గంటల నిద్ర అవసరమవుతుంది. దానికన్నా తక్కువగా నిద్రపోతే ఆ అలసట వారి మెదడుపై ప్రభావం చూపిస్తుంది. తరగతిలో బయటపడుతుందది. ఇలాకాకుండా ఉండాలంటే రాత్రి త్వరగా నిద్రపోయేలా చేయాలి. క్లాస్‌లో నిద్రపోతున్నాడనే ఫిర్యాదొస్తే, పిల్లాడితో మాట్లాడిత వారికి అర్థంకాని పాఠాలున్నాయంటే వాటిని తేలిగ్గా ఎలా అర్థం చేసుకోవచ్చునేది నేర్పాలి. దాంతో పాఠాలను ఆసక్తిగా వింటారు.

**కలవకుండా...** స్కూల్‌లో స్నేహితుల్లేకపోవడం లేదా ఏదైనా వ్యక్తిగత సమస్యకు గురికావడం వంటి కారణాలే వారిని ఇతరులకు దూరంగా ఉంచుతాయి. సహ విద్యార్థులతో స్నేహమెలా చేయాలి. తమకేదైనా ఇబ్బంది ఎదురైనప్పుడు దాన్నెలా ఎదుర్కోవాలి. ఇతరులతో ఎలా పంచుకోవాలి. వంటివి పిల్లలకు నేర్పాలి. ఇవన్నీ వారిలో పలురకాల నైపుణ్యాలను పెంపొందించేలా చేస్తాయి. అందరితో కలివిడిగా ఉంటే ఎంత సంతోసంగా ఉండొచ్చో తెలుసుకుంటారు. ❑



## సచిన్ టెండూల్కర్‌కు అరుదైన గౌరవం

### ముంబయి వాంఖడే స్టేడియంలో నిలువెత్తు విగ్రహం

### నేడు ఆవిష్కరించన్ను మహారాష్ట్ర డిప్యూటీ సింఎం ఫడ్నవీస్

**ముంబై:** భారత క్రికెట్ దిగ్గజం సచిన్‌టెండుల్కర్‌కు మరో అరుదైన గౌరవం దక్కనుంది. తనకు ఎంతోఇష్టమైన, తనకెరీర్‌లో ఎన్నో మధుర జ్ఞాపకాలను ఇచ్చిన ముంబైలోని వాంఖేడ్ స్టేడియంలో మాస్టర్‌బ్లాస్టర్ నిలువెత్తు విగ్రహాన్ని ముంబై క్రికెట్ అసోసియేషన్ ప్రతిష్టించింది. ఈ విగ్రహాన్ని బుధవారం (నేడు) ఆవిష్కరించనున్నారు. ఈకార్యక్రమానికి సచిన్‌తోపాటు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, బిసిసిఐ సెక్రటరీ జైషా, ట్రెజరర్ షలార్‌తో పాటు ముంబై క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు హాజరుకానున్నారు. వాంఖేడే స్టేడియంలో సచిన్ టెండుల్కర్ స్టాండ్‌కు అనుకుని ఉండే ఈవిగ్రహ ఏర్పాటుకు ఈఏడాది మాస్టర్ 50వ పుట్టినరోజు సందర్భంగా పూనుకుంది. సచిన్ 50వ పడిలోకి అడుగుపెట్టిన సందర్భంగా అతడికున్న అనుబంధానికి తోడు భారత క్రికెట్‌కు ఈదిగ్గజం చేసిన సేవలకు గుర్తుగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎంసిఏ గతంలోనే తెలిపింది. అయితే వన్డే వరల్డ్‌కప్‌లో భాగంగా ముంబైలో జరిగిన తొలిమ్యాచ్ నాటికే ఈవిగ్రహాన్ని ఆవిష్కరించాలనుకున్నా పెండింగ్ పనుల కారణంగా అది వాయిదాపడింది. అహ్మద్‌నగర్‌కు చెందిన ప్రమోద్ కాంబ్లీ ఈవిగ్రహాన్ని తీర్చితిద్దినట్లు తెలిపారు. కాగా వన్డే వరల్డ్‌కప్‌లో భాగంగా శ్రీలంకతో మ్యాచ్ ఆడేందుకు ఇదివరకే ముంబై చేరుకుని వాంఖేడ్‌లో ప్రాక్టీస్ చేస్తున్న భారత క్రికెటర్లు కూడా ఈకార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉంది.

## బంగ్లాదేశ్‌పై పాకిస్థాన్ ఘనవిజయం

### ఏడు వికెట్ల తేడాతో గెలుపు

### వరల్డ్‌కప్‌లో ముగిసిన బంగ్లాదేశ్ పోరాటం




**కోల్‌కత్తా:** వన్డేప్రంచకప్‌లో వరుసగా నాలుగు ఓటముల తర్వాత ..పాకిస్థాన్‌కు ఓవిజయం దక్కింది. మంగళవారం బంగ్లాదేశ్‌తో ఈడెన్‌గార్డెన్ వేదికగా ముగిసిన మ్యాచ్‌లో అన్ని విభాగాల్లో రాణించిన బాబ్ అజమ్ సేన ఎట్టకేలకు గెలుపురుచి చూసింది. తొలుత బంగ్లాదేశ్‌ను 204 పరుగలకే కట్టడి చేసిన పాకిస్థాన్ లక్ష్యాన్ని 32.3ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి చేధించింది. ఛేదనలో భాగంగా పాక్ ఓపెనర్లు ఫకర్ జమాన్ (74 బంతుల్లో 81, 3ఫోర్లు, 7సిక్సర్లు), అబ్దుల్లా షఫీక్ (69 బంతుల్లోన్ల 68, 9ఫోర్లు 2సిక్సరున్న )లు రాణించడంతో పాక్ఏడు వికెట్లతేడాతో అలవోక విజయం సాధించింది. ఈవిజయంతో పాయింట్ల పట్టికలో పాకిస్థాన్ అఫ్గానిస్థాన్‌ను వెనక్కినెట్టి ఐదో స్థానానికి దూసుకెళ్ళింది. ప్రంపంచకప్‌లో ఆడిన ఏడు మ్యాచ్‌లలో పాకిస్థాన్‌కు ఇది మూడో గెలుపు.

**సగంపని పూర్తి చేసిన ఓపెనర్లు...**

స్వల్ప ఛేదనలో పాకిస్థాన్ ఓపెనర్లు తిరుగులేని ఆరంభాన్ని అందించారు. తొలి ఐదుఓవర్లలో కాస్త నెమ్మదిగా ఆడిన జమాన్, షఫీక్‌లు తర్వాత బ్యాట్ ఝులిపించారు. టస్కిన్ అహ్మద్ వేసిన ఐదోఓవర్లో మూడో మంతిని డీప్‌స్క్వేర్ లెగ్ మీదుగా 95మీటర్ల సిక్సర్‌బాదిన ఫకర్ జమాన్ ఇన్నింగ్స్ అసాంతం అదే దూకుడు కొనసాగించాడు. ముస్తాఫికర్ వేసిన 13వ ఓవర్లలో అబ్దుల్లా మూడుఫోర్లు కొట్టాడు. టస్కిన్ వేసి 18వ ఓవర్లో ఐదోబంతిని స్ట్రెయిట్ సిక్సర్ బాది జమాన్ ..51బంతుల్లో అర్థ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దీంతో ఈజోడీ వందపరుగుల భాగస్వామ్యం పూర్తి చేసింది.
పాకిస్థాన్ విజయం దిశగా నడిపిస్తున్న ఈజోడిని మెహది హసన్ విడదీశాడు. అతడు వేసిన 22వ ఓవర్లో తొలిబంతికే ..షఫీక్ ..వికెట్ల ముందు దొరికిపోయాడు. దీంతో 128 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. షఫీక్ నిష్క్రమించినా జమాన్ అదే దూకుడు కొనసాగించాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన బాబర్ అజమ్ (9)ను కూడా మెహిది హసన్ 26వ ఓవర్లో నాలుగో బంతికి పెవిలియన్ పంపాడు. అతడే తన మరుసటి ఓవర్లో ఫకర్ జమాన్‌ను కూడా ఔట్ చేసి అతడిని సెంచరీ నుంచి దూరం చేశాడు.

## హిరోషిమా కంటే 24 రెట్లు శక్తిమంతమైన అణుబాంబు!



**వాషింగ్టన్,అక్టోబరు 31:** హిరోషిమాపై ప్రయోగించిన బాంబుతో పోలిస్తే 24 రెట్లు శక్తివంతమైన బాంబును తయారు చేసే యోచనలో ఉన్నట్లుపెంటగాన్ వెల్లడించింది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్‌లోని హిరోషిమా నగరంపై ప్రయోగించిన శక్తిమంతమైన అణుబాంబుల వేలమందని పొట్టన పెట్టుకోవడమే కాకుండా ఆ ప్రాంతాన్ని దశాబ్దాలపాటు కోలుకోనీయకుండా చేసింది. ప్రపంచ చరిత్రలోనే అత్యంత విధ్వంసకరమైన దాడిగా ఇది నిలిచింది. ఈక్రమంలో అంతకంటే మరింత బలమైన అణుబాంబును తయారు చేసేందకు అమెరికా సిద్ధమైంది. హిరోషిమాపై ప్రయోగించిన బాంబుతో పోలిస్తే24 రెట్లు శక్తివంతమైన అణుబాంబును తయారుచేసే యోచనలో ఉన్నట్లు పెంటగాన్ ప్రకటించింది. బీ61 కొత్త వేరియంట్ న్యూక్లియర్ గ్రావిటీ బాంబును తయారు చేయనున్నట్లు అమెరికా రక్షణశాఖ వెల్లడించింది. బీ61-13 పేరుతో దీన్ని రూపొందించనుంది. నేషనల్ న్యూక్లియర్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ (ఎన్ఎన్ఎస్ఎ) సహకారంతో ఈ అణ్వాయుధాన్ని తయారు చేయనున్నట్లు పేర్కొంది. దీన్నితయారు చేయాలనే నిర్ణయం ఒక్కసారిగా తీసుకోలేదని.. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న భద్రతా పరిస్థితుల దృష్ట్యా దీని తయారీ అవసరమైందని తెలిపింది. ఇందుకు సంబంధించిన ఆమోదం, కేటాయింపు అంశం చట్టసభ ముందు పెండింగులో ఉన్నట్లు సమాచారం.నిరంతరం మారుతున్న ప్రపంచంలో అమెరికా మరింత శక్తిమంతంగా, సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నట్లు అమెరికా రక్షణశాఖ వెల్లడించింది. ఈ అణుబాంబుతో తమ దేశాన్ని సవాలు చేయాలనుకునేవారికి కష్టతరమై అవుతుందని పేర్కొంది. ఒకవైపు రష్యా దూకుడు, మరోవైపు 2030 నాటికి అణ్వాయుధాల సామర్థ్యాన్ని వెయ్యికిపైగా పెంచేందుకు చైనా సిద్ధముతోందనే వార్తల నేపథ్యంలో అమెరికా నుంచి ఈ ప్రకటన వెలువడం గమనార్హం.రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్‌లోని హిరోషిమాపై 1945 ఆగస్టులో ప్రయోగించిన బాంబు సుమారు15 కిలోల టన్నుల శక్తి విడుదల చేయగా.. నాగసాకిపై విడిచిన బాంబు సామర్థ్యం 25 కిలోల టన్నులు కానీ ప్రస్తుతం అమెరికా తయారు చేయన్ను ఈ బీ61-13 అణుబాంబు మాత్రం 360 కిలోల టన్నుల శక్తి ఉత్పత్తి చేయనున్నట్లు అంచనా . అంటే హిరోషిమాపై ప్రయోగించిన దానికంటే 24 రెట్లు ఎక్కువ.

## ధాన్యం కొనుగోళ్లకై నిరీక్షణ

### స్పీడందుకుంటున్న వరి కోతలు

### ఇంకా ప్రారంభించని కేంద్రాలు


### మీనమేషాలు లెక్కిస్తున్న అధికారులు

### తక్కువ ధరలకు అమ్ముకుంటున్న రైతులు

**హైదరాబాద్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** తెలంగాణలో వరి చేలు కోతలు స్పీడదుకుంటున్నా ఇంత వరకూ ధాన్య కొనుగోళ్ల ప్రారంభం కాలేదు. వానాకాలం మార్కెటింగ్ సీజను ప్రారంభమై దాదాపు 20 రోజులు అవుతున్నా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతాంగానికి ఆదిలోనే ఆటంకాలు ఎదురవుతున్నాయి. వానాకాలం సీజను ముగిసి, యాసంగి సాగు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయమై పౌరసరఫరాలు, మార్కెటింగ్ శాఖలు తీవ్ర ఉదాశీన వైఖరి అవలంబిస్తున్నాయని రైతుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో కోతలు కోసిన ధాన్యాన్ని కల్లాలు, రోడ్ల మీదే రాశులుగా పోసి ఎదురు చూపులు చూస్తున్నారు. వానాకాలం సాగుకు సంబంధించి రాష్ట్రం మొత్తం మీద 65 లక్షల ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు. దీని ద్వారా దాదాపు 1.50 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, ఖమ్మం, కామారెడ్డి, నల్లగొండ, భువనగిరి, సూర్యాపేట్, కరీంనగర్, నిజామాబాద్ తదితర జిల్లాల్లో ముందస్తుగా వరి సాగు చేయడంతో ఇప్పుడు జోరుగా చేలను కోస్తున్నారు.ప్రస్తుత వానాకాలం మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్రం మొత్తం మీద దాదాపు 7,000 వరకూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు అవసరం అవుతాయని అంచనా. ఇందుకు గోనె సంచులు, తేమ కొలిచే పరికరాలు, తూకం తూసే యంత్రాలు తదితర వాటిని సమకూర్చాల్సి ఉంటుంది. ఇవి ఏ మేరకు అవసరం అవుతాయనేదానిపై ఇప్పటి వరకూ అధికారులు ఒక స్పష్టతకు రాకపోవడం విశేషం. గత సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 6,800 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఈ ఏడాది దిగుబడి రికార్డు స్థాయిలో పెరగడంతో వీటికి అదనంగా దాదాపు మరో 100 కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందనేది వ్యవసాయ శాఖ అధికారులు భావన. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలుకు పౌరసరఫరాల సంస్థతోపాటు, మార్క్‌ఫెడ్ కూడా ముందుకు వస్తోంది. ఇప్పటి వరకూ పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ధాన్యం సేకరణ జరిగేది. అయితే ఇతర రాష్ట్రాల్లో పలు సంస్థలు ధాన్యం, ఇతర పంటల ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నందున, తెలంగాణలో కూడా పౌరసరఫరాల సంస్థతోపాటు, మార్క్‌ఫెడ్ కూడా ధాన్యం సేకరణ చేసేందుకు సుముఖంగా ఉంది. కాగా ధాన్యం మద్దతు ధర ఏ గ్రేడ్‌కు క్వింటాల్‌కు 2,203 రూపాయలు, సాధారణ రకానికి 2,183 రూపాయలు చొప్పున కేంద్ర ధరల నిర్ణయక కమిటీ నిర్ణయించింది. దెబ్బతిన్న, రంగు మారినా, మొలకలు, పురుగు పట్టిన ధాన్యం5 శాతం లోపు, మిశ్రమం 6 శాతం, అపరిపక్వత, కుంచించుకుపోయిన ధన్యాం 3 శాతం, తేమ 13 నుండి 14 శాతం మించకుండా ఉండాలనేది కేంద్రం మార్గదర్శకాల్లో స్పష్టంగా పేర్కొంది. అయితే తెలంగాణలో ఇప్పటి వరకూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. తక్కువ ధరకు దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 31:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రెండు రోజుల విరామం తర్వాత మంగళవారం మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. అమెరికాలో బుధవారం ఫెడ్ వడ్డీరేట్ల పెంపుపై నిర్ణయం వెలువడనుంది. ఈ నేపథ్యంలోనే ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మరోవైపు బ్యాంకు ఆఫ్ జపాన్ మంగళవారం బాండ్ల రాబడులను ఒకశాతం వద్ద పరిమితం చేసింది. అలాగే ద్రవ్యోల్బణ అంచనాలను పెంచింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఉదయం పాజిటివ్‌గా ప్రారంభమైన మార్కెట్లు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి అమ్మకాల తాకిడి పెరగడంతో సూచీలు మరింత కిందకు దిగజారాయి. ఉదయం సెన్సెక్స్ 64,449.65 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 64,452.32 పాయింట్ల వద్ద గరిష్టాన్ని, 63,812.53 పాయింట్ల వద్ద కనిష్టాన్ని నమోదుచేసింది. చివరికి సెన్సెక్స్ 237.72 పాయింట్లు నష్టపోయి 63,874.93 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 19,232.95 పాయింట్ల వద్ద ప్రారంభమై ఇంట్రాడేలో 19,233.70 -19,056.45 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి నిఫ్టీ 61.30 పాయింట్లు నష్టపోయి 19,079.60 పాయింట్ల వద్ద నిలిచింది. టైటాన్ కంపెనీ, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, భారతీఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. స్థిరాస్తి కంపెనీల షేర్లు మంగళవారం ఇంట్రాడేలో నిఫ్టీ రియాల్టీ ఇండెక్స్ సూచి 1.22 శాతం పెరిగింది. మాక్రోటెక్ డెవలపర్స్ షేరు 3.72శాతంపెరిగింది. శోభా,డిఎల్ఎఫ్, ఒబెరాయ్ రియాల్టీ, గోద్రెజ్ ప్రాపర్టీస్ షేర్లు ఒక శాతానికి పైగా పెరిగింది. సెప్టెంబర్ త్రైమాసికంలో అజంతా ఫార్మా లాభం 24.7 శాతం పెరిగి రూ.195.30 కోట్లకు చేరింది. ఆదాయం 9.6శాతం పెరిగి రూ.1,028.44 కోట్లుగా నమోదైంది. కంపెనీ షేరు మంగళవారం 0.61శాతం పెరిగి రూ.1,765 వద్ద నిలిచింది. పశ్చిమాసియాలో ఓ కీలక క్లయింట్ నుంచి తమ హైడ్రోకార్బన్ బిజినెస్‌కు భారీ ప్రాజెక్టు లభించినట్లు ఎల్అండ్‌టి వెల్లడించింది. కంపెనీ షేరు 0.11శాతం క్షీణించి రూ.2,923 వద్ద నిలిచింది.



## కమోడిటీ, చమురు మార్కెట్లకు వరల్డ్ బ్యాంకు హెచ్చరిక

**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** మిడిల్‌ఈస్ట్ దేశాల్లో కొన సాగుతున్న సంఘర్షణల వల్ల ప్రపంచ కమోడిటీ, ముడి చమురు ధరలు పెరిగే ప్రమాదం ఉందని ప్రపంచ బ్యాంకు హెచ్చరించింది. ఇప్పటివరకు పరిమిత ప్రభావం ఉన్నప్పటికీ, ఇంధన మార్కెట్, ఆహార భద్రతపై కూడా ఇజ్రాయెల్- హామాస్ యుద్ధం ప్రభావం చూపుతుందని తెలిపింది. ప్రపంచ బ్యాంకు తాజా కమోడిటీ మార్కెట్లకు సంబంధించి ఔట్‌లుక్‌ను విడుదల చేసింది. అందులోని వివరాల ప్రకారం, ప్రస్తుత త్రైమాసికంలో చమురు ధరలు సగటున బ్యారెల్‌కు 90 యుఎస్ డాలర్లు ఉంటుందని అంచనా. అంతర్జాతీయ ఆర్థిక వృద్ధి మందగించడంతో వచ్చే యేడాది బ్యారెల్‌కు సగటున 81 డాలర్లకు తగ్గుతుంది. ప్రపంచ చమురు సరఫరా రోజుకు 20 లక్షల నుంచి 5 లక్షల బ్యారెళ్లకు తగ్గుతుందని, దాంతో ధరలు 3-13 శాతం పెరుగుతాయని నివేదిక తెలిపింది. వచ్చే యేడాది మొత్తం కమోడిటీ ధరలు 4.1శాతం తగ్గుతాయని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. రానున్న కాలంలో సరఫరా పెరగడంతో వ్యవసాయ వస్తువుల ధరలు తగ్గుముఖం పడతాయి. మూల లోహాల ధరలు 2024లో 5శాతం తగ్గుతాయని తెలిసింది. అయితే 2025లో మాత్రం వస్తువుల ధరలు స్థిరంగా ఉంటాయని సమాచారం. మిడిల్ ఈస్ట్ దేశాల్లో 1970 తర్వాత తాజా యుద్ధ పరిణామాలు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసిందని ప్రపంచ బ్యాంకు చీఫ్ ఎకనామిస్ట్, డెవలప్‌మెంట్ ఎకనామిక్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఇందర్మిత్‌గిల్ అన్నారు. ఈ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.



## ఆహార ద్రవ్యోల్బణానికి భారత్ ఆజ్యం!

**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** ప్రపంచంలో ఏ దేశమూ స్వయం సమృద్ధితో ఉండదు. కొన్ని రకాల ఉత్పత్తుల కోసం ఇతరులపై ఆధారపడక తప్పదు. అంతర్జాతీయంగా పలు దేశాలకు భారత్ ఆకలి తీరుస్తోంది. అయితే ఇటీవల ఇండియా తీసుకున్న నిర్ణయం ప్రపంచంపై భారీ ప్రభావం చూపిస్తున్నట్లు నివేదిక వెల్లడించింది. అత్యంత పేదదేశాల్లోని ఆహార ధరలకు రెక్కలు వచ్చాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఎల్‌నినో, బియ్యం ఎగుమతులపై భారత్ నిర్ణయాలు వెరసి వివిధ ప్రాంతాల్లో ఆహార సంక్షోభం ఏర్పడింది. ఇండియాలో వచ్చే యేడాది సాధారణ ఎన్నికలు జరుగనుండగా, అస్థిర ధరలకు సంబంధించిన భయాందోళనలతో భారత ప్రభుత్వం బియ్యం సహా గోధుమల ఎగుమతులపై నిషేధం మరియు అధిక పన్నులు విధించింది. ఆహార ద్రవ్యోల్బణం ఏర్పడితే ఓటర్ల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదని భావించిన భారత ప్రభుత్వం ఆంక్షలు విధించినట్లు కూడా నివేదిక వెల్లడించింది. గతేడాది గోధుమలు, చక్కెర విషయంలోనూ ఇలాగే ప్రవర్తించినట్లు తెలిపింది. కాగా 12 యేళ్లలో ఎన్నడూ లేని విధంగా చక్కెర రేట్లు పెరిగినట్లు గుర్తుచేసింది. ప్రధాన ఎగుమతిదారు వియత్నాం కూడా ఇదే బాటలో నడుస్తోంది. గోధుమలను ఉత్పత్తి చేసే దేశాల్లో భారత్ చాలా ముఖ్యమైనది. ఇక బియ్యం మార్కెట్లో అయితే ఆధిపత్యం చెలాయించే స్థాయిలో ఉంది. దీంతో ప్రపంచ బియ్యం ఎగుమతుల్లో 40శాతానికి ఇండియా ప్రాతినిధ్యం వహిస్తోంది. ఈ స్థానంలో ఉన్న దేశం ఒక్కసారిగా ఆంక్షలు విధించే సరికి, గత నెల బియ్యం ధరలు 28శాతం పెరగ్గా, ఈ నెలలో 15 యేళ్ల గరిష్టానికి చేరినట్లు అంచనా వేసింది. గ్లోబల్ సౌత్ లీడర్‌గా కొనసాగుతున్న భారత్ నిర్ణయం వల్ల నష్టపోయేది కేవలం పశ్చిమ దేశాలే కాదు అని గుర్తు చేసుకోవాలని కూడా నివేదిక వెల్లడించింది. ఆఫ్రికాలోని 9 సబ్-సహారా దేశాల్లో ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రధాన ఆహార దిగుమతిదారుల్లో పేదరికం రేటు 3 నుంచి 5 శాతం వరకు చేరుతోందని ప్రపంచ బ్యాంకు ఆర్థికవేత్తలు చెబుతున్నారు.



## 'వీచాట్' యాప్‌ను నిషేధించిన కెనడా!

**చైనా, అక్టోబరు 31:** తమ దేశంలో చైనాసూపర్ యాప్ వీచాట్‌ను ప్రభుత్వ పరికరాల్లో వాడటాన్ని నిషేధిస్తున్నట్లు కెనడా ప్రకటించింది. ఈ యాప్ విషయంలో భద్రతాపరమైన ఆందోళనలు ఉన్నాయని పేర్కొంది. ప్రపంచంలోనే అత్యధిక మంది వినియోగించే యాప్స్‌లో ఇది కూడా ఒకటి. ముఖ్యంగా దక్షిణాసియా వాసులు దీనిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుందని కెనడా ప్రభుత్వం తెలిపింది. ఈ యాప్ నుంచి కీలకమైన డేటా లీక్ అవుతున్నట్లు కచ్చితమైన ఆధారాలు లభించకపోయినప్పటికీ, రిస్క్‌ను అంచనా వేసి ముందు జాగ్రత్తగా ప్రభుత్వ పరికరాల నుంచి దీనిని తొలగించాలని ఆదేశించినట్లు కెనడా ట్రెజరీ బోర్డు అధ్యక్షురాలు అనితా ఆనంద్ పేర్కొన్నారు. ఈ పరిణామాలపై వీచాట్ యజమాని అయిన టెన్సెంట్ సంస్థ స్పందించ లేదు. మరోవైపు రష్యాకు చెందిన క్యాస్పర్‌స్కీపై కూడా చర్యలు తీసుకొంటున్నట్లు వెల్లడించారు. గతంలో టిక్‌టాక్ యాప్‌పై కూడా ఇలానే భద్రతాపరమైన విమర్శలు వెల్లువెత్తాయి. మరోవైపు చాలా మంది సైబర్ నిపుణులు వీచాట్ నుంచి కూడా తీవ్రమైన ముప్పు పొంచిఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాకపోతే టిక్‌టాక్ అంతవిరివిగా దీనిని వాడకపోవడంతో ఎవరి దృష్టి దీనిపై పడలేదు. వాస్తవానికి ట్రంప్ హయాంలోనే అమెరికాలో దీనిని నిషేధించాలని 2020లో ఆదేశాలు జారీచేశారు. కానీ కోర్టు ఈ ఆదేశాలను నిలుపుదల చేసింది.

## వాణిజ్యం

## మూడోసారి అంబానీకి బెదరింపులు..

### ఇప్పుడు ఏకంగా రూ.400 కోట్లు డిమాండ్

**ముంబై, అక్టోబరు 31:** రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ ప్రస్తుతం ముష్కరుల నుంచి భారీగా బెదరింపులు అందుకుంటున్నారు. ఏకంగా వారంరోజుల వ్యవధిలోనే మూడోసారి చంపేస్తామంటూ మెయిల్ రావడం కలకలం రేపుతోంది. పైగా ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే మూడుసార్లు ఒకటే మెయిల్ ఐడి నుంచి అంబానీకి దుండగులు ఇ-మెయిల్స్ పంపారు. అంబానీకి ఎంత కట్టుదిట్టమైన భద్రత ఉన్నప్పటికీ తమకు ఎలాంటి అడ్డంకి కాదని ముఖేష్‌ను మట్టుబెట్టడానికి ఒక్క స్నైపర్ షూటర్ సరిపోతారంటూ దుండగులు అంబానీకి తాజాగా పంపిన మెయిల్‌లో వార్నింగ్ ఇచ్చారు. మొదటి సారి బెదరింపు మెయిల్‌లో రూ.20 కోట్లు డిమాండ్ చేసిన దుండగులు, రెండవసారి ఏకంగా రూ.200 కోట్లు చెల్లించాలని కోరారు. అయితే తాజాగా మూడో సారి అంబానీకి పంపిన మెయిల్‌లో చంపకుండా వదిలేయాలంటే తమకు రూ.400 కోట్లు చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు. అయితే ప్రస్తుతం ముంబై పోలీసులు ముఖేష్ అంబానీకి వచ్చిన బెదరింపు మెయిల్ ఫేక్ ఇ-మెయిల్ అడ్రస్ ద్వారా పంపారా లేక నిజమైనదేనా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇ-మెయిల్ అడ్రెస్ సంబంధించిన సమాచారాన్ని సేకరించేందుకు మెయిల్ ప్రొవైడర్ కంపెనీని సంప్రదించడానికి కూడా పోలీసులు ప్రయత్నిస్తున్నారు. నాలుగు రోజుల్లో ఒకటే మెయిల్ ఐడి నుంచి హత్య బెదరింపులు వరుసగా రావడం కొంత ఆందోళన కలిగిస్తోంది. తాము అడిగినంత చెల్లించకుంటే చావు తప్పదంటూ వ్యాపారవేత్తకు వరుస బెదిరింపులు పంపే సాహసం ఎవరు చేస్తున్నారనే ఆందోళనలుకొనసాగుతున్నాయి. ముంబై పోలీసులు దీనిపై దర్యాప్తు వేగవంతం చేశారని తెలుస్తోంది.



## బ్లూ స్టార్ నికర లాభం రూ.1,890 కోట్లు

**ముంబై, అక్టోబరు 31:** టాటాలకు చెందిన బ్లూ స్టార్ కంపెనీ తన సెప్టెంబర్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. బలమైన లాభాలతో మంగళవారం కంపెనీ షేర్లు 9శాతానికిపైగా లాభపడ్డాయి. జులై-సెప్టెంబరు మధ్య కాలానికి కంపెనీ రూ.1,890 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. ఇది గత యేడాది ఇదే కాలంలో నమోద్దైన రూ.1,582 కోట్ల కంటే దాదాపు రూ.19.5శాతం అధికం. కంపెనీ ఆదాయంలో ఎక్కువ భాగం ఎలక్ట్రో మెకానికల్ ప్రాజెక్ట్స్, కమర్షియల్ ఎయిర్ కండిషనింగ్ సెగ్మెంట్ నుంచి వచ్చినట్లు కంపెనీ ప్రకటించింది. కంపెనీ మొత్తం ఆదాయంలో ఇది 55శాతానికి సమానమైనదిగా ఉంది. గత యేడాది ఇదే విభాగం నుంచి కంపెనీ రూ.961.22 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. త్రైమాసిక ఫలితాలు విడుదలైన తర్వాత మంగళవారం బిఎస్ఇలో బ్లూ స్టార్ షేర్లు రూ.903.90 వద్ద ట్రేడింగ్ ప్రారంభించాయి. అయితే ఇంట్రాడేలో కొద్దిసేపటికే షేర్ ధర గరిష్టంగా రూ.954 కోట్లకు చేరుకుంది. ఇది యేడాది గరిష్టం కావడం విశేషం. అలాగే గడచిన యేడాది కాలంలో స్టాక్ మార్కెట్‌లో బ్లూ స్టార్ పనితీరు అద్భుతంగా కొనసాగుతోంది. యేడాది క్రితం ఈ స్టాక్‌ను కొనుగోలు చేసిన ఇన్వెస్టర్లు ఇప్పటి వరకు 48శాతానికిపైగా లాభాలను అందుకున్నారు. అలాగే 6 నెలల క్రితం బ్లూ స్టార్ షేర్లను కొనుగోలు చేసి హోల్డ్ చేస్తున్న పెట్టుబడిదారులు 25 శాతం కంటే ఎక్కువ రాబడిని పొందారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.